ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

26-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 266, పేజీలు : 10+4 వెల : 6.50

మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు..

సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

5లో

## ఎరువుల సబ్సిడీకి 22,303 కోట్లు

### కేంద్ర కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాని మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రివర్గం ఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో రైతులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో రబీ సీజన్‌లో రైతులకు చేకూర్చాల్సిన లబ్ధిపై మంత్రులు చర్చించారు. అనంతరం కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. ఇందులో రైతులకు ఏకంగా రూ.22,303 కోట్ల మేర ప్రయోజనం కల్పించే నిర్ణయం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులు సరసమైన ధరలకు నేల పోషకాలను పొందేలా చేయడం కోసం ప్రస్తుత రబీ సీజన్‌లో పి అండ్ కె ఎరువులపై రూ.22,303 కోట్ల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. రబీ పంట సీజన్‌లో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి వివిధ పోషకాల కోసం పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో డి అమ్మోనియం ఫాస్ఫేట్ పాత ధర రూ.1,350 చొప్పున విక్రయించబడుతుందని, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ధర తగ్గుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న కరవు పరిస్థితులు, రబీ సీజన్‌లో పంటవేసే పరిస్థితులు, ఇతర అంశాల్ని దృష్టిలోఉంచుకుని కేంద్రం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో అయిదు రాష్ట్రాలఎన్నికలు, వచ్చేఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో కేంద్రం రైతులకు సంబంధించి ఈ మధ్య వరుసగా కీలక నిర్ణయాలు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది.

# నగరాలు, పట్టణాలకు మహర్దశ

● విశాఖతోపాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ● అందమైన పట్టణాలకు చిరునామా మన రాష్ట్రం ● సమస్యలకు సత్వర పరిష్కారం: సిఎం జగన్



**విజయవాడ.అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అంటేనే అందమై నగరాలు,పట్టణాలకు నిలయంగా రాష్ట్రాన్నితీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.పర్యాటకులను ఆకర్షించే దిశలో ఆధ్యాత్మిక,చారిత్రత్మక,పర్యావరణ విశిష్టత ఉన్న నదీ, సముద్రతీర నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందు కోసం సిఎం ఎంఎస్(ఏపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమల్లోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగరాల,పట్టణాల అభివృద్ధిలో భాగంగా ప్రతి అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటున్నామన్నారు. పర్యాటక అవసరతలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రోప్‌వేలు ఇతర యువతను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

విశాఖతో పాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను అందుబాటులోకి వస్తుందన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సాఆర్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి,తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లల్లో రహదారి వ్యవస్థపై పూర్తిదృష్టి పెట్టాలన్నారు. నాడు,నేడు పదకం కింద మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు,నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు.విశాఖ మేట్రో పాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ,విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు.పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్లు తీర్చిదిద్దబడాలన్నారు. సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి పట్టణం, నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు ఆదేశాలుజారీ చేసారు.

ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంత ≫2

# న్యాయాన్ని నిర్బంధించారు..

### ఈ పోరాటం నా ఒక్కరిదేకాదు.. అందరిదీ

### 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి

### అగరాలనుండి 'నిజం గెలవాలి' కార్యక్రమం షురూ



**చంద్రగిరి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్భంధించారంటూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి దుయ్యబట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరశిస్తూ తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద బుధవారం ఆమె నిర్వహించిన నిజం గెలవాలి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలు మాట్లాడడానికి రాలేదన్నారు. నిజం గెలవాలనే పోరాటం నాఒక్కరిదే కాదనీ, మనందరిదీ అన్నారు. ఈ పోరాటం మన రాష్ట్రం కోసం, మన కోసం, మన బిడ్డల కోసం, మన భావితరాల కోసమనడంతో మహిళల నుండి విశేష స్పందన లభించింది. ఎన్టీఆర్ అంటేనే క్రమశిక్షణ, నీతి నిజాయితీ, ప్రజల్లో దేవుడని గుర్తుకొస్తుందన్నారు. ఆయన అందించిన ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్ట్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 3 వేల మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిరుపతిలో వరదల సమయంలో బాధిత 49 కుటుంబాలకు నిత్యవసరాలతో పాటు, లక్ష రూపాయలు వంతున చెక్‌లు ట్రస్ట్ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకనే చంద్రబాబును అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్భంధించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా దెబ్బతీయాలని చూస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వానికి తెలియడంలేదు చంద్రబాబు చాలా ధృఢమైన మనస్సుతో ప్రజా శ్రేయస్సు కోసం మళ్లీ మన ముందుకు వస్తారని అన్నారు. క్యాడర్‌ను ఛిన్నాభిన్నం చేయాలనుకున్నారని ఎద్దేవా చేశారు.

ఎవరిపై ఎన్నికేసులుపెట్టినా, ఎంతమందిని జైలుకు పంపినా ఇకపై పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. పుంగనూరులో టిడిపి కార్యకర్తలు శ్రీకాకుళం నుండి చేపట్టిన సైకిల్ యాత్రను అడ్డుకుంటూ పార్టీ జెండాను, పసుపు చొక్కానుచించి వేయడం దారుణమన్నారు. అయితే చించిన వారికి తెలియదు టిడిపి కార్యకర్తలు ఎగసిపడే ఉత్సాహంతోమరింత ముందడుగులు వేస్తారని అన్నారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రపంచ స్థాయిలో గుర్తించబడి గర్వకారణంగా నిలించిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి, హత్యలు, రేప్‌లు, పోలీసు కేసులు తప్ప మరేమీ లేవన్నారు. మహిళలకు రక్షణ కరువైయ్యిందనీ, మహిళలు రోడ్డుపై నడిచేందుకు సైతం భయపడుతున్నట్లు తెలిపారు. పుంగనూరులో రైతుల సమస్యలను ప్రశ్నిస్తే చంద్రబాబుపై హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమన్నారు. భారతదేశం అంటే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజాస్వామ్య దేశమనీ, మనకు మాట్లాడే హక్కు, నడిచే హక్కు, వ్రాసే హక్కు, రక్షణ హక్కులను గుర్తు చేయడంతో ప్రజలనుండి విశేష స్పందన లభించింది.

తెలుగువారంటే పౌరుషమని ఎన్టీఆర్ మనకు నేర్పించారనీ, ఈ ప్రభుత్వానికి ఆ గర్వం రుచి చూపిద్దామంటూ పిలుపునిచ్చారు. నిజం గెలవాలి, నిజమే గెలవాలీ అనే నినాదానికి క్యాడర్ నుండి విశేష స్పందన లభించింది. ఒకదశలో ఆమె మాట్లాడుతూ నారావారిపల్లిలోని ఇంటికివచ్చిన తనకు తమ కుటుంబంతో కలసి గడిపిన రోజులు గుర్తుకు వచ్చాయని అనడంతో కార్యక్ర ≫2

## నాలుగున్నరేళ్లలో అసాధారణ అభివృద్ధి

### మంత్రులు అంబటి, తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన సందర్భంలో ఏ రాష్ట్రంలో జరగనటువంటి అభివృద్ధి గత నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, హోంశాఖా మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జలవనరుల మంత్రి అంబటి రాంబాబుతో కలిసి హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవనరులశాఖా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహాన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నాడు-నేడు కింద పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకునే స్కూల్స్‌ను అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదాఅని ప్రజలఆరోగ్యం కోసం వెల్‌నెస్ సెంటర్స్ నిర్మించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం అభివృద్ధి కాదా అని విమర్శించే వాళ్లను ప్రశ్నిస్తున్నా అని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్షతో, తమ పిల్లలను కూలి పనులకు కాకుండా స్కూల్స్‌కి ≫2



దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలలో ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరం దృశ్యం

## రక్తమోడిన దేవరగట్టు

### రింగు కర్రల సమరంలో ముగ్గురు మృతి, 84 మందికి గాయాలు

**ఆలూరు/హొళగుంద,అక్టోబరు 25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం పరిధిలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆదినుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా.. ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాల మల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపు అనంతరం జైత్రయాత్ర సింహాసనం కట్టవద్ద కాస్త రింగుకర్రలు,దివిటీలతో ఒకరినొకరు కొట్టుకున్న భక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడి నుండి బన్ని జైత్రయాత్ర జరుగుతుండగా దేవరగట్టు ప్రాంతం వద్ద ఉన్న చెట్టు కొమ్మలు విరిగి కిందపడడంతో మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందగా మాల గణేష్‌కు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు.

అలాగే తొక్కిసలాటలో మరొకరు మృతిచెందారు. బన్ని జైత్రయాత్రలో దాదాపు84మందికి గాయాలు కాగా వీరిలో ముగ్గురు మృతిచెందగా ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని మెరుగైన చికిత్స కోసం ఆదోని,ఆలూరు,కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అలాగే మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జరిగే బన్ని ఉత్సవంలో పోలీసులు 1100మంది వచ్చి అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నాలన్నీ విఫలమై భక్తులు సాంప్రదాయా ≫2



బుధవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

## 'పోలవరా'న్ని పరిశీలించిన మంత్రి అంబటి

### ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి

### డయాఫ్రంవాల్‌పై కొనసాగుతున్న ప్రతిష్టంభన

**పోలవరం, అక్టోబరు 25, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టులో ఎగువ,దిగువ కాపర్ డ్యాం నుండి గోదావరి నీరు సిపిజి ఎక్కువ రావడం వల్ల డయాఫ్రమ్ వాల్ సమీపంలో జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.బుధవారం పోలవరం ప్రాజెక్టులోని ఎగువ,దిగువ కాపర్ డ్యాం మధ్య జరుగుతున్న ఇసుక ఫుల్ ఫిలింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్‌కి సమాంతరంగా రిపేరు చేయడమా,కొత్తది నిర్మించడమా అనే దాని మీద కేంద్ర జల శక్తి నిర్ణయం తీసుకున్న తరువాత పనులు ప్రారంభవుతాయని చెప్పారు.దిగువ కాపర్ డ్యాంల మధ్య ఏరియాలో డి వాటర్ వర్క్స్ జరుగుతున్నాయని వాటర్ వర్క్స్ అనంతరం వైబ్రో కంపాక్ట్ కాంపొడ్ మొదలవుతాయని మంత్రి చెప్పారు.

గత ప్రభుత్వంలో 41.15 కాంటూరు వరుకు వేసిన అంచనాలకు నేటికి ఖర్చు పెరిగిందని తెలిపారు. దీని ప్రకారం 31.625 కోట్లరూపాయలు సిడబ్ల్యుసి రివైజ్డ్ కాస్ట్‌కి కమిటికి బిల్లును పంపడం జరిగింద న్నారు. ఈ బిల్లును క్యాబినెట్లో ≫2

## 3 ప్రాంతాల్లో వైఎస్సార్సీ బస్సుయాత్ర

### ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమలలో నేడు ఆరంభం

### విజయవాడలో లాంఛనంగా ప్రారంభం

### పెత్తందారీతనంపై పేదల పోరాటమే ఈ యాత్ర: మంత్రులు



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సాధికార యాత్ర పేరుతో అధికార పార్టీ ఈ నెల26 నుంచి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వైఎస్సార్సీ బస్సు యాత్రను నిర్వహిస్తోంది. ఈ యాత్రకు అన్ని ఏర్పాట్లును వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది.ఈ యాత్రను గురించి వివరిస్తూ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ వివరించారు. యాత్రలో అత్యంత ఆత్మవిశ్వాసంతో తమ మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు దగ్గర వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారు. వారి అవసరమైన ఇతర కార్యక్రమాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాంధ్రలో తెనాలి నుంచి రాయలసీమలో శింగనమల నుంచి బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు సిఎం జగన్ ప్రభుత్వం చేసిన మంచిని ఈ కార్యక్రమంద్వారా వివరిస్తారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడానికి విపక్షాలు కలిగించిన ఇబ్బందులు,వాటిని అధిగమించి అమలు చేసిన సిఎం జగన్‌ను పట్టుదల గురించి తెలియజేస్తారు.ప్రతి రోజు మూడు ప్రాంతాల్లోను మూడు సభలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, సమన్వయకర్త ఆధ్వర్యంలో బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. గురువారం నుంచి డిసెంబరు 31 వరకు మూడు ప్రాంతాల్లో బస్సుయాత్రలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని అందరు మంత్రులు, శాసనసభ్యులు, ఎంఎల్‌సీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు సిఎం జగన్ ఈ బస్సు యాత్రలకు సంబంధించి మార్గనిర్ధేశనం చేసారు.

బస్సు యాత్ర ద్వారా మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపీలు,ఇతర బాధ్యులు పభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలని సిఎం జగన్ అన్నారు.ఆయన మాటల్లో చెప్పాలంటే ఇది బస్సు యాత్ర ≫2

## తెరుచుకున్న ప్రభుత్వ బడులు

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలువులు ముగియడంతో ఎపిలో ప్రభుత్వ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. గత 11రోజులుపాటు ప్రభుత్వపాఠశాలలకు దసరా సెలవులు అమలు చేసారు.దసరా పండుగ మంగళ వారం ముగియడంతో నేడు పాఠశాలల తెరుచుకు న్నాయి.ఈ సందర్భంలో పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదుపై ప్రభుత్వం కీలకాదేశాలు జారీచేసింది.ఆన్‌లైన్ హాజరు విధానానికి సంబంధించి తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను విడు దల చేసింది. విద్యార్థుల హాజరును యాప్‌లో ఉదయం 9.30గంటల్లోపు పూర్తి చేయాలని ఆదేశించింది. ఉదయం 9గంటల అయ్యేసరికి ఉపాధ్యాయులు హాజరు వేసేయాలి. ప్రత్యేక విధు లకు దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు కచ్చితంగా వెళ్లిన ప్రదేశం నుంచి మళ్లీ హాజరువేయాల్సి ఉంటుంది. సెలవు పెట్టుకునే టీచర్లు ఉదయం 9గంటలకంటే ముందే యాప్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను పాటించక పోతే మెమో జారీ చేస్తారు.పాఠశాల యాప్‌ను నవీకరించినట్లు పాఠశాల విద్యా టిసెల్ వెల్ల డించింది.

## ఆ భూములు భద్రాద్రి రామునివే!

### తిరిగి ఇవ్వాలంటున్న తెలంగాణ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూముల వివాదం మళ్లీ రాజుకుంటోంది. ఈ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోంది. ఈభూములు దేవస్థానానికే చెందుతాయని ఆలయ అధికారులు స్పష్టం చేస్తుండగా, ఎప్పటినుంచో తమ ఆధీనంలోనే ఉన్నందున వాటిపై అధికారం తమకే చెందుతుందని ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తమపట్నం గ్రామస్తులు పేర్కొంటున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటిపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలోని సర్వే నం.1 నుంచి 101 వరకు 886 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి రామాలయానికి కేవలం 3కి.మీ.ల పరిధిలో ఉండటంతో దేవాదాయ శాఖ అధికారులు వంద ఎకరాల్లో గోశాలల నిర్మాణం చేపట్టారు. గోశాలలు నిర్మిస్తున్న ప్రాంతంలో దాదాపు 20ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందంటూ ఇటీవల భద్రాచలం రామాలయం ఇఓ రమాదేవి ఆధ్వర్యంలో కొందరు అర్చకులు, ఉద్యోగులు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో భూమిలో సాగులో ఉన్న యూకలిప్టస్ మొక్కలను తొలగించేందుకు ప్రయత్నించిన ఇఓ, ఆలయ సిబ్బందిని పురుషోత్తమపట్నం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణలో భద్రాచలం దేవాలయ సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈవివాదం ఇలా కొనసాగుతుండగానే ఇదే గ్రామానికి చెందిన కొంత ≫2



దేవరగట్టులో కర్రలతో కొట్టుకుంటున్న భక్తులు

# రక్తమోడిన దేవరగట్టు

>> నికే ఎక్కువగా మొగ్గు చూపడం విశేషంగా మారింది. బన్ని ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఆయా గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. సదస్సులు మాత్రం పటాపంచలై చివరకు దేవరగట్టులో రక్తపాతం వరకు రావడం అనవాయితీగా మారింది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్ధాన్ని తలపించింది. మంగళవారం అర్ధరాత్రి డుర్రుగోపరాక్ అంటూ ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర బుధవారం తెల్లవారుజాము వరకు ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి కాగడాలు,రింగుకర్రల శబ్దంతో మారుమోగిపోయింది. ఉత్సవాలు నిర్వహించే నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిట్రవట్టి,బిలేహాలు,విరుపాపురం,ఎల్లార్తి,సులువాయి,అరికెర,అరికెర తాండ,లింగంపల్లి,హోళగుందతో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా,కర్ణాటక మహారాష్ట్ర,తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షలకుపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. బన్ని ఉత్సవాల జైత్రయాత్ర తీవ్ర ఉత్కంఠంగా మారి భక్తుల కోలాహలం మధ్య సమీవృక్షం పాదాల కట్టమీద రాక్షసపడకు చేరుకుంది.

**మణిమల్లాసుర రాక్షసులకు గొరవయ్యల తొడ నుండి రక్తాభిషేకం :**

రాక్షసపడ వద్ద సాంప్రదాయబద్ధంగా జరుపుకునే ఖాండబీర గొరవయ్య కుడి తొడ నుండి తీసిన రక్తం సమర్పించడంతో మణిమల్లాసుర రాక్షసులు చల్లబడ్డారని భక్తులు తెలియజేశారు. అనంతరం అక్కడ నుండి తెల్లవారుజామున 6.30గంటల నుండి ఎదురు బవసన్నగుడి వరకు బన్ని జైత్రయాత్ర చేరుకుంది.

**భవిష్యవాణి వినిపించిన గిరి మల్లయ్యస్వామి-ఆసక్తిగా ఎదురుచూసిన భక్తజనం :**

దసరా బన్ని ఉత్సవాల్లో చెప్పుకోదగ్గ మరో విశేషం గిరి మల్లయ్య స్వామి భవిష్యవాణి. ఈ భవిష్యవాణిలో గొరవయ్యల కేరింతల నడుమ ఆలయ ప్రధాన అర్చకుడు గిరి మల్లయ్య స్వామి కన్నడ ప్రాంతీయ భాషలో గంగి వలదండిగే నింతూ నాలుక్కభాగ మాడల మూరు ఆరు..ఆరు వర్ణ..ఆదితూ నాగనహళ్లి పత్తి రూ.7,700లు,జొన్నలు 4,100లు పలుకుతుందని భవిష్యవాణి చెప్పడంతో గిరి మల్లయ్య స్వామిని భక్తులు చప్పట్లతో అభినందించారు. అక్కడి నుండి తిరిగి బన్ని జైత్రయాత్ర మరింత ఆకర్షణగా నిలిచింది. వేకువజామున జరిగిన కర్రల సమరంలో మరికొందరు గాయాలపాలు కావడంతో వైద్య సిబ్బంది చికిత్స అందించారు. చివరకు బన్ని జైత్రయాత్ర సింహాసన కట్ట వద్ద స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించడంతో భక్తులు చప్పట్లతో జైత్రయాత్రను విరమించుకున్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో హింసాత్మక ఘటనలు ప్రతి ఏడాది పెరిగి క్రైంరేటుతో పాటు మరణాల సంఖ్య కూడా పెరిగిందనడంలో సందేహం ఏమీ లేదు. రాబోయే దసరా పండుగకైనా మరణాల శాతాన్ని కట్టడి చేయడంతో పాటు గాయాల సంఖ్యను కూడా భారీగా తగ్గించాలని భక్తులు ప్రత్యేకంగా కోరుతున్నారు. అర్ధరాత్రి కాగడాల వెలుతురులో ఒక వర్గం,మరో వర్గంపై కాగడాలు విసురుకోవడంతో భక్తులు చెల్లాచెదురై ఒకరినొకరు తోసుకుని గాయాలపాలయ్యారు. కళ్లు,చేతులు,మెడ,వీపు కాగడాలు కాలి గాయాలపాలైన వారు స్వామి వారి బండారు అంటించుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్,ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు సిసి కెమెరాపుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహాలాన్ని తిలకించారు.

# నగరాలు, పట్టణాలకు మహర్దశ

>> గ్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి,విస్తరించాలి,కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది మార్చి31 నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు..విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు.రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు,విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినందున, క్లాత్ వైపు దృష్టి మళ్లించడానికి ఆర్దిక వనరుల సమకూర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజక వర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు..పరిశుభ్రత,వేస్ట్ మేనేజ్‌మెంట్,ప్లాస్టిక్ నిషేధం, ప్లాస్టిక్ ప్రత్యామ్నయం. జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్పులు,అర్బన్ క్లినిక్‌లు, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సిఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్లే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.అంబేద్కర్ పార్కుకు వెళ్లే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు.వీటి తరువాత విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.త్వరగా టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సిఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ పనికి రాదన్నారు.వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు.పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు. రాష్ట్రంలో వేస్ట్‌నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ పరిధిలో 28 స్దానిక సంస్దలను కవర్ చేస్తామన్నారు.ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు,మరమ్మత్తులు,పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు,మురుగు కాల్వలో పూడిక తొలగింపు,భూగర్భ మురుగునీటి వ్యవస్ధల నిర్వహణ,పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు,వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు.వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు తనిఖీలనుచేయాలన్నారు.నగరాలు,పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవోవర్లును,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆ భూములు భద్రాద్రి రామునివే!

>> మంది వ్యక్తులు దేవాలయానికి చెందిన భూములలో ఏకంగా ఇంటి నిర్మాణ పనులను చేపట్టారు. ఈ భూములు భద్రాచలం దేవస్థానానికి చెందుతాయనీ, వీటిలో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదంటూ ఆలయ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో తమ గ్రామానికి భద్రాచలం దేవాలయ భూములకు ఎలాంటి సంబంధంలేదని ఈ భూములపై సర్వహక్కులు తమకే చెందుతాయని పురుషోత్తమపట్నం గ్రామస్తులు బదులిచ్చారు. ఈ భూమి తమకు తరతరాలుగా వారసత్వంగా వస్తోందనీ, దీనిపై యాజమాన్య హక్కులు తమకే చెందుతాయని పేర్కొన్నారు. దీంతో భద్రాచలం దేవాలయ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తమపట్నంలోని 886 ఎకరాల భూమి భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయానిదేనని ఇఒ రమాదేవి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఎపి హైకోర్టు కూడా స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఆ భూమి తమదేనంటూ అక్రమంగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. భూమిని ఆక్రమించిన వారి వద్ద ఎలాంటి యాజమాన్య హక్కులను చూపించే పత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు లేవనీ, అవన్నీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంపైనే ఉన్నాయని పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన భూములలో గోశాల నిర్మాణం చేపడితే పురుషోత్తమపట్నం గ్రామస్తులు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారనీ, దీనిపై ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. భద్రాచలం దేవాలయానికి ఇవి మినహా మరెక్కడా భూములు లేవనీ, ఈ భూములను వెంటనే తమకు స్వాధీనం చేయాలని ఎపి ప్రభుత్వ అధికారులకు ఈ సందర్భంగా ఇఒ రమాదేవి విజ్ఞప్తి చేశారు.



బుధవారం న్యూఢిల్లీలో వివిధ మతాచార్యుల సమావేశంలో అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అసాధారణ అభివృద్ధి

>> పంపించాలని తలచి తల్లుల ఖాతాకు రూ.15వేలు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత నివ్వడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆరోగ్య సర్వే నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలను అందించిన ఘనత మన ప్రభుత్వం అని నిస్సందేహంగా చెప్పవచ్చునన్నారు. ఎందుకంటే ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి గుండె ఆపరేషన్స్ చేయించడం ద్వారా హార్ట్ ఎటాక్ నుంచి జీవితానికి భరోసా కల్పించారన్నారు. నేడు జగన్మోహనరెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద రాష్ట్రంలో ఉన్న అందరి ప్రజల ఆరోగ్యం పరిరక్షణ చేసే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పిల్లల విద్య, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ముఖ్యమంత్రిగా తీసుకుంటున్న చర్యలు అభివృద్ధికి నిజమైన నిదర్శనంగా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. నేడు తాళ్లపూడి మండలంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం మరుపురాని ఘట్టంగా అభివర్ణించారు. స్కూల్స్ అభివృద్ధి చేశాం, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించాం అని చరిత్రలో నిలిచిపోయే ఎన్నో పనులను కేవలం ఈ నాలుగున్నర ఏళ్లలో సాధ్యం చేసి చెప్పుకునేలా చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కానీ విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చెయ్యడం కేవలం జగనన్న ముఖ్యమంత్రిగా మాత్రమే సాధ్యం అవుతోందన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్నో జలవనరుల ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పైడిపట్ల ఎత్తిపోతల పథకం కింద గూటాల పంపింగ్ స్కీం కింద వచ్చే ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఇక్కడి రైతాంగం కోరికను నెరవేర్చాలని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేర్చడంతో పాటు ప్రాధాన్యత భవనాలు నిర్మించి ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేశారని పేర్కొన్నారు.

# మంత్రి అంబటి

>> అంగీకరించిన తర్వాత రీయింబర్స్‌మెంట్ నగదు వస్తుందని చెప్పారు.ప్రస్తుతం ఈ బిల్లు క్యాబినెట్లో పెండింగ్‌లో ఉందని తెలిపారు.దీన్ని బట్టి 45.72 కోట్లుకు కాటూరు వరకు మరో పదహారు వేల కోట్లు ఖర్చు పెట్టాలని చెప్పారు.41.15 వరకు పూర్తయ్యాక మిగిలిన వాటి గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.పోలవరం చీఫ్ ఇంజనీరు నరసింహామూర్తి,ఎస్ ఈ సుధాకర్ బాబు,పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఎస్ ఈ శామ్ ప్రసాద్, ఇఇ ఏసుబాబు,ఉన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 943382
2nd Prize Rs.7000/- 02094
3rd Prize Rs.3500/-
02254 03454 06995 14296 31361
32732 48520 50501 52419 59015
4th Prize Rs.200/-
1333 2216 2448 2575 4107 4614 6960
7247 8954 9274
5th Prize Rs.100/-
0621 1807 4658 5161 6335 7496 8410
8678 9322 9499
6th Prize Rs.50/-
0090 1608 2874 4111 5950 7711 9391
0235 1633 3051 4175 5966 7849 9447
0313 1681 3061 4179 5979 8209 9578
0400 1823 3117 4393 6103 8261 9610
0635 1832 3175 4526 6549 8290 9693
0714 1872 3274 4734 6597 8377 9708
0735 1897 3339 5119 6837 8385 9734
0897 1965 3373 5350 6913 8599 9744
1023 1968 3491 5423 7006 8708 9914
1049 2077 3734 5432 7123 8750 9942
1087 2106 3812 5782 7129 8893
1195 2344 3864 5837 7158 8938
1498 2532 3910 5850 7508 9051
1509 2613 3911 5854 7560 9268
1571 2692 3938 5919 7700 9319

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134795
2nd Prize Rs.7000/- 19875
3rd Prize Rs.3500/-
08164 14301 23171 24003 32839
44596 52358 66344 87597 91433
4th Prize Rs.200/-
0382 0823 1505 3549 4824 5350 5692
8173 8207 8668
5th Prize Rs.100/-
0778 3646 4540 5286 5490 8008 8135
8136 8180 8701
6th Prize Rs.50/-
0049 1927 3400 4719 6133 7246 9235
0096 1930 3465 4731 6225 7266 9249
0232 2090 3555 4764 6324 7355 9288
0260 2182 3731 4872 6343 7360 9618
0308 2318 3937 4886 6354 7455 9636
0415 2367 3966 5007 6686 7645 9655
0526 2489 3969 5043 6692 7830 9704
0643 2499 3995 5224 6704 8073 9746
0676 2577 4001 5303 6782 8201 9793
0782 2579 4121 5361 6839 8349 9914
1366 2672 4186 5445 6844 8464
1691 2885 4378 5547 6871 8553
1709 2959 4428 5756 7006 8720
1762 3142 4570 5766 7032 8853
1775 3311 4604 5865 7150 9079

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 845870
2nd Prize Rs.7000/- 39685
3rd Prize Rs.3500/-
00693 04464 12775 15596 17867
30251 41129 68249 73893 76367
4th Prize Rs.200/-
1349 2220 5199 5614 7197 7394 8483
9004 9378 9408
5th Prize Rs.100/-
0508 0885 1118 1222 4140 5860 7029
8141 9001 9011
6th Prize Rs.50/-
0002 1491 2906 5090 6429 7330 8710
0030 1575 3059 5092 6488 7422 8836
0076 1674 3148 5192 6567 7432 9026
0102 1689 3173 5267 6571 7491 9066
0262 1937 3232 5271 6603 7503 9096
0631 1952 3305 5305 6605 7589 9198
0894 2084 3695 5438 6735 7653 9380
0919 2194 3844 5646 6736 7686 9456
0951 2246 3970 5975 6896 8106 9504
1075 2491 4365 6075 6915 8194 9808
1169 2529 4366 6097 7014 8245
1178 2627 4459 6132 7074 8339
1214 2703 4719 6139 7185 8474
1265 2709 4819 6180 7275 8668
1384 2835 5019 6346 7291 8683

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 681654
2nd Prize Rs.7000/- 71102
3rd Prize Rs.3500/-
07380 12448 35266 48567 48691
51159 57819 67796 68385 69627
4th Prize Rs.200/-
0525 1723 4617 4793 4809 5548 6323
6854 8322 9157
5th Prize Rs.100/-
0083 0317 0816 3752 3973 5284 5466
7568 8766 8804
6th Prize Rs.50/-
0116 1598 2999 4320 5964 7081 8561
0299 1714 3025 4492 6023 7095 8689
0492 1862 3125 4664 6064 7204 8775
0588 1904 3257 4931 6110 7272 8813
0649 2217 3309 5006 6148 7365 9068
0695 2273 3390 5009 6149 7427 9357
0785 2296 3680 5065 6151 7576 9459
0814 2411 3700 5164 6490 7603 9576
0859 2466 3704 5268 6518 7766 9669
0910 2521 3833 5288 6613 7771 9787
1215 2575 3878 5481 6830 8009
1234 2643 3971 5622 6983 8051
1370 2775 4043 5721 7004 8250
1423 2942 4065 5928 7042 8258
1494 2972 4202 5957 7056 8495

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 449211
2nd Prize Rs.7000/- 07930
3rd Prize Rs.3500/-
04777 08873 18229 25892 31514
34747 35039 49136 57684 68929
4th Prize Rs.200/-
0143 0638 1188 1948 4489 4964 6710
8922 9139 9429
5th Prize Rs.100/-
0975 1462 1783 2258 3732 4303 4925
6203 8293 9957
6th Prize Rs.50/-
0190 1912 3910 5465 7003 8077 9492
0296 2141 4325 5595 7086 8141 9497
0350 2306 4361 5622 7091 8236 9563
0351 2318 4448 5754 7306 8310 9588
0380 2631 4590 5806 7465 8339 9629
0571 2744 4603 6064 7551 8362 9708
0789 2779 4623 6091 7643 8367 9729
0801 2874 4691 6244 7659 8624 9736
0960 2959 4795 6517 7797 8631 9738
1112 3089 4882 6549 7838 8685 9921
1298 3417 5353 6753 7868 8702
1302 3454 5354 6791 7878 9138
1318 3636 5415 6893 7952 9355
1332 3716 5438 6946 7977 9459
1877 3863 5450 6973 8006 9468

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 30251
3rd Prize Rs.3500/-
05647 13757 30634 52394 59560
83461 91875 92411 94774 99145
4th Prize Rs.200/-
0178 0566 0574 0658 1780 3996 4096
4166 5533 9193
5th Prize Rs.100/-
0298 0735 2335 2487 3692 4330 5664
9330 9495 9784
6th Prize Rs.50/-
0009 1195 3058 4567 5663 7268 9076
0094 1214 3071 4708 5698 7404 9186
0133 1352 3178 4722 5796 7407 9293
0210 1612 3342 4758 5902 7475 9295
0383 1631 3362 4776 6185 7549 9367
0395 1651 3371 4839 6224 7623 9420
0425 1652 3687 4903 6686 7730 9514
0465 1768 3834 4956 6745 7941 9596
0660 1803 3839 4973 6853 7996 9821
0666 2184 3923 5003 6873 8065 9897
0746 2663 4239 5061 6899 8180
0855 2750 4278 5064 6916 8249
0988 2792 4378 5089 6983 8373
1144 2804 4386 5336 7049 8537
1165 2835 4544 5512 7136 9014

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 62499
3rd Prize Rs.3500/-
01900 15742 19386 37641 40110
62220 65517 65636 70208 93704
4th Prize Rs.200/-
1092 3095 3193 4028 5118 6850 7524
8933 9157 9801
5th Prize Rs.100/-
0696 0710 3029 3157 3754 4100 5851
8062 8350 8923
6th Prize Rs.50/-
0087 1591 2979 4374 5896 7247 9347
0104 1693 3115 4379 6147 7444 9434
0108 1875 3186 4486 6201 7564 9530
0196 1928 3260 4531 6231 7702 9531
0254 1929 3284 4535 6245 7894 9585
0362 1987 3486 4909 6261 8184 9698
0377 2262 3488 4923 6270 8305 9756
0389 2263 3515 4969 6281 8311 9760
0402 2436 3606 5008 6286 8552 9841
0428 2653 3632 5042 6441 9075 9875
0692 2785 3842 5175 6457 9235
0770 2833 3866 5214 6505 9239
0807 2853 3875 5700 7087 9243
0828 2897 4205 5780 7100 9265
1577 2933 4265 5824 7173 9317

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 153481
2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-
14071 31710 32145 37082 44128
55234 63327 67386 78448 98276
4th Prize Rs.200/-
1175 1728 4547 5449 5965 6122 7075
7547 7867 8657
5th Prize Rs.100/-
3213 3221 5130 5181 6114 6549 6924
8000 8300 8947
6th Prize Rs.50/-
0060 1514 2697 4613 5687 7063 9020
0224 1544 2730 4662 5905 7108 9155
0462 1545 3106 4743 6031 7230 9168
0468 1612 3118 4784 6045 7527 9184
0542 1618 3342 4796 6167 7566 9272
0759 1631 3386 4886 6219 7783 9281
0842 1839 3408 4955 6236 7950 9340
0859 1951 3544 4956 6318 8344 9556
0887 2142 3548 5024 6320 8469 9760
1014 2182 3587 5127 6352 8549 9806
1182 2188 3617 5549 6377 8564
1195 2311 3722 5600 6425 8758
1244 2519 3978 5638 6492 8805
1414 2536 4070 5667 6593 8905
1442 2673 4410 5682 6902 8951

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 623190
2nd Prize Rs.7000/- 32217
3rd Prize Rs.3500/-
27785 37736 41039 41296 53418
65051 82359 83367 90601 97616
4th Prize Rs.200/-
1405 1534 1981 3101 4678 5861 6469
7083 7456 7776
5th Prize Rs.100/-
1443 2028 4839 5707 6652 6689 7321
7506 8045 8649
6th Prize Rs.50/-
0222 2109 3099 4427 6280 7078 8804
0539 2165 3105 4585 6311 7444 8995
0719 2212 3130 4822 6354 7457 9044
0860 2215 3157 5048 6433 7638 9138
0899 2422 3294 5081 6487 7694 9405
0936 2500 3358 5194 6495 7727 9450
0992 2521 3443 5508 6572 7824 9601
1006 2566 3518 5512 6716 7962 9634
1552 2671 3589 5563 6720 8246 9851
1690 2685 3607 5572 6724 8367 9993
1887 2793 4032 5783 6801 8452
1912 2795 4194 5823 6841 8492
1958 2847 4315 6091 6848 8594
2014 3049 4395 6098 6894 8723
2063 3062 4398 6159 7058 8730

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 776842
2nd Prize Rs.7000/- 62740
3rd Prize Rs.3500/-
02893 11909 12038 17981 24782
55435 76159 78268 78747 82349
4th Prize Rs.200/-
1652 2987 3355 3461 4963 5314 5754
6994 7616 9022
5th Prize Rs.100/-
0663 1326 1468 2336 3826 7131 8752
8998 9091 9452
6th Prize Rs.50/-
0052 1312 2380 4061 5578 7641 8979
0143 1374 2388 4141 5661 7742 9176
0174 1461 2605 4246 5691 7762 9197
0289 1588 2610 4342 5702 7763 9371
0301 1631 3207 4350 5895 7776 9406
0330 1806 3219 4430 5909 8133 9662
0416 1875 3263 4452 6123 8173 9672
0666 1967 3439 4478 6553 8326 9731
0713 1986 3604 4480 6736 8363 9744
0808 2022 3658 4628 6793 8434 9890
1137 2102 3666 5113 6867 8538
1169 2131 3755 5381 6948 8601
1174 2178 3757 5442 6958 8678
1239 2314 3798 5472 7006 8871
1240 2355 4023 5575 7589 8911

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:25/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 532547
2nd Prize Rs.7000/- 98815
3rd Prize Rs.3500/-
19352 21989 32979 43493 54471
54898 65740 76324 87316 87886
4th Prize Rs.200/-
0452 1032 1139 1619 1699 2264 4725
6725 7845 9571
5th Prize Rs.100/-
1277 1493 2474 4651 5950 7345 7725
9101 9684 9776
6th Prize Rs.50/-
0031 1560 2877 4631 6373 7813 9442
0165 1638 3385 4669 6497 7819 9551
0233 1685 3441 4691 6654 7863 9669
0393 1697 3443 5065 6681 7911 9671
0410 1707 3470 5188 6787 8016 9699
0486 1756 3520 5404 7026 8104 9740
0573 1783 3548 5415 7048 8338 9779
0746 1810 3556 5707 7178 8459 9822
0766 2070 3651 5752 7298 8576 9892
0844 2086 3655 5925 7340 8698 9948
0976 2160 3989 6077 7349 8752
1152 2465 4055 6166 7386 8940
1163 2516 4222 6261 7409 9031
1239 2561 4356 6319 7705 9081
1537 2663 4479 6327 7724 9336

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 929219
2nd Prize Rs.7000/- 86975
3rd Prize Rs.3500/-
18847 29917 31790 42255 53148
64511 64805 75891 86326 97615
4th Prize Rs.200/-
2382 2719 3048 5073 6742 7302 7304
7584 7911 8393
5th Prize Rs.100/-
0403 2337 3245 4053 4348 4503 6079
7359 8751 9081
6th Prize Rs.50/-
0120 1821 3164 4562 5931 6688 8361
0180 1887 3225 4685 5950 6862 8570
0290 1905 3418 4734 5974 7297 8720
0497 2005 3425 4940 6026 7308 8727
0560 2169 3458 5171 6029 7399 9169
0843 2227 3471 5288 6101 7549 9269
0916 2292 3699 5364 6133 7719 9534
0946 2339 3728 5490 6215 7775 9714
1355 2380 3797 5637 6231 7904 9752
1372 2410 3932 5643 6249 7927 9981
1547 2448 3934 5645 6330 7992
1617 2627 4175 5666 6374 8127
1687 2838 4206 5673 6468 8174
1696 2871 4317 5710 6469 8185
1818 3059 4513 5832 6502 8186

# వైఎస్సార్సీ బస్సుయాత్ర

>> మాత్రమే కాదన్నారు.సామాజిక న్యాయయాత్ర.పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు.బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. బస్సుయాత్రకు దాదాపు అనుసరణగానే నవంబర్ 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామని సిఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. తొలి షెడ్యూల్‌ను అనుసరించి యాత్ర ఇలా సాగుతుంది. ఉత్తరాంధ్రలో ఈ నెల 26 ఇచ్ఛాపురంలో యాత్ర ప్రారంభమవుతుంది. 27న గణపతిపురం, 28న భీమిలి, 30 పాడేరు,31 ఆముదాలవలస,నవంబరు1 పార్వతీపురం, నవంబర్1న మాడుగుల,2న నరసన్నపేట, నవంబర్ 3న శృంగవరపుకోట, 4న గాజువాక,7న రాజం,8న సాలూరు,9న అనకాపల్లి వరకు కొనసాగుతుంది. కోస్తాంధ్రలో 26న తెనాలిలో ఆరంభమవుతుంది.27న నరసాపురం,28న చీరాల,.30న దెందులూరు,31 నందిగామలో కొనసాగుతుంది.నవంబర్1న కోటపేట,2న అవనిగడ్డ,3న కాకినాడ రూరల్, 4న గుంటూరు తూర్పు, 6న రాజమండ్రి రూరల్,7న వినుకొండ, 8న పాలకొల్లు,9న పామర్రులో బస్సు యాత్ర సాగుతుంది.రాయలసీమ ప్రాంతంలో అక్టోబరు26న శింగనమల నుంచి బస్సుయాత్ర ఆరంభమవుతుంది.తిరుపతి అక్టోబర్27న, ప్రొద్దుటూరు,అక్టోబరు28న ఉదయగిరి అక్టోబరు30న,ఆదోని అక్టోబరు31, కనిగిరి నవంబర్1, చిత్తూరు నవంబరు2న, శ్రీకాళహస్తి, నవంబర్3న, ధర్మవరం నవంబర్4న, మార్కాపురం నవంబరు 6న, ఆళ్లగడ్డ నవంబర్7న, నెల్లూరు గ్రామీణం నవంబర్8న, నవంబరు 9న తంబళ్లపల్లెలో బస్సుయాత్ర సాగుతుంది. ఆయా జిల్లాల్లో పార్టీనేతలు, కార్యకర్తల ఉత్సుకతను బట్టి ఎక్కడిక్కడ బస్సు యాత్రల ముందుకు సాగుతాయి.ఇక ఈ బస్సుయాత్రను విజయవాడ(తాడేపల్లి) వైఎస్సార్సీ కార్యాలయం నుంచి లాంఛనంగా మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,జోగి రమేష్,మాజీ మంత్రి కొలసు పార్ధసారధి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ సామాజిక పరివర్తన తీసుకుని రావడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు అత్యంత ప్రయోజనం జరిగిందన్నారు.సామాజికక అభ్యున్నతికి బీసీలను వెన్నెముకగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు.ప్రభుత్వం సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించే దిశలో ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో పెత్తందారులకు,పేదలకు రానున్న ఎన్నికల్లో యుద్ధమన్నారు.తాము పేదల పక్షాన నిలిచామన్నారు. సిఎం జగన్ వచ్చే ఎన్నికల పేదల ప్రతినిధిగా నిలిచారన్నారు.వచ్చే ఎన్నికల్లో పేదలదే ఘన విజయం అన్నారు.బస్సుయాత్రల ఉద్దేశం అదేనన్నారు.ఎంఎల్‌ఏ కళావతి, ప్రభుత్వ సలహాదారు జియా ఉద్దీన్,వైకాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు హనుమంతునాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయాన్ని నిర్బంధించారు..

>>మంలో మహిళ ఒకరు కంటతడి పెట్టడం కనిపించింది. నారా లోకేష్ చేపట్టిన యువగళ యాత్రను అడ్డుకోవడంలో కుర్చీలను, మైకులను తీసుకెళ్లిపోయారంటూ ధ్వజమెత్తారు.

**మీ వెంటే మేమంతా.. పులివర్తి నాని**

రాష్ట్రంలో సాగుతున్న సైకో ప్రభుత్వ అక్రమాలపై మీరు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి మీ వెంటే మేమంతా వున్నామని టిడిపి చంద్రగిరి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ఒంటరిగా వెళ్లినమీరు సరిగ్గా 7 నెలల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి కుటుంబంతో కలసి దర్శనం చేసుకొనే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాడు చంద్రగిరిపై దృష్టి సారించి వుంటే ఎంఎల్‌ఏగా గెలిచే వారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఫోటోలను, వీడియోలను సామాజిక మాధ్యమాలలో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. 2024 ఎన్నికలలో చంద్రగిరిలో టిడిపి విజయంతో రాయలవారి కోటపై టిడిపి జెండా ఎగరాలని పిలుపు నివ్వడంతో మహిళలు, కార్యకర్తల నుండి విశేష స్పందన లభించింది.

**మహిళల రక్షణకు ప్రత్యేక చట్టంపై మొదటి సంతకం: పులివర్తి సుధారెడ్డి**

రాష్ట్రంలో మహిళలను ఎవరైనా అవహేళనచేసినా, అవమానించినా, తప్పుడు కేసులు పెట్టినా వెంటనే శిక్షించే విధంగా చట్టం తీసుకురావాలని టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి సభా ముఖంగా నారా భువనేశ్వరికి వినతి చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మన పెద్దాయన మొదటి సంతకం మహిళల రక్షణ ఫైల్‌పై పెట్టాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులలో ఒకరికీ కుమార్తెగా, మరొకరికి భార్యగా, రాష్ట్ర మంత్రికి తల్లిగా విశిష్ట సేవలందించిన నారా భువనేశ్వరి ప్రారంభించిన నిజం గెలవాలి కార్యక్రమానికి మహిళలంతా అండగా నిలుస్తామన్నారు.

**సేవా కార్యక్రమాలను చెప్పుకోని మహనీయులు నారా భువనమ్మ**

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంతో మందికి అందిస్తున్న సేవలను సైతం చెప్పుకోని మహనీయురాలు మన భువనమ్మ అంటూ టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి సునీత కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ అన్యాయాలను, అక్రమాలను, ప్రజల్లోకి తీసుకెళ్ళడాన్ని సహించలేని సైకో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినట్లు దుయ్యబట్టారు. చంద్రబాబు ఇంటికి తాళ్లు కట్టారు, రౌడీలను పంపించారు, పుంగనూరులో అయితే ఏకంగా హత్యాయత్నం కేసులు పెట్టారు. చివరికి ఏ విధంగానూ సాధించలేమని తలచి పిరికిపంద చర్యలద్వారా ఎటువంటి ఆధారాలులేని కేసులో అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో జైల్లో తన భర్తకు అందిస్తున్న సేవల పట్ల ఆవేదన చెందిన భువనమ్మపై వైసిపి కుక్కలు మొరుగుతున్నాయంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎటువంటి రాజకీయ ప్రవేశం లేని భువనమ్మకు మనమంతామద్దతుగానిలిచి చంద్రబాబు కడిగినముత్యంలా వచ్చేవరకు పోరాటం చేద్దామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
ద్వాదశి ఉ.9.44, త్రయోదశి ఉ.6.42,
పూర్వాభాద్ర ఉ.11.26,
వ.రా.8.13-9.41,
దు.ఉ.9.55-10.41, 2)మ.2.33-3.22
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పాత బాకీలు వసూలు అవుతాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తులాభం.

**మిథునం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. స్వల్ప ధనలాభం.

**సింహం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికపరమైన లాభాలు ఉంటాయి.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. సాంకేతిక విద్యావకాశాలు.

**మకరం :** పెట్టుబడులలో స్వల్ప లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బ్యాంక్ రుణాలు లభిస్తాయి.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం మీడియాతో జనసేన-టిడిపి నాయకులు

## వైఎస్సార్సీ అరాచక పాలనపై జనసేన-టిడిపి ఐక్య పోరాటం

**కాకినాడ సిటీ, అక్టోబరు 25, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచక పాలనపై పోరాటమే లక్ష్యంగా జనసేన- టిడిపి తెలుగుదేశం పార్టీలు కలిసి ఐక్య ఉద్యమాలు చేసేందుకు తమ అదిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీల నాయకులు స్పష్టంచేశారు. బుధవారం స్థానిక హెలికాన్ టైమ్స్ హోటల్లో టిడిపి కాకినాడజిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఇంచార్జ్ వనమాడి కొండబాబు, జనసేన కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్, పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మలబాబు, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టుకు ముందే జనసేన-టిడిపిలు కలిసి అరాచక పాలనపై పోరాటం చేస్తామని చెప్పామని ఈలోగా చంద్రబాబుని అక్రమ నిర్బంధం చేశారన్నారు. వెంటనే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రిలో తన నిర్ణయం ప్రకటించి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనసేన-టిడిపిలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ పిలుపు మేరకు సోమవారం పవన్ కల్యాణ్, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌లు రాజమండ్రిలో మొదటి సమావేశం నిర్వహించారని ఆసమయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రెండు పార్టీల నాయకులు కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించాలని దానికి అనుగుణంగా ఈనెల 29వ తేదీ ఆదివారం కాకినాడ వేదికగా సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ తెలియజేశారు.

## రాష్ట్ర భవిష్యత్తు దర్శన్ ప్రణాళిక-27 డిసెంబరు మాసాంతానికల్లా సిద్ధం

### నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నీతి ఆయోగ్ సహకారంతో వికసిత్ భారత్ -2047లో భాగంగా రాష్ట్ర భవిష్యత్తు దర్శనం (విజన్) ప్రణాళిక-27ను ఈ డిసెంబరు మాసాంతానికి కల్లా సిద్ధం చేసేందుకు రాష్ట్ర ఉన్నత అధికారులు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రాథమిక, ద్వితీయ,సామాజికరంగాల వృద్ధి వ్యూహంతో ఆయా శాఖ దృక్కోణ ప్రణాళికలను రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు.,సూచనలు,సలహాలను నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులు నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులకు అందజేసారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో వికసిత్‌భారత్‌పై మూడు రోజుల కార్యశాల బుధవారం ఆరంభమైంది. నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా అధ్యక్షతన జరిగిన తొలిరోజు వర్కుషాపులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ దేశంలోని పౌరు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందజేయాలన్నారు.వారికి సాధికారత కల్పించడంతో పాటు ఆధునిక భారతదేశ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వ వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజాశంకర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 కార్యక్రమం అమలులో భాగంగా ప్రాథమిక, ద్వితీయ, సామాజికరంగాల్లో వ్యూహాత్మకమైన వృద్ధిని సాధించేందుకు అవసరమైన వ్యవసాయం, పశుసంవర్ధకం, డైరీ.ఫిషరీస్, ఉద్యానం,సెరికల్చర్ మార్కెటింగ్, సహకారసంఘాలు ఇతరత్రా వ్యూహాత్మక వృద్ధిని సాధించేందుకు అవసరమైన దృక్కోణ ప్రణాళికలన రూపొందిసస్తున్నట్లు ఆయన తెలిపారు.శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరీందర్ ప్రసాద్, ఎపి వైద్య విద్యా డైరెక్టర్ డా.నర్సింహం, పౌరసరఫరాల శాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి, నీతి ఆయోగ్ సలహాదారులు సీహెచ్ పార్ధసారధిరెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు అమిత్ర్ పాల్ కౌర్, సీనియర్ కన్సల్టెంట్ శైలీ మణికర్, బోస్టన్ కన్సల్టెంట్ గ్రూపు డైరెక్టర్ అంకష్ వథేరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొంతు వలస ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### విహారయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విషాదం

### అదుపుతప్పి బోల్తా పడ్డ వ్యాన్

### ఇద్దరు మృతి, అయిదుగురికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ అప్పలసూరి

**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** బొంతువలస ఘాటీ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారి ఇద్దరినీ బలికొంది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన రెండు కుటుంబాల బృందం విహారయాత్రకు బయలుదేరి పలు పర్యటక కేంద్రాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల ప్రకృతి అందాలను తలకించిన ఆ కుటుంబాలు సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు. ఇంతలోనే ప్రమదం వారిని విషాదంలో ముంచింది. వాహనం అదుపుతప్పి చెల్లా చెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో సాయి తేజ (22) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మిగిలిన ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన గాయాలు తగిలిన వారికి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంతలో వ్యాన్‌లో ఉన్న మరో వ్యక్తి కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించిన తర్వాత పారిపోయి ఉండవచ్చని అందరూ భావించారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కొందరి దాతల సహాయంతో ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని వెతికే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదం జరిగిన స్థలానికి 50 మీటర్ల దూరంలో మద్దేసు నానిబాబు (38) విగత జీవిగా పడి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి కన్నీరు మున్నీరుగా విలపించారు. అన్ని తానై తమకు చూసుకునే కుమారుడు ప్రాణాలు కోల్పోవడాన్ని ముసలి వాళ్లయిన ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వారు భావోద్వేగానికి లోనవుతున్న తీరు అందరిని కలిచి వేసింది. తమకు దిక్కైన కుమారుడు మరణించడం తమకు తీరని లోటని ఆ కుటుంబ సభ్యులు ఆదేవన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద ఘటనపై దర్యాపు చేపడుతున్నామని జీకే వీధి ఎస్ఐ అప్పల సూరి తెలిపారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు

### ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం లోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:**

దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగలి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30 గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## తెలంగాణలో అభివృద్ధే బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

### మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంకటేశ్



**తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధే మళ్లీ బిఆర్ ఎస్‌ను గెలిపిస్తుందని, మూడవసారి ముఖ్య మంత్రిగా కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంఎల్‌సి ప్రభాకర్‌రావు జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు చేసినా వచ్చేది బిఆర్ఎస్ అని అన్నారు. బుధవారం ఉదయం తెలంగాణా ప్రజా ప్రతినిధులు తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంఎల్‌సి ప్రభాకర్‌రావు,మాజీ మంత్రి వినోద్‌కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 43వ రోజు కొనసాగిన టిడిపి ఆందోళన

### రాక్షస పాలనను తరిమికొట్టాలంటూ నిరసన

**అమరావతి, అక్టోబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, టిడిపి శ్రేణుల నిరసనలు 43వ రోజు కొనసాగాయి... తంగిరాల సౌమ్య నందిగామ పల్లగిరి కొండపై పట్టణ టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నేతల బృందంతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. చంద్రబాబుకు మద్దతుగా తణుకుపట్టణంలో కోర్టు ఎదుట పార్టీ ఇన్‌చార్జి అరిమిల్లి రాధాకృష్ణ నిరాహార దీక్ష చేపట్టారు.. పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మునిసిపల్ జిల్లా కేంద్రంలో టిడిపి నాయకులతో కలిసి సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ చంద్రబాబుకు మద్దతుగా రోడ్లను శుభ్రవం చేస్తూ నిరసన తెలిపారు.. చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం టిడిపి ఎస్సీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన ప్రజా స్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర కనిగిరి నియోజకవర్గానికి చేరుకోగా, కనిగిరి టిడిపి కార్యాలయంలో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆధ్వర్యంలో 'సైకో పోవాలి సైకిల్‌రావాలి' అంటూ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దసరాలో రాక్షస సంహారం జరిగినట్టుగా ఎపిలో రాక్షస పాలనను తరిమికొట్టాలని సైకో పాలన పేరుతోఉన్న కరపత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు.

## 1896 పశు సంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు

### మంత్రి డాక్టర్ సిదిరి

### డిసెంబరు నాటికి నియామకాలు పూర్తి



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగ యువతీ, యువకులకు సిఎం జగన్ ఆదేశాలతో దసరా,దీపావళి శుభాకాంక్షలతో శుభవారం చెబుతున్నట్లు పశుసంవర్ధశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు స్పష్టం చేసారు.ఆమేరకు ఆయన ఒక ప్రకటన తన కార్యాలయం నుంచి విడుదల చేస్తూ 1896 మందిని పశు సంవర్ధకశాఖ సహాయకులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నియామక సంబంధిత పరీక్షలు డిసెంబర్ 2023 రెండవ వారంలో నియామక సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారు.పూర్తి పారదర్శకంగా పశుసంవర్ధక సహాయకుల నియామకం జరుగుతుందన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉపాధిని కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మొదటి విడుతలో 3.033 పశుసంవర్ధక సహాయకులను,రెండవ విడుతలలో 1,169 పశు సంవర్ధక సహాయకులను మొత్తంగా 4,652 పశుసంవర్ధక సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.ఈ పోస్టులకు యువతీ, యువకులు సంస్దిదులు కావాలన్నారు. పోటీ పరీక్షను చాలెంజ్‌గా తీసుకోవా లన్నారు.భవిష్యత్తులో ఆక్వా రంగంలో అద్భుతాలు చేస్తామన్నారు.

## ప్రయాణికుల రక్షణకై పటిష్ట చర్యలు

### దక్షిణ మధ్య రైల్వే జిఎం జైన్



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ఫరిధజలో గుర్తించిన సున్నితమైన రైల్వే స్టేషన్లు, ప్రాంతాల వద్ద ప్రయాణికుల రక్షణకై పటిష్టవన రక్షణ చర్యలను తీసుకోవాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. జోనల్ ప్రధాన కేంద్రం నుంచి వర్చువల్ ద్వారా అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, ఆయా కీలక విభాగాల ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని అన్ని డివిజన్లలో రైళ్ల రాకపోకల సమయపాలన నిర్వహణలపై ప్రత్యేక దృష్టి సారించి డివిజన్ల వారీగా సమయపాలనకు సంబంధించిన గణాంకాలను పరిశీలించారు. జోన్ పరిధిలో తిరిగే రైళ్లన్నింటిని కచ్చితమైన సమయ పాలనతో తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే బోర్డు మార్గ దర్శకాల మేరకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైలు మార్గాలను వంతెల నిర్వహణను అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, నిర్దేశిత రైల్వే స్టేషన్లలో అనుమతించబడిన రైళ్ల వేగాన్ని గరిష్టంగా నడిపేందుకు లూప్ లైన్‌లు, క్రాసింగ్ పాయింట్ల వద్ద, టర్నౌట్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించడం, భద్రతా కేటగిరిలకు చెందిన సిబ్బందికి విశ్రాంతి కల్పించే విషయంలో రైల్వే బోర్డు ఆదేశాలకు అనుగుణంగా కచ్చితమైన ప్రణాళికలను రూపొందించిన అమలు చేయాలని ఆయన డిఆర్ఎంలకు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్, అదనపు డిఆర్ఎంలు సూర్య నారాయణ సుధాకర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల డిఆర్ఎంలు తదితర పాల్గొన్నారు.

## జగనన్న పథకాలను జనం మరువరు

### మళ్లీ జగనన్నే సిఎం కావాలని కోరుకుంటున్నారు

### గడప గడపకు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ



గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 25 ప్రభాతవార్త:** 'నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం ఆయన 6వ వార్డు నల్లగంగమ్మ ఆలయం నుంచి గడప గడపకు జనన్న ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిని సమస్యల్లేని మున్సిపాలిటిగా తీర్చి దిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సహకారంతో ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు.ముఖ్యంగా ఆలయాభివృద్ధితో పాటు ఎన్నో సంవత్సరాలు కోర్టు మెట్లు ఎక్కిన హిందూ శ్మశానాన్ని అత్యాధునిక సదుపాయాలతో నిర్మించామన్నారు. ఇక కైలాసగిరికి అందంగా రూ.22కోట్లతో రోడ్డు నిర్మించాము. భక్తుల సౌకర్యార్థం రూ.12కోట్లతో అతిధి గృహాలను నిర్మించాము. కైలాసగిరులను అందంగా తీర్చి దిద్దుటకు అతిధి గృహాల వద్దకు భక్తులు చేరుకొనుటకు చక్కటి సిమెంటు రోడ్లను వేయించామని వివరించారు. మాస్టర్ ప్లాన్ కూడా త్వరలో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏ ప్రతి పాదన సిఎం వద్దకు తీసుకెళ్లినా పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తికి సంబంధించి ముఖ్యమంత్రి నో అని చెప్పె ప్రసక్తే లేదన్నారు. విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న 'కనిపించే దేవుడు జగనన్న' అన్నారు.

రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరసరి నిధులు జమ చేసిన జన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగున్నర సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి వినూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:**

నాలుగున్నరేళ్ల పాటు వినూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు.

ఈ విషయం లబ్దిదారులను చైతన్య పరచాలని సూచించారు.మళ్ళీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపు రేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. ఇక్కడ కార్యక్రమాలను ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు జనార్ధన్‌రావు పవార్, మాజీ మున్సిపల్ చైర్మెన్లు మ్యాగీక్లారా, ముత్యాల పార్థసారధి ధనలక్ష్మి,బుల్లెట్ శ్యాం, హరినాయుడు, శివకుమార్ యాదవ్,గోరా, పఠాన్ ఫరీద్‌ఖాన్,సాగిరాబీ, రుషేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

## 'సీమ' మీదుగా తిరిగే జయంతికి రాజంపేటలో హాల్ట్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా కన్యాకుమారి-పూణె-కన్యాకుమారిల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల సౌకర్యార్థం, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాజంపేట రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా హాల్టింగ్/స్టాంపింగ్ సదుపాయాలన్ని కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కన్యాకుమారి నుంచి పూణెకు ఈ నెల 27న బయల్దేరే నెం.16382 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు ఉదయం 5-44/45 గంటలకు బయల్దేరుతుంది. అలాగే ఈ నెల 27న పూణె నుంచి కన్యకుమారికు బయల్దేరే నెంబర్ 16381 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు మధ్యాహ్నం 1:34/35 గంటలకు బయల్దేరుతుంది.

ఇదిలా ఉండగా ఇటు కడప, అటు కోడూరు రైల్వే స్టేషన్లలో ఈ రైళ్ల వేళల్లో ఎలాంటి మార్పులు లేవని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

## దర్శి మున్సిపాలిటికి 121 కోట్లతో భారీ మంచినీటి పథకం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా దర్శి మున్సిపాలిటికి నాగార్జునసాగర్ కెనాల్‌ద్వారా నీటిసరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో అమృత్-2 పథకం కింద ఈ భారీ మంచినీటి స్కీం అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది. 121 కోట్ల అంచనా వ్యయంతో నాగార్జునసాగర్ రైట్‌బ్యాంక్ కెనాల్‌కి విడుదలయ్యే నీటి సరఫరా ఆధారంగా ఈ భారీ మంచినీటి సరఫరా పథకాన్ని రూపకల్పన చేశారు. ఈనెల 31 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పథకాన్ని పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఐదేళ్లపాటు నిర్వహణ కూడా చేయాల్సి ఉంటుంది. పథకం నిర్వహణలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులైనా దెబ్బతిన్న రెండేళ్లపాటు డిసెట్‌లైబులిటి కూడా షరతుగా టెండర్లలో పేర్కొన్నారు. ఈ పథకం అమలు జరిగితే దర్శి మున్సిపాలిటికి శాశ్వతంగా నీటి సమస్యకు పరిష్కారం లభించినట్లే.

వార్త


ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# దళారుల దోపిడీని అరికట్టలేరా?

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలు,ఎత్తులు, పైఎత్తులతో మునిగి తేలుతూ సామాన్యుల సమస్యను గాలికి వదిలివేస్తున్నారు. అధికా రంలో ఉన్న పార్టీనేతలు అధికారపీఠాన్ని ఏమిచేసి అయి నా,ఎలాగైనా నిలబెట్టుకోవాలని సకల ప్రయత్నాలు చేస్తుంటే, విజయలక్ష్మిని కైవసం చేసుకొని అధికారాన్ని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా విపక్ష నేతలు పావులు కదుపుతున్నారు. ఈ అధికార,విపక్షాల ఆరాటపోరాటంలో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలతో పాటు బీదాబిక్కల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మిగిలిన సమస్యలు ఎలావున్నా ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో వారావీరు అనికాకుండా అన్నివర్గాలు విలవిల్లాడిపోతున్నాయి. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇక ధరలు కొండెక్కడానికి కారణాలు, కారకులు ఎవరో,ఎవరికి చెప్పుకోవాలో,చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. వ్యవసాయరంగంలో పెట్టుబడి పెరిగిపోతున్నది. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక, అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్క, అప్పులు చెల్లించలేక, ఆత్మాభిమానం చంపుకోలేక ప్రాణత్యాగాలు చేస్తున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోతున్నాయి. కొందరు దళారులు కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సుల పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులు అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నాయి. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల ఆవేదన తట్టుకోలేక నిగ్రహించుకోలేక దాడులు చేశారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే ప్రజలు మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. రైతు ప్రతినిధులతో, అన్నదాతల నుండే ఎన్నిక కావాల్సిన పాలకమండలికి ఎన్నికలకు దశాబ్దాలక్రితమే చరమగీతం పాడి నామినేషన్‌తో నియమించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.దీంతో భూమిలేనివారు కూడా ఎన్నికల కోసమే ఏదో కొంత భూమిని తమ పేరుమీద కొనుగోలు చేసో,లేక రాయిం చుకొనే రైతులుగా అవతారం ఎత్తుతున్నారు. మొత్తంమీద ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా బంధుమిత్రులనో, లేక తమ తోకలుగా, బాకాలుగా ఉన్న కొందరు రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. ఫలితంగా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి.ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు,ఎన్నికల్లో పోటీచేసే అవకాశం, సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు.పాలకుల దయాదాక్షిణ్యాలతో ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అవసరం అనుకుంటే పోటీగా ఇతరచోట్ల నుంచి రప్పించి మార్కెట్లో సరుకులనుదించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించిధరలు పెరిగిన తర్వాత మార్కెట్లో దించుతున్నారు. ఇలా ఇష్టంవచ్చిన రీతిలో ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఉదాహరణకు ఉల్లిగడ్డ తీసుకున్నా నిన్నటివరకు కిలో ఇరవై రూపాయల వరకే ఉంది. రైతులవద్ద ఎనిమిది నుండి పదిరూపాయలకే కొన్నారు. ఇప్పుడు పూర్తిగా రైతుల కళ్లాల నుండి దాటివచ్చి దళారుల గోదాముల్లోకి చేరుకుంది. ఇప్పుడు కిలో యాభైకి చేరుకుంది. మరో నెలరోజుల్లో అది వంద రూపాయలు దాటే అవకాశంఉంది. అలాగే మొన్న టమోట ధర తీసుకున్నా గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రూ.200 వరకు పెరిగింది.ఇప్పుడు రైతులు పుష్కలంగా పండించేసరికి కిలో ఐదు, పదిరూపాయల కంటే ఎక్కువ అమ్మడంలేదు.ఏ సరుకు తీసుకున్నా ఇదేపరిస్థితి. పెసర్లు మార్కెట్లో కిలో రూ.150వరకు ఉంది. కానీ రైతుల వద్ద అరవై నుంచి ఎనభై వరకు కొంటున్నారు. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది వినియోగదారులు ఇటు రైతులు అల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఉల్లిగడ్డ ధరల పెరుగుదలతో అధికారాన్ని కోల్పోయిన కేంద్ర ప్రభుత్వ పెద్దలనుకూడా చూశాం. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

మద్యం సేవించడం, ప్రేమలో పడటం అన్న రెండు విషయాలు తప్ప మనిషి అన్ని విషయాలను దాచగలడు.



పెన్స్

## ప్రజావాక్కు



### కొరవడిన భద్రతా ప్రమాణాలు!

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ఉన్నటువంటి బస్సుల్లో చాలావరకు ఫిట్‌నెస్ లేనివే ఎక్కువగా ఉన్నాయి. ప్రయాణికులందర్నీ వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడానికిబస్సుల్లో భద్రతా ప్రమాణాలు సరిగాలేకపోతే రోడ్డుప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ నాటికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బస్సుల్లో ముందు, వెనుక భాగాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.ప్రయాణికుల భద్రత,ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికిఇవి ఉపయోగపడతాయి.అలాగే వీటిని నడిపే డ్రైవర్లు, బస్సుల్లో ప్రయాణించే వారందరూ కూడా తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించింది. ఈ విధానం మన రాష్ట్ర ఆర్టీసీ వ్యవస్థలో కూడా ప్రవేశపెడితే బాగుంటుంది. దీని వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ముస్లింలకు కెసిఆర్ చేసిందేమిటి?

పదేళ్ల పాలనలో ముస్లింలకు కెసిఆర్ ఇఫ్తార్ విందులు, తోఫాలు ఇవ్వడం తప్ప వారి ఉన్నతికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఎన్నికలకు ముందు వారికి 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీల్ని కెసిఆర్ తుంగలో తొక్కాడు. సచార్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ముస్లింల జీవనం దళితులకన్నా అధ్వాన్నంగా ఉంది. అయినప్పటికీ వారిని గత పదేళ్లుగా కెసిఆర్ ఓటు బ్యాంక్‌గా వాడుకున్నాడు తప్పావారి అభివృద్ధికి మాత్రంఎలాంటి చర్యలు తీసుకోలేదు. మైనారిటీ సబ్‌ప్లాన్ ఏర్పాటు గూర్చి పదేళ్లయినా బిఆర్ఎస్ సర్కార్ ఆలోచించకపోవడం శోచనీయం.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### లిఫ్ట్ సౌకర్యం కల్పించాలి

పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నారపల్లిమీదుగా వరంగల్,జనగామ,ఇతర పరిసర ప్రాంత ప్రజలు హైదరాబాద్ నగరానికి చేరుకోవాలంటే ఏకైక మార్గం వరంగల్ హైవేమాత్రమే. హైవేను నాలుగుదారులుగా మార్చి రోడ్డు మరమ్మతులుచేసిమధ్యన డివైడర్లుఏర్పాటు చేయడం వలన వాహనాలు అధికవేగంగా పయనిస్తున్నాయి.కావున సంబంధిత అధికారులుమహిళలు,వయోధికులు,పిల్లలు రోడ్డు దాటేందుకు కాలివంతెనతోపాటు లిఫ్ట్‌సౌకర్యం కల్పించాలి.

- ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### కొలనూరును మండల కేంద్రంగా చేయాలి

పెద్దపల్లి జిల్లా కొలనూరులో 1960 దశకంలోనే ఉన్నత పాఠశాల,సబ్‌పోస్ట్ ఆఫీస్,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశు వైద్యశాల మొదలగు ప్రజోపయోగ ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేశారు. వీటికి అదనుగా ఆనాటి కాలంలోనే ఆర్ఎంపి వైద్యసౌకర్యాలు ఉన్న గ్రామం. చుట్టు పది ఊళ్లకు కనీస వైద్య సౌకర్యాలు లేని రోజుల్లోనే ఇక్కడి నుంచే ప్రాథమిక వైద్యం అందించబడేది. ఇంతేగాక ప్రైవేట్ బస్సు సౌకర్యం కూడా ఆ రోజులలోనే కలిగి ఉన్నది. ఇంతటి చరిత్ర, సౌకర్యాలు కలిగి ఉన్న కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మండల కేంద్రం ఏర్పాటు చేస్తారని గ్రామస్తులు ఆశించారు.కానీ నిరాశే ఎదురవుతున్నది.ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో 14 మండల కేంద్రాలున్నాయి. ఇన్ని సౌకర్యాలు ఉన్న కొలనూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, కొలనూరు

### శ్రీలంక పర్యాటక రంగానికి ఊపిరి

ద్వీపదేశం శ్రీలంక ప్రభుత్వం పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వీసా ఫ్రీ ట్రావెల్ నిర్ణయం తీసుకుంది. భారత్‌తో సహా చైనా,జపాన్, రష్యా,మలేషియా, ఇండోనేషియా, థాయిలాండ్ వంటి ఏడుదేశాల పర్యాటకులు వీసా అవసరం లేకుండానే శ్రీలంక సందర్శనకు అవకాశం కల్పించాలని శ్రీలంక ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీలంకకు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. విదేశీమారకం పర్యాటకం ద్వారానే సమకూరుతోంది. కొవిడ్-19 అనంతరం అక్కడ ఏర్పడిన ఆర్థిక, రాజకీయ సంక్షోభం కారణంగా శ్రీలంకకు పర్యాటకుల రాక తగ్గింది. ఈ కారణంగా శ్రీలంక పర్యాటక రంగం భారీగా దెబ్బతిన్నది. ఈ రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది ఉపాధిని కోల్పోయారు.వచ్చే యేడాది మార్చి 31వరకు పైలెట్ ప్రాజెక్టు కింద ఏడు దేశాలకు వీసా ఫ్రీ ట్రావెల్ అనుమతినివ్వాలని తీసుకున్న నిర్ణయం ఆ దేశ ఆర్థిక, పర్యాటక రంగానికి ఎంతో ఊతమిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### గురుకులాలలో ఉద్యోగుల పిల్లలు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి బాలికల జనరల్ గురుకులాలలో ఉద్యోగస్తుల పిల్లలు అక్రమ సర్టిఫికెట్స్‌తో అప్లై చేసి పరీక్షలు రాసి అక్రమ సీట్లు పొందడం వలన పేద విద్యార్థులకు సీట్లు లభించడం లేదు. 2024-25 వీటినితొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచితవసతి, ఉచిత విద్య, సౌకర్యాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జలవివాదాల పరిష్కారంలో జాప్యమెందుకు?

*బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని,న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది.ఇదితెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రధానికి లేఖరాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకంకోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగురాష్ట్రాలకు సంబంధించి ఉండాలి.దాన్ని ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు పరిమితంచేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు.*

**బొల్లిముంత సాంబశివరావు**

దేశానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావడంతో రాష్ట్రాల మధ్య నీటి పంపకంలో తగవులు ముందుకువస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వం ఆ తగవులను పెంచుతున్నదే తప్ప పరిష్కారం చేయడం లేదు. కృష్ణానదీ జలాల పంపకంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిత్యతగవులుగా మార్చింది. ఈ నెల ఆరున కేంద్ర మంత్రివర్గం తెలుగు రాష్ట్రాలకు కృష్ణానీటి పంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్‌కు అప్పగించడం అందులో భాగం మాత్రమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణానది పెద్దనది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది.ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల మధ్య నీటి పంపకం కోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. కృష్ణా నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973 మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చే నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టిఎంసిల అంచనా వేసి, అందులో 25 శాతం మహారాష్ట్రకు, 50 శాతం కర్ణాటకకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం పేర్కొంది. మిగుల జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంటులో జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవడంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియడంతో దాన్ని పొడిగించకుండా బచావత్ ట్రిబ్యునల్ ఉండగానే, జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ ఎస్పి శ్రీవాస్తవ,ఇతర సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. దీనిపేరు కృష్ణా వాటర్డిస్ప్యూట్‌ట్రిబ్యునల్. దీన్నే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈ ట్రిబ్యునల్ 2007 జులైలో పని ప్రారంభించి మూడు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత మొదటి ట్రిబ్యునల్ కేటాయింపును కొనసాగిస్తూనే 75 శాతం, 65శాతం మధ్య ఉన్న 448 టిఎంసిల్లో మహారాష్ట్రకు 81 టిఎంసిలు, కర్ణాటకకు 177 టిఎంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 190 టిఎంసిలను అంతకుముందు కేటాయింపులు అదనంగా కేటాయిస్తూ 2010లో తీర్పును వెలువరించింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు 1001, కర్ణాటకకు 911, మహారాష్ట్రకు 666 టిఎంసిలుగా పేర్కొంది. ఆల్మట్టి ఆనకట్ట ఎత్తున 524 అడుగులకు పెంచుకోవడానికి కర్ణాటక ప్రభుత్వానికి అనుమతించింది. దీన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీం కోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేసింది. ఆనకట్ట ఎత్తు పెంచడం వలన అది నిండిన తర్వాతనే దిగువకు నీరు విడుదల అవుతుందని, వర్షాభావ పరిస్థితి ఏర్పడితే నీటి సమస్య రాష్ట్రంలోనే తీవ్రంగా ఉంటున్నది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ కూడా బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్య ముందుకు వచ్చింది. ఈ వివాదం గత విభేదాలనేపథ్యంలో వచ్చినవే. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం, కుడి, ఎడమ కాల్వల నిర్మాణం, వాటికి నీటి విడుదల విషయాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదనను ఆ ప్రాంతనాయకులు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ముందుకు తెచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా వీటినేకెసిఆర్



చెబుతూ వచ్చారు. ఫలితంగా తెలంగాణ ప్రజల్లో విద్వేషబీజం నాటుకుంది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టిఎంసిల నీటిని ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపకం చేయడం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఆంధ్రాకు ఎక్కువ నీటిని కేటాయింపు రావడానికి దిగువన ఉండటం వంటి కారణాలు కారణంగా ఉన్నాయి. ఇంతకుముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దానివాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కోరుతున్నది. దానికోసం 2014లో కేంద్రానికి లేఖ రాసింది. కేంద్రం మాత్రం పాత ట్రిబ్యునల్‌కు రెండు సంవత్సరాలను పొడిగించింది. తిరిగి కేటాయింపుల కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది. కృష్ణానది నీటి జలాలను నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలు ఉండాలి. మహారాష్ట్ర, కర్ణాటకను మేనేజ్‌మెంట్ బోర్డునుంచి మినహాయించటమంటే వాటిని వివాదం నుండి తప్పించడమే. తెలంగాణ, ఎపిలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయడమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి తగవులు ప్రారంభమైనాయి. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ ఏర్పడినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండు రాష్ట్రాలకు ఎంత నీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్ప సమస్య పరిష్కారంవైపు బోర్డు వెళ్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేధాలు ఎక్కువ అయ్యాయి. అనేక సార్లు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది.బోర్డు,సమావేశం ఏర్పాటు చేసినా తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు, ఆంధ్రా ఇంజినీర్లతో మాట్లాడటానికే అంగీకరించని పరిస్థితులు ఏర్పడ్డాయి. కృష్ణారివర్ మేనేజ్‌మెంట్‌బోర్డును పక్కన పెట్టిరెండు రాష్ట్రాలు నీటి పథకాలను ప్రకటించడం ప్రారంభించాయి.కరవు ప్రాంతమైన రాయలసీమప్రాంతానికి నీరు అందించేందుకు ఎపి ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రకటించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకంవిస్తరణ, సంగమేశ్వర,హంద్రీనీవా పథకాలపూర్తికి నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు, పాలమూరు- రంగారెడ్డి భక్తరామదాసు,మిషన్‌భగీరథ, నెట్టినపాడుప్రాజెక్టుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నది. కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. కొత్తట్రిబ్యునల్ ఏర్పాటుచేసి నీటి పంపకం చేయాలని, పాత పంపకాలను పక్కన పెట్టి 50:50 శాతం నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉన్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ప్రధాని అధ్యక్షతన జరిగిన మంత్రివర్గసమావేశంలో తెలుగు రాష్ట్రాలమధ్య కృష్ణాజలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్-2కు అప్పగించడం జరిగింది. విభజనచట్టంలోని సెక్షన్ 5(1)నియమించిన తేదీనుంచి 10 సంవత్సరాలకుమించని కాలానికి నిర్ణయంకింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ విభ జన సెక్షన్‌లోని సెక్షన్ 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది.ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల ను సేకరించడంతోపాటు అంతరాష్ట్ర నదీజలాల చట్టం1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది. తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్-1ప్రకారమే నీటి పంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన కేంద్రప్రభుత్వం ఆకస్మాత్తుగా కృష్ణాజలాల పరిష్కార బాధ్యత కృష్ణావాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్-2కి అప్పగించడంలో దాగిఉన్న మర్మమేమిటి? మరి కొద్ది రోజుల్లో తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో బిజెపి గెలుపు కష్టంగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని,న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది.ఇది తెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్ రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకం కోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగు రాష్ట్రాలకు సంబంధించి ఉండాలి. దాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితం చేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు. ●

# దేశ ఆర్థిక వ్యవస్థపై చమురు ధరల ప్రభావం

**మోటె చిరంజీవి**


కేంద్రంలో బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరల విషయంలోనూ ఎన్నికల సమయంలో తగ్గించడం తర్వాత పెంచడం జరుగుతుంది. మా ఇంటికి వస్తే ఏంతెస్తావ్, మీ ఇంటికి వస్తే ఏమిస్తావ్ అన్నరీతిలో వ్యవహరిస్తుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్న దశలోనూ ఆ ఉపశమనాన్ని ప్రజలకు కలిగించకపోవడం దారుణం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో చమురు ధరలు రికార్డుస్థాయిలో పెరిగినందున ఆయిల్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, ఆ నష్టాలను పూడ్చుకోవాల్సి ఉన్నందున ధరలేమి తగ్గవు అని చావు కబురు చల్లగా చెప్పినట్లుగా చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. యుద్ధంవేళ రష్యా మనకు తక్కువ ధరకే చమురు ఇచ్చినందున ఆయిల్ కంపెనీలు లాభపడ్డాయి. కానీ ఈ విషయాన్ని కావాలనే దాచిపెట్టింది కేంద్రం. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ ధరలు ఒకే స్థాయిలో స్థిరంగా ఉన్న పరిస్థితుల్లో ఉత్పత్తికి మరింతగా కోత విధించేందుకు రెడీఅయ్యాయి. చాలాకాలం వరకు నిలకడగా ఉన్న చమురు ధరలు పెంచేందుకు ఉత్పత్తిలో మరింత కోత విధించడమే ప్రధాన అంశం. చమురు ఉత్పత్తి దేశాలైన సౌదీ అరేబియా, రష్యా, ఒపెక్ ఇతర దేశాలతో సంప్రదింపులు జరిపినా కూడా చమురు ధరలు తగ్గడం లేదు. వీయన్నా కేంద్రంగా పనిచేస్తున్నటువంటి 23 సభ్య దేశాల ఒపెక్ ఈ విషయంలో మిశ్రమ సంకేతాలను ఇస్తుందని, మాంద్యంలో ఉన్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఎప్పటికీ పుంజుకొని ఆయా దేశాలకు చెందినటువంటి ట్రావెల్ రంగం, ఇతర పరిశ్రమలు, ఆయిల్ సరఫరా కోసం పరుగులు తీస్తూనే ఉన్నాయి.20 లక్షల బ్యారెల్ల ఉత్పత్తి కోత విధించిన తర్వాత కూడా చమురు ధరలు తగ్గుతూనే వస్తున్నాయి. అంతకుముందు ఏప్రిల్‌లో సౌదీసహా పలు ఒపెక్ దేశాలు రోజుకు 11.6కోట్ల బ్యారెల్ల చమురు ఉత్పత్తి కోత అమలు చేశాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 87 డాలర్లకు వెళ్లిన ఆ తర్వాత క్రమంగా దిగివస్తూ ప్రస్తుతం 75 డాలర్ల వద్ద ఉంది. తాజాగా జులైలో క్రూడ్ ఉత్పత్తిని రోజుకు 10 లక్షల బ్యారెల్ల వరకు తగ్గిస్తున్నట్లు సౌదీ అరేబియా తెలిపింది. ఇదిలా ఉంటే మరోకవైపు అమెరికాలో క్రూడాయిల్ ధర 70 డాలర్ల కన్నా దిగువకు రావడం ఆ దేశానికి కలిసి వచ్చింది. అలాగే యూరోపియన్ యూనియన్‌కు చెందినటువంటి 20 దేశాల్లో కూడా ద్రవ్యోల్బణం కాస్తంత అదుపులో ఉందని దానికి తోడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత యేడాది భారీ నిల్వలు విడుదల చేసిన అనంతరం ఇటీవల ఆ నిల్వలను తిరిగి భర్తీ చేశారు. దీనివల్ల ఒపెక్ కోతల గురించి అమెరికన్ అధికారులు ఏమి కలత చెందవద్దని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ భిన్నకోణంలో మార్చడానికి తలపెట్టినటువంటి అభివృద్ధి, ప్రాజెక్టులకు నిధులు సమకూరాలంటే ఆయిల్ ధరలు నిలకడగా గరిష్ట స్థాయిలో ఉండాలని సౌదీ భావిస్తుంది. తన వ్యాయా కట్టుబాట్లని తీర్చాలంటే సౌదీకి బ్యారెల్ ఆయిల్ ధర 80నుంచి 90 డాలర్లు ఉండాలని ఐఎంఎఫ్ అంచనా. ఆయిల్ ధరల క్షీణతపై ఎలాంటి ఊహాగానాలు వదిలిన స్పెక్యులేటర్ల భరతం పడతామని అబ్దుల్ జీజ్ బిన్ సల్మాన్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇది ఇలా వుంటే రష్యా మాత్రం ఇండియా, చైనా, టర్కీ వంటి కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు క్రూడాయిల్ ధర తక్కువగా ఉండాలనే భావి స్తుంది.ఏదిఎలావున్నా ఒపెక్ ప్లస్ దేశాలపై భిన్న రకాల ఒత్తిడులు వస్తున్నాయన్నమాట వాస్తవం. భారత్‌కు సరసమైన ధరలకు రష్యా నుంచి క్రూడాయిల్ సరఫరా అవుతుంది. మే నెలలో మరో రికార్డును నమోదు చేసింది.రష్యన్ క్రూడాయిల్ దిగుమతులు సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ అమెరికా దేశాల నుంచి ఉమ్మడిగా కొనుగోలు చేస్తున్న క్రూడాయిల్ పరిమాణాన్ని పెంచాయి. మే నెలలో రష్యా నుంచి భారత్‌కు రోజుకు 19.6 కోట్ల బ్యారెల్ల చమురు సరఫరా అయినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. ఏప్రిల్‌లో నమోదు చేసిన రికార్డును ఇది దాటిపోయింది. 2021 ఫిబ్రవరి తర్వాత నమోదైన కనిష్టస్థాయి చూసినట్లయితే సౌదీ అరేబియా నుంచి 5.6 లక్షల టన్నులకు పడిపోయింది. దేశంలో ఒకరాష్ట్రంలో ఒక్కో రేటుతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీనిద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఉత్పత్తి కోతకు ఒపెక్ దేశాలు అన్నీ కూడా చమురు ధరలు మళ్లీ పెరుగుతాయని అంటున్నారు విశ్లేషకులు. చమురు ధరలు పెరగడం వల్ల రవాణా సౌకర్యానికి ఇబ్బంది కలుగుతుంది. అనేక పరిశ్రమ లకు చమురు ప్రధాన ఇన్‌పుట్. ముడి చమురు ధరలు పెరిగినప్పుడు సహజంగా ఇన్‌పుట్ ఖర్చులు, మొత్తం ఉత్పత్తి ఖర్చులు కూడా పెరుగుతాయి. ●

# వ్యాపారంగా మారుతున్న ఎన్నికలు!

**గడీల సుధాకర్ రెడ్డి**

ఐదేళ్లకోసారి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు తంచనుగా వస్తూనే ఉన్నాయి.కానీ రానురాను అసెంబ్లీ,పార్లమెంటు సభ్యులంతా ధనికుల కుటీరాలుగా మారిపోయి ప్రజా శ్రేయస్సుకై ఉపయోగించాల్సిన ధనమంతా ఎన్నికల్లో గెలవడానికి కోట్ల రూపాయలు వృధాఖర్చు చేసే అత్యంత నీచ, దుష్టసంస్కృతి పాతుకు పోవడం ప్రపంచ దేశాలలో భారతదేశ ఎన్నికల విధానం ప్రజాస్వామ్యం పేరిట ధనస్వామ్యంగా మారి అభాసుపాలు అవుతుంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను నయాపైస మందం పట్టించుకోకపోగా ప్రజావ్యతిరేక విధానాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మరింత దిగజార్చే విధానాలు అవలంబిస్తూ వస్తున్నారు. తత్ఫలితంగా అన్నదాతల విద్యార్థుల ఆత్మహత్యలు, బలవన్మరణాలు, సంసారాలను వెళ్లదీయలేని పరిస్థితుల్లో అనేక ఆత్మహత్యలు నిత్యకృత్యమైనా ఏఒక్క పార్టీ నాయకుడు చిత్తశుద్ధితో ప్రజాసమస్యలను తీర్చడానికి ప్రయత్నించుకోగా ప్రజల పాలిట గుదిబండలాగా రకరకాల ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సగటు మనుషులను పట్టి పీడించడమే నిత్యకృత్యమైపోతుంది. ప్రజాచైతన్యం కొరకై కృషి చేసే సామాజికవేత్తలను, మేధావులను, కవులను, రచయితలను, లాయర్లను అక్రమ కేసులు బనాయించి జైళ్లకి పంపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫాసిస్ట్ పాలనకు దారివేస్తున్నారు. ఎన్నికల్లో దుబారాగా ఖర్చు పెట్టిన ధనానికి పదింతలు, వందింతలు వెయ్యింతలు దండుకోడానికి చేయకూడని అవినీతి పనులెన్నో చేస్తూ సహజ వనరులన్నీ కార్పొరేట్ల వశం చేస్తూ మానవ సమాజానికి చేయకూడని కీడెంతో చేస్తున్నారు. అభివృద్ధి అనే పదాన్ని మాత్రం నిరంతరం మూడు దశాబ్దాలుగా ఊదరగొడుతూనే ఉన్నారు. వీళ్ల దృష్టిలో బహుళజాతి కంపెనీల వ్యాపార విస్తరణనే, కార్పొరేట్ల అభివృద్ధే, పెట్టుబడిదారుల అభివృద్ధే దేశాభివృద్ధి. దేశమంటే సాధారణ ప్రజలు కాదు. దేశమంటే కార్పొరేట్లు. వాళ్ల కంపెనీలు. వాళ్ల నిరర్థక వస్తుసామాగ్రి అమ్మకాలు. దేశంలో నిరుద్యోగం పతాక స్థాయికి చేరింది. వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం లేక కునారిల్లిపోతుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలను మూసివేసినారు. ప్రకృతి గుండెలో విష రసాయనాలను నింపే ఫార్మా కంపెనీలు మాత్రం విపరీతంగా ప్రభుత్వ రాయితీలతో పురుడుపోసుకుంటున్నాయి. ఇదే అభివృద్ధికి సూచికనా? ఇంతలా ఫార్మాకంపెనీల పెరుగుదల అవసరమా? పచ్చటి వైవిధ్యభరితమైన పంటచేళ్లను అధిక దిగుబడుల పేరుతో, హరిత విప్లవం పేరుతో వరిపత్తి పంటలకే పరిమితం చేస్తూపంటల్లో మోనో కల్చర్‌ను వృద్ధి చేయడమే రోగకారక రసాయనపూరిత పంటల వ్యవసాయమే అభివృద్ధికి సూచననా?ఏది అసలైన అభివృద్ధి?ఓటర్లను ప్రజాసంక్షేమ పథకాల పేరున రకరకాల పింఛన్లు, వగైరా పథకాలతో మభ్యపెట్టి భిక్షగాళ్లుగా చేస్తూ అడుక్కుతినే వ్యవహారాన్ని పెంపొందించడం న్యాయమేనా? స్వయం సమృద్ధి ఏ ఒక్క ప్రణాళిక చేయకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని నిండుడొల్లతనాన్ని సూచిస్తుంది. ప్రజాస్వామ్యం పేరున పోలీసు వ్యవస్థను తమ హస్తగతల్లో ఉంచుకుని ప్రజలను మేధావులను ప్రశ్నించే వాళ్లను అణచివేయడమే అభివృద్ధా?దేశ యువత అంతా ఉపాధి పేరున విదేశాలకు తరలి వెళ్లడమే అభివృద్ధా? ఇదెక్కడి అభివృద్ధి? ఇంకెంత కాలమీ కుహనా అభివృద్ధి? స్వాతంత్ర్య సమరయోధుల జన్మదినాలు, వర్ధంతులు తంచనుగా జరుపుకుంటూ రావడమేనా ప్రజాస్వామ్యం? మసిబూసి మారెడు గాయలు చేయడమే ఎన్నికల విధానమా? ఎందుకీ ఎన్నికల దుబారా ఖర్చులు? ఎందుకీ ఆడంబరాలు? మద్యం, మనీ పంపకాల దుష్టాచార రాజకీయాలకు స్వస్తి చెప్పలేరా? ఎన్నికల్లో చేసే దుబారా ఖర్చుని ప్రతిపౌరుడు స్వయం సమృద్ధి కొరకు ఖర్చు చేయలేరా? విద్య, వైద్య వ్యవస్థలను పూర్తిస్థాయిలో పబ్లిక్ సెక్టార్‌లోకి తేకపోవడానికి కారణం ఏమిటి? ఓటర్లను రకరకాల ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఇంకెంతకాలం అపహాస్యం చేస్తారు?అన్ని రంగాల్లో దేశాన్ని ప్రపంచస్థాయిలో హీనదీనస్థితికి దిగజార్చే రాజకీయాలు ఇంకెన్ని రోజులు కొనసాగిస్తారు? ఇది న్యాయమేనా? ఎంతసేపూ ఎన్నికలలో ఓటర్లను వివిధ ప్రలోభాలకు గురిచేస్తూ వక్రమార్గాల్లో ఎన్నికల్లో గెలిచిన తర్వాత అడ్డతోవలో ఎన్నికల్లో ఖర్చు చేసిన దానికి పదింతలు,వందింతలూ వీలైతే వేయింతలు సంపాదించుకోవడానికి అర్రులు చాటడమంటే ఎన్నికలు ఏమైనా వ్యాపారమా? విదేశీ పాలనకంటే స్వదేశీ పాలన కొంచమైనా మెరుగు అని చెప్పడానికి ఇసుమంతైనా కృషి జరుగుతుందా? అన్నీ ప్రైవేట్ రంగానికే అప్పగిస్తే ఎన్నికలవ్యాపారంలో ఏదో ఒకరోజు రాజకీయ రంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడి శక్తులకు గుండు గుత్తగా ధారాదత్తం చేయవలసిన దారుణ పరిస్థితి దాపురించకపోదని గుర్తెరగాలి.ప్రజలవలన, ప్రజల చేత ప్రజలకొరకు పాలననుఅపహాస్యం చేసే ధోరణినివదలి స్వచ్ఛహృదయంతో స్వచ్ఛమైన పాలన ద్వారా నీతి నిజాయితీకి పెద్దపీట వేస్తూ ప్రైవేట్‌రంగ గుప్పిట్లోని వ్యవస్థలన్నింటిని మళ్లీ పబ్లిక్ రంగంలోకి తెస్తేనే అసలైన ప్రజాస్వామ్య ప్రతిష్టను నిలిపినట్లవుతుంది.ప్రజలను స్వేచ్ఛగా బతకనిస్తేనే ప్రజాస్వామ్యం. మేధావుల అభిప్రాయాలను గౌరవించని ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంకాదని గుర్తెరగాలి. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అత్యంత మానవీయ దేశంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు వేయాలి. అప్పుడే దేశంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయి. ఇతర దేశాలు మన దేశానికి ఉపాధి కొరకువచ్చే ప్రణాళికలుచేయాలి.కావాల్సింది స్వార్థరహిత పాలన.అధిక ఆస్తులను జాతికంకితం చేసి మహాత్మాగాంధీ లాగా ఇతర స్వాతంత్ర్య సమర యోధుల్లాగా నిరాడంబర జీవితాలకు భారతదేశ పార్లమెంట్‌సభ్యులు,వివిధ అసెంబ్లీల్లోని శాసన సభ్యులు అలవాటుపడితే ప్రపంచంలోనే అగ్రగామిగా దేశాభివృద్ధి నిలిచిపోవచ్చు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి ప్రధానంగా పాలన జరగాలి. ఎన్నికలు వ్యాపారం కాకూడదు. ●

# ఇద్దరు భారతీయ అమెరికన్లకు అగ్రరాజ్య అత్యున్నత శాస్త్రీయ అవార్డులు



**వాషింగ్టన్, అక్టోబరు 25:** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇద్దరు భారతీయ-అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికా అత్యున్నత శాస్త్రీయ అవార్డులు వరించాయి. అశోక్ గాడ్గిల్‌కు ప్రతిష్ఠాత్మక 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్', సుబ్ర సురేశ్‌కు 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్' పురస్కారాలు దక్కాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ అవార్డులతో వారిని సత్కరించారు. 1950లో ముంబైలో పుట్టిన అశోక్ గాడ్గిల్, ముంబై విశ్వవిద్యాలయం, ఐఐటీ కాన్పూర్ నుంచి భౌతిక శాస్త్రంలో డిగ్రీలు పొందారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేశారు. 1980లో లారెన్స్ బర్క్‌లీ నేషనల్ లాబొరేటరీలో పనిచేసి రిటైరయ్యారు. కాలిఫోర్నియా యూనివర్సిటీలోని సివిల్, పర్యావరణ ఇంజినీరింగ్ విభాగంలో గౌరవ ప్రొఫెసర్‌గా ఉన్నారు. తక్కువ వ్యయంతో కూడిన సురక్షిత తాగునీటి సాంకేతికతలు, సమర్థవంతమైన ఇంధన స్టవ్‌లు, విద్యుత్తు దీపాల అభివృద్ధిలో కృషి చేశారు. ఆయన పరిశోధనా ఫలాలు 10 కోట్లకుపైగా ప్రజలకు మేలు చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు జీవనాధార వనరులను అందించినందుకుగాను గాడ్గిల్‌కు ఈ అవార్డును అందించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ముంబైకి చెందిన సుబ్ర సురేశ్ 1956లో జన్మించారు. ఐఐటీ మద్రాస్‌లో బీటెక్, లోవా స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్, ఎంఐటీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి పూర్తిచేశారు. 1983లో బ్రౌన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అతి పిన్న వయస్కుడైన ఫ్యాకల్టీ సభ్యుడిగా చేరారు. అనంతరం నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (ఎన్‌ఎస్‌ఎఫ్)కు డైరెక్టర్ అయ్యారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి ఆసియా-అమెరికన్ సురేశ్ కావడం విశేషం. 2023లో బ్రౌన్ యూనివర్సిటీకి తిరిగి వచ్చారు. ఇంజినీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్‌లో చేసిన పరిశోధనలు, ముఖ్యంగా మెటీరియల్ సైన్స్‌లో అధ్యయనానికి గుర్తింపుగా ఆయన 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్'ను అందుకున్నారు.

# హమాస్ ఉగ్రవాదులపైకి ఇజ్రాయెల్ అత్యాధునిక ఆయుధాలు!

**జెరుసలెం, అక్టోబరు 25:** హమాస్ ఉగ్రవాదులపై యుద్ధంలోకి ఇజ్రాయెల్ తన అమ్ములపొది నుంచి అత్యాధునిక ఆయుధాలను బయటకు తీస్తోంది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ గురించి మాత్రమే మనకు తెలుసు. తాజాగా ఐరన్ స్టింగ్ అనే అత్యాధునిక ఆయుధ వ్యవస్థను కూడా రంగంలోకి దించింది. గాజాపట్టీలో జనావాసాల మధ్య నుంచి రాకెట్లను ప్రయోగించే లాంచర్లను ధ్వంసం చేయడానికి దాదాపు పదిరోజులక్రితమే ఐరన్‌స్టింగ్ అనే ఆయుధాన్ని వాడటం మొదలుపెట్టింది. ఈ విషయాన్ని స్వయంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తన వెబ్‌సైట్ ఐడిఎఫ్.ఐఎల్‌లో ప్రకటించింది. తొలిసారి కదనరంగంలోకి ఈ ఆయుధాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇటీవలే ఐరన్ స్టింగ్ దాడులకు సంబంధించిన చిత్రాలను ఆ దేశ వాయుసేన పోస్టు చేసింది. యుద్ధాల్లో వాడేందుకు ఐరన్ స్టింగ్ పేరిట 120 ఎంఎం మోర్టార్ ఇజ్రాయెల్ తయారు చేసింది. కాకపోతే దీనికి గైడెడ్ వ్యవస్థ ఉంది. దీనిని స్టీల్ స్టింగ్ అని కూడా పిలుస్తారు. అత్యంత కచ్చితత్వంతో టార్గెట్‌ను ధ్వంసం చేస్తుంది. ఇది భూతల ఆపరేషన్ల స్వరూపాన్నే పూర్తిగా మార్చేస్తుంది. దీనిని గేమ్ ఛేంజర్‌గా ఐడిఎఫ్ భావిస్తోంది. హమాస్ రాకెట్ లాంచర్లు, సొరంగాలపై ఇది తమకు పైచేయి సాధించి పెడుతుందని చెబుతోంది. సాధారణ మోర్టార్ గుండును పేల్చినప్పుడు అది లక్ష్యానికి కొంత అటూఇటుగా తాకుతుంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు, పౌర నిర్మాణాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కానీఐరన్‌స్టింగ్‌లోని గైడెడ్ వ్యవస్థతో శత్రుస్థావరాలను లేదా వారికి చెందిన వ్యవస్థలను అత్యంత కచ్చితత్వంతో చేదించడానికి ఇది అనువుగా ఉంటుంది. హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో సామాన్య ప్రజల మరణాలను వీలైనంత వరకు తగ్గించేందుకు ఐరన్ స్టింగ్‌లను రంగంలోకి దించింది. ముఖ్యంగా మానవకవచాలను వాడే హమాస్‌ను ఎదురోనక్వడానికి ఇదే మెరుగైన ఆయుధమని గ్రహించింది. ఇజ్రాయెల్ సైన్యంలోని అత్యుత్తమ దళాల్లో ఒకటైన సైరెట్ మాగ్లాన్ ప్రస్తుతం ఐరన్ స్టింగ్‌లను వాడుతున్నట్లు ఆ దేశ వాయుసేన ద్వారా తెలిసింది. అత్యాధునిక సాంకేతిక ఆయుధాలను వాడి శత్రువులకు అత్యంత సమీపంలో నుంచి పోరాడటం ఈ గ్రూపు ప్రత్యేకత. దీనిని యూనిట్ 212 అని కూడా అంటారు. ఇది ఐడిఎఫ్ కమాండో బ్రిగేడ్‌లో భాగం. మాగ్లాన్ అంటే పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడం తెలిసిన పక్షి అని అర్థం.1986లో ఈ గ్రూప్‌ను స్థాపించినా దీని వివరాలు 2006 వరకు గోప్యంగానే ఉంచారు.ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తాలి బెన్నెట్ కూడా ఒకప్పుడు ఈ విభాగంలో సభ్యుడే. తాజాగా హమాస్‌పై యుద్ధంలో ఈ గ్రూపు అక్టోబర్ 7వతేదీన జరిగిన బ్యాటిల్ ఆఫ్ జికిమ్‌లో పాల్గొన్నట్లు ఐడిఎఫ్ వీడియోను బట్టి తెలుస్తోంది. సంప్రదాయ మోర్టార్‌తో ఒక్క రౌండ్‌తో లక్ష్యంపై దాడి చేయడం కొంచెం కష్టం. కానీ ఐరన్ స్టింగ్‌లోని గైడెడ్ మోర్టార్‌తో ఒకే రౌండ్‌తో అనుకున్న టార్గెట్‌ను చేదించవచ్చు. ఫలితంగా అదనపు రౌండ్ల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. అంతేకాదు. అత్యంత ఖచ్చితత్వంతో జరిగే దాడి చూసి శత్రువు బెంబేలెత్తుతాడు. దీంతో ప్రత్యర్థి గ్రూపు మానసికంగా కుంగి, గందరగోళానికి గురవుతుంది.



## 'పౌర మరణాలు ఆందోళనకరం'! ప్రత్యేక చర్చలకు భారత్ పిలుపు

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు, పెద్దఎత్తున ప్రాణ నష్టంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. శాంతి స్థాపనకు అవసరమైన పరిస్థితులను సృష్టించేందుకు, హింసను విడనాడి ప్రత్యక్ష చర్చలను పునః ప్రారంభించేందుకు ఇరు పక్షాలు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి)లో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో భారత ఉప శాశ్వత ప్రతినిధి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ, ఇజ్రాయెల్-పాలస్తీనా సమస్యకు చర్చలతో కూడిన ద్విదేశ పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇజ్రాయెల్ భద్రతా సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇరుపక్షాల దాడుల్లో పౌర మరణాలు ఆందోళనకరమని, ప్రజలకు ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించాలన్నారు. గాజాలో మానవతా సంక్షోభానికి తెరదించాలని విజ్ఞప్తి చేశారు.

గాజా ప్రజలకు మానవతా సాయం అందించేందుకు ప్రపంచ దేశాలుచేస్తున్న ప్రయత్నాలను భారత్ స్వాగతించింది. తమ దేశం తరపున ఔషధాలు, పరికరాలు సహా 38 టన్నుల సామగ్రిని చేరవేసినట్లు రవీంద్ర వెల్లడించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పాలస్తీనాకు మానవతా సాయం కొనసాగిస్తామన్నారు. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, సమాచార సాంకేతికత తదితర రంగాలతో కూడిన ద్వైపాక్షిక అభివృద్ధి భాగస్వామ్యం ద్వారా పాలస్తీనా ప్రజలకు భారత్ తన మద్దతు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావన తెచ్చి పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధి చాటుకుంది. అయితే పాక్ వ్యాఖ్యలను స్పందించడానికి కూడా అనర్హమైనవిగా పరిగణిస్తున్నట్లు, సమాధానం ఇచ్చి వాటికి గౌరవాన్ని తీసుకురాలేమని భారత ప్రతినిధి ఆర్.రవీంద్ర దీటుగా బదులిచ్చారు.

## ఇజ్రాయెల్ సొంత నిర్ణయాలు తీసుకోగలదు: బైడెన్



హమాస్ మిలిటెంట్లతో పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి తన మద్దతు ప్రకటించింది. అలాగే ఇజ్రాయెల్ సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. భూతల దాడుల్ని వాయిదా వేయాలని మీరు ఇజ్రాయెల్‌ను కోరుతున్నారా? అని అడిగిన ప్రశ్నకు బైడెన్ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. గాజాపై భూతల దాడులను ప్రస్తుతం వాయిదా వేయాలని బైడెన్ యంత్రాంగం ఇజ్రాయెల్‌కు సూచించినట్లు యుఎస్ అధికారులను ఉటంకిస్తూ పలు కథనాలు వెలువడ్డాయి. ఈ దాడుల్ని వాయిదావేయడం వల్ల బందీలను విడిపించేందుకు ప్రాంతీయ శక్తులతో చర్చించడానికి తమకు మరింత సమయం లభిస్తుందని పేర్కొన్నట్లు తెలిపాయి. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ గాజా సరిహద్దులో సైన్యం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భూతల దాడులపై తమ దృష్టి ఉందని వెల్లడించారు.' తదుపరి అంకానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.



## హమాస్ కమాండర్ ముబాషర్ హతం: ఐడీఎఫ్

ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఇవాళ మరో అటాక్ చేశాయి. ఆ దాడుల్లో నార్త్ ఖాన్ యూనిస్ బెటాలియన్‌కు చెందిన కమాండర్ తైసిర్ ముబాషర్ హతమయ్యాడు. గతంలో హమాస్ నేవీ దళానికి ముబాషర్ హెడ్‌గా చేశాడని ఐడీఎఫ్ తెలిపింది. హమాస్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వెప్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్‌లో అనేక కీలక పదవులను అతడు చేపట్టాడు. మిలిటరీ ముబాషర్‌కు విస్తృతమైన అనుభవం ఉందని, కమాండర్‌గా ఉగ్రదాడులకు ప్లాన్ వేశాడని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. 2002లో అజ్మీనా ఫ్రీ మిలిటరీ అకాడమీలో జరిగిన పేలుడుకు ప్రధాన సూత్రధారి ముబాషర్ అని ఐడీఎఫ్ తెలిపింది. 2005లో గాజా స్ట్రిప్ వద్ద జరిగిన దాడులకు సూత్రదారి అని ఐడీఎఫ్ వెల్లడించింది.



# రాముడిని ఇంకా ఎన్నిసార్లు వాడుకుంటారు?

## ప్రధాని మోడీపై కపిల్ సిబాల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25:** రాజకీయ లబ్ధి కోసం శ్రీరాముడిని బిజెపి వాడుకుంటోందని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ విమర్శించారు. రాముడిని వాడుకుంటున్నారే కాని రాముడిలో ఉన్న సద్గుణాలు బిజెపిలోఏ మాత్రం కనిపించడం లేదన్నారు. ఇంకెంతకాలం రాముడిని వాడుకుంటారని ప్రధాని మోడీని ఉద్దేశించి సిబాల్ ప్రశ్నించారు. త్వరలోనే అయోధ్యలోని రామాలయంలోకి శ్రీరాముడు రాబోతున్నాడని, వచ్చే శ్రీరామ నవమికి ఆలయంలో జరిగే పూజలు ప్రపంచానికి ఆనందాన్ని కలిగిస్తాయని మోడీ ట్వీట్ చేశారు.సమాధానంగా కపిల్ సిబాల్ రాముడిలోని కరుణ, ప్రేమ, విధేయత, ధైర్యసాహసాలు, శౌర్యం మీలో కనిపించవని ఆయన సద్గుణాలను మీరెందుకు స్వీకరించరని ప్రశ్నించారు.

# 14మంది చిన్నారులకు హెచ్‌ఐవి , హెపటైటిస్ రక్తమార్పిడిలో నిర్లక్ష్యంపై విమర్శలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** రక్తమార్పిడి చేసే సమయంలో నిర్లక్ష్యం14 మంది చిన్నారుల జీవితాలను ప్రమాదంలో పడేసింది. కలుషిత రక్తం ఎక్కించడం వల్ల వారికి హెచ్‌ఐవీ,హైపటైటిస్, బి.సీ సోకినట్లు తేలిపింది. ఉత్తరప్రదేశ్‌లోకి కాన్పూర్‌కు చెందిన లాలా లజపతిరాయ్ ఆసుపత్రిలో ఈఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది.ఆ 14 మంది చిన్నారులు తలసేమియాతో బాధపడుతున్నారు. వారికి ఎప్పటికప్పుడు రక్తమార్పిడి చేయించుకుంటున్నావారిలో ఏడుమందికి హైపటైటీస్ బీ,ఐదుగురికి హైపటైటీస్ సీ, ఇద్దరికి హెచ్‌ఐవీ సోకినట్లు వైద్యులు గుర్తించారు. ఆ పిల్లలంతా ఆరు నుంచి 16 ఏళ్ల మధ్య వయసు వారే. ఇప్పటికే తల సేమియాతో బాధపడుతోన్న వీరిలో ఈ వైరస్‌లు మరింత ఇబ్బంది పెడతాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మన ఆరోగ్య వ్యవస్థను డబుల్ ఇంజన్ ప్రభుత్వం మరింత అనారోగ్యంగా మార్చింది. తల సేమియాతో బాధపడుతోన్న14 మంది చిన్నారులకు కలుషితమైన రక్తం ఎక్కించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది.

ఇంతటి దారుణమైన నిర్లక్ష్యవైఖరి సిగ్గు చేటు.దసరా సందర్భంగా పది తీర్మానాలు చేసుకోవడం గురించి ప్రధాని మోడీ మాట్లాడారు.కానీ ఆయన ఎన్నడైన బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల జవాబుదారీ గురించి ఆలోచించారా? అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఆ పిల్లలంతా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు. వీరికి అత్యవసర సమయాల్లో పలు ప్రవైటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం ఎక్కించారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఇన్ఫెక్షన్లు సోకడానికి కారణాలు గుర్తిస్తున్నట్లు కాన్పూర్ వైద్యాధికారులు వెల్లడించారు.

# ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ఆగ్రహం

## రాజీనామా చేయాలని డిమాండ్



**జెరూసలెం, అక్టోబర్ 25:** ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్‌పై ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. గాజాలో అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘన జరుగుతోందనే విషయం క్లియర్‌గా కనపడుతోందని అన్నారు. అంతర్జాతీయ మానవతా చట్టాలకు ఏ ఆయుధ పోరాటం కూడా ఎక్కువ కాదని చెప్పారు. హమాస్ చేసిన దాడులు ఒక్కసారిగా జరిగినవి కాదని,గత 56 ఏళ్లుగా పాలస్తీనియన్లు దారుణమైన ఆక్రమణను అనుభవిస్తున్నారని చెప్పారు.ఇజ్రాయెల్ వెంటనే కాల్పులను విరమించాలని అన్నారు. గుటెరస్ చేసిన వ్యాఖ్యలపై అక్కడే ఉన్న ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కోహెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుటెరస్‌పై వేలెత్తి చూపుతూ ఆయనపై మండిపడ్డారు. మిస్టర్ సెక్రెటరీ జనరల్, మీరు ఏ ప్రపంచంలో బతుకుతున్నారని ప్రశ్నించారు. హమాస్ చేసిన సింగిల్ అటాక్‌లో తమ దేశానికి చెందిన ఎంతో మంది పిల్లలతో పాటు అనేక మంది ప్రాణాలుకోల్పోయారని అన్నారు. గాజా ఆక్రమణ కోసమే ఈ దాడులు అనే వ్యాఖ్యలపై కోహెన్ స్పందిస్తూ 2005లో పాలస్తీనీయులకు గాజాను చివరి మిల్లీమీటర్ వరకు ఇజ్రాయెల్ అప్పగించిందని చెప్పారు. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ గుటెరస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు చేసిన దాడిలో కనీసం 1,400 మంది చనిపోయారు. 220 మందికి పైగా ప్రజలను బందీలుగా తీసుకెళ్లారు. దీంతో గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగింది. ఇప్పటి వరకు కనీసం 5,700 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో హతమయ్యారు.

# గాజాపై దండయాత్రకు సిద్ధమే: ఐడిఎఫ్ చీఫ్

**జెరూసలెం,అక్టోబరు 25 :**గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి వెల్లడించింది. ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతోన్న పోరు ప్రస్తుతం తగ్గు ముఖం పట్టే అవకాశాలు కనిపించడం లేదు. హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలను కాపాడే విషయంలో ఇజ్రాయెల్ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో గాజాపై భూతల దాడులకు సిద్ధమైన టెల్ అవీవ్.. సరిహద్దు ప్రాంతంలో భారీ స్థాయిలో యుద్ధ ట్యాంకులను మోహరించింది. ఈ నేపథ్యంలో గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి స్పష్టం చేసింది.

'ఒక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నా గాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నాం. గాజాలో చొరబాటుకు సరైన సమయం కోసం వేచి చూస్తున్నాం. ఇందుకోసం దేశాధినేతలతో సమన్వయంతో పనిచేస్తున్నాం' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ హెర్జి హాలేవీ పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. శత్రువుపై దాడి చేయడానికి ప్రతి నిమిషాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకున్నట్లు చెప్పారు.అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ కూడా తదుపరి పోరుకు సిద్ధంగా ఉన్నామంటు వ్యాఖ్యానించారు. ఇలా గాజా దండయాత్ర అనివార్యమని ఇజ్రాయెల్ భావిస్తున్న తరుణంలో అమెరికా మరోసారి స్పందించింది. గాజాపై భూతల దాడుల అంశంపై మాట్లాడిన అమరికా అధ్యక్షుడు జోబైడెన్ .. ఈ విషయంలో ఇజ్రాయెల్ స్వయంగా నిర్ణయాలు తీసుకోగలదని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, గాజా వాసులు హమాస్ ఉగ్రవాదుల ఉనికిని తమకు తెలియచేయాలని ఇజ్రాయెల్ డిఫెన్స్‌ఫోర్స్ కోరింది. అలా చెప్పిన వారికి ప్రైజ్‌మనీని అందజేస్తామని ప్రకటించింది. ఉగ్రవాదుల ఉనికి చెప్పిన వారి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం కానివ్వబోమని, చెప్పిన వారికి వారి ఇంటికి రక్షణ కల్పించే బాధ్యత ఇజ్రాయెల్ తీసుకుంటుందని హామీ ఇచ్చింది. మీరు ప్రశాంతంగా బతకడంతోపాటు మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఈ మానవతా సహాయాన్ని చేయాలని గాజా వాసులను కోరింది.



# 'ఈ డిగ్రీపట్టాదారు దేశాన్ని అమ్మేస్తారు': మహువా 'నకిలీ డిగ్రీ' విమర్శలపై దూబే కౌంటర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనపై ఆరోపణలు చేస్తోన్న బిజెపి ఎంపి నిషికాంత్ దూబేవి నకిలీ డిగ్రీలని మహువా విమర్శించగా, దూబే వాటికి దుబులిచ్చారు. మొయిత్రా తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? లేదా? అన్నదే ఇక్కడి ప్రశ్న అన్నారు.' పార్లమెంట్ ప్రొటోకాల్, జాతీయ భద్రత, ఎంపీ ప్రవర్తన, అవినీతి వంటి వాటి గురించి ఇక్కడ ప్రశ్నలున్నాయి. దుబాయ్‌లో ఆమె పార్లమెంట్ ఐడీ ఇతరులు ఉపయోగించారా? డబ్బు తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? విదేశీ ప్రయాణాలకు ఖర్చులు ఎవరు భరించారు? ఆ ప్రయాణాల కోసం లోక్‌సభ స్పీకర్, విదేశాంగ శాఖ అనుమతులు తీసుకున్నారా? వంటి ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పాలి. ఈ ప్రశ్నలు అదానీ, డిగ్రీ, దొంగతనం గురించి కాదు. డిగ్రీ హోల్డర్ దేశాన్ని అమ్మేస్తారు. డబ్బు కోసం ఆమె తన మనస్సాక్షిని అమ్ముకున్నారు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనవి నకిలీ డిగ్రీలంటూ మహువా చేసిన విమర్శలను గతలోనే దూబే ఖండించారు. అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి మహువా రూ.2 కోట్లతో పాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే ఆరోపించారు. మహువా భారత్‌లోనే ఉండగా, ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు వినియోగించారంటూ బాంబు పేల్చారు. వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని కోరుతూ, లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం లోక్‌సభ నైతిక విలువల కమిటీ వద్దకు చేరింది. అలాగే దీనిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు చేసినట్లు దూబే ఇప్పటికే వెల్లడించారు.

# డివైడర్‌ను ఢీకొట్టిన మాజీ సీఎం కారు.. రావత్‌కు స్వల్పగాయాలు

**సిమ్లా,అక్టోబరు 25 :** కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ మాజాముఖ్యమంత్రి హరీశ్ రావత్ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీశ్ రావత్‌కు పెను ప్రమాదం తప్పింది.ఉదమ్ సింగ్ నగర్ జిల్లాలో ఆయన కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.



ఈ ఘటనలో రావత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి కొందరు కార్యకర్తలతో కలిసి ఆయన హల్ద్వానీ కాశీపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బజ్‌పూర్ రైల్వే క్రాసింగ్ సమీపంలో ఓ వాహనాన్ని ఓవర్ టేక్‌చేసేందుకు ప్రయత్నించే క్రమంలో హరీశ్‌రావత్ కారు డ్రైవర్ వాహనం పై నియంత్రన కోల్పోవడంతోఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు ఇదే విషయాన్ని హరీశ్ రావత్ తన ఎక్స (ట్వీటర్‌లో )ఖాతాలో షర్ చేసుకున్నారు. కారు డ్రైవర్ డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో తనక స్వల్పగాయాలైనట్టు పేర్కొన్నారు. ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. తనతో ప్రయాణించిన వారూ క్షేమంగా ఉన్నారన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 14


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 14 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01, 075కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,551మంది కోలుకోగా 231 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,293కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,831కి చేరగా, 80,23,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,562 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,381కి చేరింది.అందులో 68,35,319 మంది కోలుకున్నారు. 72,04 3మంది మరణించారు.

# మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు కారణాలపై నోరు మెదపని బీజింగ్!

**బీజింగ్, అక్టోబరు 25:** రెండు నెలలుగా కనిపించకుండా పోయిన రక్షణ శాఖ మంత్రి జనరల్ లీ షాంగ్‌ఫూను చైనా ప్రభుత్వం పదవి నుంచి సాగనంపిన విషయం విదితమే. అయితే కేవలం అతడే కాకుండా ఆర్థిక శాఖ మంత్రి లియు కున్ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వాంగ్ జిగాంగ్‌లపైనా జిన్‌పింగ్ ప్రభుత్వం వేటు వేసింది. వీరిద్దరి ఉద్వాసనకు గల కారణాలను వెల్లడించలేదు. దీంతో ఒకేసారి ముగ్గురు మంత్రులను తొలగించినట్లయింది. లియు కున్ స్థానంలో లాన్ ఫోవాన్, జిగాంగ్ స్థానంలో యిన్ హెజున్‌లకు బాధ్యతలు అప్పగించినట్లు చైనా అధికారికంగా ప్రకటించినట్లు ఒక కథనం తెలిపింది. ఇదిలా ఉండగా, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మూడోసారి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి చాలా మంది పారిశ్రామికవేత్తలు, మంత్రులు అదృశ్యమవుతున్నారు. ఈ యేడాది మేలో నాటి విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ ఇలానే మాయమయ్యారు. తర్వాత కొన్ని రోజులకు ఆయన్ను పదవి నుంచి తప్పించి, ఆ బాధ్యతలను అంతకుముందు నిర్వహించిన వాంగ్ యీకే అప్పగించారు. ఈ యేడాది మార్చిలో రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ లీ షాంగ్‌ఫూ కూడా ఆగస్టు 29 తర్వాత అదృశ్యమయ్యారు. ఆయన్నూ పదవి నుంచి తొలగించినట్లు కొన్ని కథనాలు వెల్లడయ్యాయి.

# సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** 2024లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ నేత కీలక ప్రకటన చేశారు. క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.మహారాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకిచెందిన సీనియర్ నేత సుశీల్ కుమార్ షిండే రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రటించారు. ప్రస్తుతం ఆయన వయసు 82 ఏళ్లు అయితే, రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటికీ పార్టీకి అవసరమైనప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ మేరకు నేషనల్ ఛానెల్‌తో షిండే మాట్లాడుతూ .. నేను రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటీ పార్టీకి అవసరమైనప్పుడల్లా అందుబాటులోనే ఉంటాను. రెండేళ్ల క్రితమే ఈనిర్ణయం తీసుకున్నాను. ఇక రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సోలాపూర్ నియోజకవర్గం నుంచి తన కూతురు ప్రణితి షిండే పోటీ చేయాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎనేను సోలాపూర్ నుంచి పోటీ చేసేవాడవినని.. ఇప్పుడు ఆస్థానం నుంచి నా కూతురు ప్రణితి షిండేపోటీ చేయాలనేది నా కోరిక.



ఇదే విషయాన్ని పార్టీ దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే,చివర్లో ఎవరు పోటీ చేయలనేది ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫలా స్థానం నుంచి పోటీ చేయాలన్న తమ కోరికను వ్యక్తం చేస్తున్నాన్ను. అనిచెప్పుకొచ్చారు. కాగా షిండేకూతురు 42 ఏళ్ల ప్రణతికి షిండే ప్రస్తుతం రాజకీయాల్లో ఉంది. ఆమె ఇప్పటికే సోలాపూర్‌సిటీ నుండి సిటీ సెంట్రల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడుసార్లు శాసనసభ్యురాలుగా ఎన్నికయ్యారు.

# కేంద్ర సర్కారు కేవలం ఆ ఇద్దరు వ్యాపారవేత్తలను అభివృద్ధి చేస్తుంది: ప్రియాంకాగాంధీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** కేంద్ర ప్రభుత్వం కేవలం ఇద్దరు వ్యాపారులను అభివృద్ధి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఎద్దేవా చేశారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ సర్కారు వాళ్లకే ధార దత్తం చేస్తుందోని ఆమె విమర్శించారు. దేశంలో బడా వ్యాపారులైన గౌతమ్ ఆదానీ, ముకేశ్ అంబానీల పేర్లను నేరుగా ప్రస్తావించకుండా వాళ్లను ఉద్దేశించి ప్రియంకాగాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. కానీ, ఈ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ఆ ఇద్దరు బడా వ్యాపారుల గాని, కేంద్ర సర్కారు గానీ నిరుద్యోగుల కోసం ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడం లేదని ప్రియాంక గాంధీ ఆరోపించారు. వాళ్లకో లక్ష్యం, ప్రణాళిక అనేవి బొత్తిగా లేకుండా పోయాయని ఆమె విమర్శించారు. మోడీ ముల్లె ఖాళీగా ఉన్నదని, కానీ ఆయన మాత్రం అనుచిత హామీలతో ఊదరగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడారని, కానీ అది పదేళ్ల తర్వాత అమలవుతుందని ప్రియాంక గాంధీ తెలిపారు.ఆయన కుల గణన ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టు గురించి హామీ ఇచ్చిన కేంద్రం.. ఇప్పటి వరకుఆ ప్రాజెక్టు కోసం చేసేందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను తుంగలోతొక్కుతోందని , కానీ , కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని చెప్పారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# నరసాపురం ఆర్డీవోగా అచ్యుత అంబరీష్...



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిగా డాక్టర్ ఎం అచ్యుత అంబరీష్ బుధవారం ఉదయం జాయిన్ అయ్యారు. ఈయన స్వస్థలం విశాఖపట్నం.కాకినాడ రంగ రాయ మెడికల్ కాలేజీలో 2015 సంవత్సరం ఎం బి బి ఎస్ పూర్తి చేశారు. అనంతరం పాడేరు లో ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ గా పని చేశారు.ఈయన 2022 సంవత్సరం గ్రూపు 1, బ్యాచ్ సెలెక్ట్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా లో ప్రొఫెషనరీ డిప్యూటీ కలెక్టరు గా ట్రైనింగు పూర్తిచేసుకుని నరసాపురం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు

# ఉభయగోదావరిలో వైయస్సార్ తొలి బస్సు యాత్ర

- విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి
- సాధికారిత బస్సు యాత్ర ను జయప్రదం చేయండి
- ఈ నెల 27నుంచి నియోజకవర్గం నుంచి యాత్ర ప్రారంభం
- యాత్రలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

ప్రభాతవార్త నరసాపురం : శీతాకాలం రాకపోయినా ఎన్నికల వేడి మాత్రం అందుకుంది. తెలుగుదేశం వైసిపి బస్సు యాత్రలు కు పచ్చ జెండా ఊపాయి. గోదావరి జిల్లాల్లో వైయస్సార్ పార్టీ తలపెట్టిన బస్సు యాత్రకు మొదటిసారి నరసాపురం నుండి ప్రారంభిస్తున్నారు. ఇం దుకు ప్రసాదరాజు నడుం బిగించారు. కార్యకర్తలను కేడర్ను కార్యోన్ముఖులు చేశారు వాడవాడలా సమావేశాలు పెట్టి బస్సు యాత్ర దిగ్విజయం కావాలని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్త పర్యటన లో భాగంగా ఈ నెల 27న నర్సాపురం నియోజకవర్గం లో జరగనుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. యాత్ర కార్యక్రమం గురించి స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులతో కలసి ఆయన విలేకరులకు వివరించారు. పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ ఆదేశాలు మేరకు నలుగున్నరేళ్ళ ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టినట్లు తెలిపారు. వై ఎస్ జగన్ మళ్ళీ ఎందుకు ముఖ్య మంత్రి కావాలి అనే దానిపై కూడా ప్రజలకు తెలియ జేయనున్నట్లు చెప్పారు. సి ఎమ్ జగన్ పార్టీ ప్రతినిధులతో సమావేశమై ఆరు నెలల కార్యాచరణను ప్రకటించి దిశా నిర్దేశం చేశారన్నారు. బస్సు యాత్రలో పార్టీ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు హాజరై బస్సు యాత్ర యొక్క ప్రాధన్యత వివరించానున్నట్లు తెలిపారు. నర్సాపురం నియోజకవర్గం లో జరిగిన ప్రగతి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, సామజిక న్యాయం వంటి అంశాలను ప్రజలకు బస్సు యాత్ర ద్వారా వివరించనున్నట్లు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలో బస్సు యాత్ర నర్సాపురం నుంచే ప్రారంభం అవుతుందన్నారు. సామజికంగా అన్ని వర్గాలకు కల్పించిన ప్రాధాన్యత గురించి ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారం, ప్రజలకు ఈ ప్రభుత్వం ద్వారా ఏమి లభించిందనే దానిపై యాత్ర ద్వారా తెలియజేయనున్నా మ్మన్నారు. అలాగే నవంబర్ 1 నుంచి రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే దానిపై నియోజకవర్గం లోని గడప గడపకు తెలియ జేసే కార్యక్రమంను చేపట్టామని ప్రసాదరాజు తెలిపారు.పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.యాత్ర ఇలా....ఉభయ గోదావరి జిల్లాల్లో నర్సాపురం నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న సామజిక బస్సు యాత్ర ఈ నెల 27న ఇలా సాగనుంది. మొగల్తూరు లోని కల్యాణ మండపం వద్ద మధ్యాహ్నం 3గంటలకు యాత్ర ప్రారంభం కానుంది. అక్కడ నుంచి రామన్నపాలెం, ఎల్ బి చర్ల, లక్ష్మనేశ్వరం గ్రామాల మీదుగా



నర్సాపురం పట్టణం లోకి యాత్ర చేరుకుంటుంది. నర్సాపురం మెయిన్ రోడ్డు లో సాయంత్రం 5గంటలకు సభ జరుగుతుంది.

**యాత్రలో మంత్రులు, పార్టీ ప్రతినిధులు.**

బస్సు యాత్రలో పార్టీ ప్రతినిధులతో బాటు రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సిదిరి అప్పలరాజు, తానేటి వనిత, కార్మూరి నాగేశ్వర రావు, కొట్టు సత్య నారాయణ, పేర్ని నాని, పినిపే విశ్వరూప్ లతో బాటు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, పార్టీ రిజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి తదితరులు పాల్గొనున్నారు. ఈ సమావేశం లో పార్టీ పట్టణ అధ్యక్షులు భూసారపు జయప్రకాశ్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, పార్టీ నాయకులు పప్పుల రామారావు, చాగంటి సత్యనారాయణ, కావలి నాని బర్రె శంకర్, మైలాబత్తుల శ్రీను, కాకిలేటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



పోలవరం, ప్రభాత వార్త 25: లోయర్ అప్పర్, కాపర్ డ్యాం ల మధ్య నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరపడానికి అవరోధంగా ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. బుధవారం రాష్ట్రజల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పోలవరం ప్రాజెక్టు పనులను ప్రాజెక్ట్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య ఉన్న సి ఫేజు నీటిని మళ్లించేందుకు నిర్మాణం చేస్తున్న కాలువ పనులను మంత్రి పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ ఎగువ దిగువ కాపర్ డ్యామ్ ల మధ్య ఉన్న సిపిఎస్ నీటిని మళ్లించేందుకు నిర్మాణం చేస్తున్న కాలువ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు.దెబ్బతిన్న డయాఫ్రామ్ వాల్ కి సమాంతరంగాగ రిపేరు చేయడమా, కొత్తది నిర్మించడమా అనే దానిమీద కేంద్ర జల శక్తి నిర్ణయం తీసుకోవలసి ఉన్నదని, వారి నిర్ణయం అనంతరం పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. దిగువ, ఎగువ కాపర్ డ్యామ్ ల మధ్య ఏరియాలో డి వాటర్ వర్క్స్ జరుగుతున్నాయని వాటర్ వర్క్స్ అనంతరం వైబ్రో కంపాక్ట్ కాంపౌండ్ మొదలవుతాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో 41.15 కాంటూరు వరకు వేసిన అంచనాలకు నేటికీ ఖర్చు పెరిగిందని తెలిపారు. దీని ప్రకారం 31,625, కోట్ల రూపాయలు సిడబ్ల్యుసి రివైజ్డ్ కాస్ట్ కి కమిటీకి బిల్లును పంపడం జరిగిందని తెలిపారు. ఈ బిల్లును క్యాబినెట్లో అంగీకరించిన తర్వాత రియంబర్స్మెంట్ నగదు వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఈ బిల్లు క్యాబినెట్లో పెండింగ్లో ఉందని తెలిపారు. దీన్నిబట్టి 45.72 కోట్లుకు కాటూరు వరకు మరో పదహారు వేల కోట్లు ఖర్చు పెట్టాలని చెప్పారు. 41.15 వరకు పూర్తయ్యాక మిగిలిన వాటి గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని నిమిత్తం కేంద్రం నుండి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక పర్యాయములు ప్రధానమంత్రిని కలిసి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు . ఈ కార్యక్రమం అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర జన వనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, ఎస్ ఈ సుధాకర్ బాబు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఎస్ ఈ శ్యామ ప్రసాద్, ఈఈ ఏసుబాబు, తదితర విభాగాల ఇంజనీర్లు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సింగిల్ బెడ్ ఆసుపత్రులు

నరసాపురం రూరల్. ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం వంటిదని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం లో సారవ గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనబరుస్తున్నారు అని అన్నారు. గ్రామాల్లో వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనములు నిర్మించుకొని సింగిల్ బెడ్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకున్నామన్నారు . చిన్నచిన్న అనారోగ్య సమస్యలకును ఇక్కడే వైద్య సదుపాయములు పొందే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య విషయంలో సామాన్యుడు ఆందోళన పడకుండా 3 వేల 2 వందల రోగములను ఆరోగ్యశ్రీలో చేర్చి ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్య సదుపాయం పొందేలా ప్రభుత్వమే ఖర్చులను బరాయిస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రివెంటివ్ కేర్లో ఇదొక నూతన అధ్యాయం అని ఆయన అన్నారు . ఈ స్థాయిలో రాష్ట్రంలో, దేశంలో



ఇప్పటివరకు ఎవ్వరూ, ఎప్పుడూ, ఎక్కడా ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు అని అన్నారు. పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతులుగా ఉండాలని గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారని ఆయన అన్నారు. సాహసోపేతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అనంతరం సారవ గ్రామంలో రూ:15 లక్షలు తో నిర్మించిన బి. సి కమ్యూనిటీ హాల్ రాజులంక గ్రామాలలో రూ26 లక్షలతో నిర్మించిన :దర్భరేవు ఛానల్ పై ఫుట్పాత్ బ్రిడ్జి, సిసి రహదారులను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచలు కైలా లావణ్య సతీష్, సీతారామరాజు,ఎంపీటీసీ కడలి లక్ష్మి దుర్గ,ఎంపీడీవో ఎన్ శివ ప్రసాద్ యాదవ్, ప్రజాప్రతినిధులు కడలి రాంబాబు, మల్లుల ముత్యాలు, కంకటాల పెద్దిరాజు, తిరుమణి నాగరాజు, గొట్టుముక్కల సూరిబాబు, కడలి అబద్ధం, అయినంపూడి బాపిరాజు, ముదునూరి మారిరాజు, సీతారామరాజు మహిళా భక్తుల శ్రీను తిరుమల రాజు కైలా సతీష్ పాల్గొన్నారు

# వైభవంగా అమ్మవారి నిమజ్జనోత్సములు.



ఆగిరిపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త. :స్థానిక వేద శాస్త్ర పాఠశాలలు శరన్నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించి బుధవారం అమ్మవారి గ్రామోత్సవము వేద పండితులవేద పఠనం సన్నాయి వాయిద్యములు, వాయిద్యములతో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సూరి శర్మ, వేద అధ్యాపకులు, విద్యార్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక సగరపేటలో శరన్నవరాత్రులు ముగించుకున్న అమ్మవారు మేళ తాళాలతో విద్యుత్ దీపాలంకరణలతో గ్రామ ఉత్సవము కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు : ఎస్పి ప్రశాంతి

## -జిల్లాలో నేరాల నిరోధానికి పటిష్ట కార్యాచరణ అమలు

ప్రభాతవార్త–ఏలూరు :తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టంగా నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి అధికారుల ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఆదేశాలను పాటిస్తూ అందుకు అనుకూలంగా సరిహద్దు రాష్ట్రాల చెక్పోస్టుల్లో నిరంతరం వాహనాలను తనిఖీ చేయలేని అన్నారు. అదేవిధంగా జిల్లాలో నేరాలు నిరోధానికి పటిష్టవంతంగా కార్యాచరణ చేయాలని ఆదేశించారు. బాధితులతో మాట్లాడేటప్పుడు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, దర్యాప్తు అంశాలలో అలసత్వం లేదా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం హోదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా, విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లాలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన బాలికల విషయాల్లో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆచూకీ



తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణ కోసం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్లు వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రేవ్ కేసుల్లో చర్యలుండాలి కేసులు వీగిపోకుండా తప్పనిసరిగా ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడి బాధితులకు న్యాయం జరగాలంటే, నేరం జరిగిన తర్వాత సంఘటన స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, స్పీడ్ కోర్ట్ ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెంచి రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలిగే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్పందన పిటీషన్ లపై త్వరితగతిన విచారణ చేసి నిర్ధేశిత గడువులోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ఇతర ప్రభుత్వ



విభాగాలతో సమన్వయం చేసుకొని పనిచేయడం వల్ల చాలా వరకు ప్రజా సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, కోడి వ్యర్థాలు అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించిన నాటు సారాయి, ఖైని, గుట్కా అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, ఎస్ఐబి అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, ఎస్ఐబి డిఎస్పీ రమేష్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎంవియస్.మల్లేశ్వర రావు, ఏలూరు డీఎస్పీ శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ కె.ప్రభాకర రావు, నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, ఎస్సి, ఎస్టీ డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ఏలూరు టౌన్ సిఐలు రాజశేఖర్, చంద్రశేఖర్, శివాజీ, సిసియస్ సిఐ మురళీకృష్ణ, భీమడోలు, కైకలూరు రూరల్, పోలవరం, కుక్కునూరు, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, నూజివీడు సిఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

## గల్లంతైన మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి కారుమూరి

అత్తిలి – అక్టోబర్ 25( ప్రభాత వార్త ): ఇటీవల తాళ్ళరేవు మండలం గోపులంక గోదావరిలో గల్లంతయి మృతి చెందిన యువకుల కుటుంబాలను, పేరుపాలెం బీచ్ లో గల్లంతయి మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు రూ 5 వేలు చొప్పున అందచేశారు. ఘటనను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితుల కుటుంబ సభ్యులకు తగిన సాయం అందజేస్తామని మంత్రి చెప్పారు.



# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, ద్వారకాతిరుమల మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ అయిన కార్యకర్త, సహాయకురాలి పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు సీడీపీవో పి.బ్యూలా ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 1వ తేది సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జంగారెడ్డిగూడెం మండలం జంగారెడ్డిగూడెం (ఎస్టీ), సుబ్బంపేట–2 (బీసీ బీ) కార్యకర్త పోస్టులు, జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరం (ఓపెన్0, జంగారెడ్డిగూడెం–2 (24వ వార్డు), వీరన్నగూడెం ఓపెన్ (హియరింగ్, హ్యాండీకాప్డ్), జంగారెడ్డిగూడెం–9 ఎస్టీ, తిరుమలాపురం–2 (ఓపెన్), పట్టెన్నపాలెం–1 (ఓపెన్ పీహెచ్), కామవరపుకోట మండలంలోని కొండగూడెం–1 ఎస్సీ, ద్వారకాతిరుమల మండలంలోని తిరుమలంపాలెం–1 (బీసీ ఏ) కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. జంగారెడ్డిగూడెం పీవో 9948277865, 7386209939, 9848763702తో గాని, కార్యాలయ అడ్రస్ పిడబ్ల్యుడి కాలనీ, కోర్టు దగ్గర, కూల్ డ్రింక్ షాపు వద్ద గల కార్యాలయంలోనూ వివరాలకు సంప్రదించాలని పీవో బ్యూలా తెలిపారు.

## శ్రీ షిరిడి సాయి బాబా ఆలయం వద్ద కుంకుమ పూజ



చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 24 :దసరా పండగ ఉత్సవాల సందర్భంగా చింతలపూడి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద రాత్రి2000 మంది మహిళలతో కుంకుమ పూజ నిర్వహించారు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థి వెంకటేష్ ఎంపిక



భీమవరం అక్టోబర్ 25: ఈ నెల రెండవ వారంలో కాకినాడలో జరిగిన అండర్ 23 రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఎస్ ఆర్ కే ఆర్ లో ఈసీఈ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం వెంకటేష్ ఫాయిల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇతను రాష్ట్రం తరపున పంజాబ్ రాష్ట్రంలో డిసెంబర్ నెలలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎం సుభాష్ చంద్రకుమార్ మూడో సంవత్సరం ఈసీఈ విద్యార్థి ఫాయిల్ విభాగంలో టీం ఈవెంట్లో గోల్డ్ మెడల్ సాధించారు. మూడో సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థి లీలా కృష్ణ సబ్రి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు, అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఏవి సుబ్బరాజు, భీమవరం డిఎస్పి శ్రీనాథ్, భీమవరం టూ టౌన్ సిఐ శ్రీనివాస్ లు విద్యార్థులను కోచ్ కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజును అభినందించారు ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని రకాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడాకారులు గా ఎదిగారని అభినందించారు.

## వ్యవసాయ కూలీల పేదల కుటుంబాలకు పదివేల రూపాయలు కరువు భత్యం అందించాలి




లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 25... వ్యవసాయ కూలీలు పేదల కుటుంబాలకు నెలకు పదివేల రూపాయల కరువు పెన్షన్ తో పాటు నెలనెలా 35 కేజీల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇస్తరాకులు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు చింతలపూడి మండలం మల్లాయగూడెం రేచర్ల గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనావృష్టి కారణంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని ముఖ్యంగా రాయలసీమతో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత దారుణంగా కరువులు చాయలు ఏర్పడ్డాయని కరువు నుండి పేదలను వ్యవసాయ కూలీలను రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ప్రధానంగా వ్యవసాయ పనులు లేక గ్రామాలు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వ్యవసాయ కూలీలకు రైతులకు ఉపాధి చూపి చాకలి తీర్చవలసిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు పరిస్థితులు నివారించడానికి మీనా వేషాలు లెక్కబెడుతున్నాయని తక్షణమే కరువు పరిస్థితులను అంచనా వేసి కరువు మండలాలు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు నుంచి 29వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వడం తర్వాత ఆందోళనలకు పిలుపు ఇవ్వడం జరిగిందని దాన్లో భాగంగా ఈరోజు మల్లాయగూడెం రేచర్ల గ్రామాల్లో సచివాలయాల్లో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తక్షణం ప్రభుత్వ స్పందించి వ్యవసాయ కూలీలు పేద కుటుంబాలకు నెలకు పదివేల రూపాయల కరువు పెన్షన్ తో పాటు నెల 35 కేజీల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు ఇవ్వాలని పేదల ఇళ్ళకు వస్తున్నా కరెంట్ బిల్లులను బకాయిలను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని కనీస వేతనం 600 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రేచర్ల సచివాలయంలో వినతి పత్రం ఇచ్చిన వారిలో పోలా దాసు చెంచయ్య మల్లాయగూడెం సచివాలయంలో ఎస్ కే జానీ తక్కిలపాటి ప్రసాద్ తదితరులు ఉన్నార%శీ

## నేడు 200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వంపై సన్నాహక సమావేశం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని వైసీపీ కార్యాలయంలో ఈ నెల 26వ తేదిన ఉదయం 10 గంటలకు 200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామని పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెలఅచ్యుతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి భర్త బత్తిన చిన్న పుట్టిన రోజు సందర్భంగా బుధవారం



మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజననేయులు (అంజి) ఇంటి వద్ద కేక్ కట్ చేసి, వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు మానవత రమణమూర్తి, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, సంకు సురేష్, వైసీపీ నాయకులు చిప్పాడ వెంకన్న, కంచర్ల విష్ణు, నేత్రు గణేష్, దిర్శిపాము రాజేష్, యు.నాగేశ్వరరావు, మల్లవరపు నాగపోశి, శ్రీను, అమీర్, కబీర్, అబ్బాస్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విజయానికి కృషి చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న మరెన్నో పదవులు పొందాలని, పార్టీకి సేవలందిస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. బుధవారం స్థానిక చంద్రశేఖర మినీ ఫంక్షన& హాలులో వైసీపీ నాయకుడు బత్తిన చిన్న జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బత్తిన చిన్నాతో ఎమ్మెల్యే ఎలీజా కేక్ కట్ చేయించారు. బత్తిన చిన్న – నాగలక్ష్మి దంపతులను పలువురు వైసీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, పలు ప్రజాసంఘాలు, సర్పంచ్‌లు, మీడియా ప్రతినిధులు, మెప్మా మహిళా సంఘాల వారు తదితరులు ఘనంగా సన్మానించారు. బత్తిన చిన్నాకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, ఉభయగోదావరి జజిల్లాల బూత్ కమిటీల కన్వీనర్ బీవీఆర్.చౌదరి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, సీనియర్ వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ పదమటి గిరిబాబు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, చింతా అనిల్‌కుమార్ గౌడ్, బిలాల్ మసీదు కమిటి అధ్యక్షుడు షేక్ జిలానీ, వైసీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ కఠారి సీతారాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, చిప్పాడ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్, సొసైటీల ప్రెసిడెంట్లు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బత్తిన చిన్న మాట్లాడుతూ వైసీపీ పార్టీ అభివృద్ధికి, విజయానికి పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## పదవ తరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కారం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పదవ తరగతి ఫలితాల్లో 2022, 2023వ సంవత్సరాల్లో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థులను జంగారెడ్డిగూడెం ప్రతిభ స్కూలు యాజమాన్యం బుధవారం నగదు బహుమతులతో సత్కరించింది. 2021–22వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎంవీఎస్ పవన్ 592 మార్కులతో స్కూలు టాపర్‌గా నిలిచారు. 2022–23వ సంవత్సరం పరీక్షల్లో శ్రీకాంత్ 594 మార్కులతో డివిజన్‌లో ప్రథముడిగా నిలిచారు. ఈ అభినందన సభలో వీరిరువురిని ఘణంగా సత్కరించారు. శ్రీకాంత్‌కు రూ.30వేలు, పవన్‌కు రూ.15వేలు చెక్కులను డైరెక్టర్లు కాసర సత్యనారాయణరెడ్డి, సుభాష్‌రెడ్డిలు అందజేశారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులను యాజమాన్యం సత్కరించింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరిరువురికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాసర సరోజారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సింధూషారెడ్డి పాల్గొన్నారు. మరెన్నో విజయాలకు ప్రతిభ చిరునామా కావాలని అందరూ ఆకాంక్షించారు.

## జంగారెడ్డిగూడెంలో రక్తదాన శిబిరం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో బుధవారం వైసీపీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని అభిమానులు నిర్వహించారు. తొలుత శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్‌లు ప్రారంభించారు. శిబిరాన్ని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సందర్శించి, రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, పిపిఎన్.చంద్రరావు, బత్తిన చిన్న, వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, పాములపర్తి శ్రీనివాసరావు, కఠారి సీతారాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవమ్మ సంబరాల్లో జనసేన ధర్మరాజు

నిడమర్రు, అక్టోబరు 25, ప్రభాతవార్త : భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో వేంచేసియున్న దేవమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలకు కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట చిట్టూరి పార్వతి, పాశం సురేంద్ర, వెజ్జు శేషారత్నం, పంజా రామలక్ష్మి, తోట ధనలక్ష్మి, చినిమిల్లి దుర్గ, కోటిపల్లి వెంకటపద్మ, వెజ్జు పావని, వెజ్జు రాంబాబు, బొర్రా నాగరాజు, పంతుల గంగాధరరావు, నేలప్రోలు శ్రీను, కర్రి త్రిమూర్తులు, గ్రామ జనసైనికులు ఉన్నారు.

## నేడు నిడమర్రులో జనంలోకి జనసేన కార్యక్రమం

నిడమర్రు, అక్టోబరు 25, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రులో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించనున్నట్టు జనసేన ఉంగుటూరు నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నిడమర్రు బాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. జనసైనికులు, వీరమహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి




ఆచంట, అక్టోబర్–25, ప్రభాతవార్త: ఆచంట మండలం కరుగిరుమిల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ మతి అల్లం పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచంట మండల ఎంపీపీ శ్రీమతి దిగమర్తి సూర్య కుమారి, ఏఎంసి చైర్మన్ చిల్లే లావణ్య, కందరవల్లి గ్రామ సర్పంచ్ బోడపాటి బుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల ఎంతోమంది వెనుకబడిన మధ్య తరగతి కుటుంబాలకు వెలుగు నింపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఇరు పార్టీలు వారు హాజరయ్యి విజయవంతం చేశారు.

## భీమవరం టిడిపి బి.సి నాయకుల సాగరదీక్ష



భీమవరం అక్టోబర్ 25 ప్రభాతవార్త :టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ బీసీ నాయకుల ఆధ్వర్యంలో అంతర్వేది వద్ద సాగరదీక్ష మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లు రవీంద్ర పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆదేశాలనుశారం ఈరోజు అంతర్వేది పుణ్యక్షేత్రంలో సాగరదీక్ష మరియు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక హొమం నిర్వహించి చంద్రబాబు గోత్రనామాలతో చంద్రబాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లబోయిన సుబ్బారావు బి.సి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బొక్క సూరిబాబు, జంపన ధనరాజ్,పంతం వెంకటసతీష్ జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్ జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షుడు కౌరు భాస్కరరావు క్లస్టర్ ఇంచార్జ్ పామర్తి వెంకటరామయ్య పాల శ్రీరామదాసు నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పడమట సోమేశ్వరరావు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు కార్యదర్శి నేదునూరి గంగాధర్ తిలక్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ వెంకటేశ్వరరావు టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లబోయిన కిరణ్ కుమార్ బి.సి నాయకులు విజ్జూరోతు రాఘవులు త్రిమూర్తులు బొక్క శ్రీనివాస్ ములుగుర్తి లక్ష్మీనాగప్రకాష్ పాల వెంకటరామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో ఇనుగంటి రఘుబాబు చేరిక



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం వైసీపీ కార్యాలయంలో బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సమక్షంలో లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన ఇనుగంటి సీతారామస్వామి (రఘుబాబు), వారి కుమారులు, 50మంది కార్యకర్తలతో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే ఎలీజా వారికి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలలో సృజనత్మాకతను వెలికితేసే కళావేదిక కావాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం అక్టోబర్ 25 ప్రభాతవార్త పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు, సంస్కృతిని తెలియజెప్పేందుకు వివిధ కళారూపాలలో శిక్షణ అందించే దిశగా ఒక కళా వేదికను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.బుదవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు యువజన సమైక్య సంస్థ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కళాకారులు, సంస్థల నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు స్కూల్ కు వెళ్ళేముందు, వచ్చిన తర్వాత ఏదో ఒక సమయంలో ఉదయం, సాయంత్రం రెండు గంటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు లో భాగస్వామ్యం చేసినట్లయితే మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించిన వారు అవుతామని ఆమె అన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో పిల్లలు సాంకేతిక పరికరాలకు ఎక్కువగా ఆకర్షితులై సాంస్కృతిక కళలను తెలుసుకోవడం లేదని, ముందు తరాలకు ప్రాంతీయ సంస్కృతిక కళలు సాంప్రదాయాలు అలవాటు చేయాలని ఆమె అన్నారు. అందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆసక్తి కనబరిచిన పిల్లలకు వారికి ప్రయోజనం చేకూరేలా సాంస్కృతిక కళలు, నాట్యం, సంగీతం, కరాటే, కర్ర సాము, కబాడీ, యోగ, హస్తకళలు, తదితర కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని ఆమె అన్నారు. ఇందుకోసం తొలుత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని ఆసక్తి కలిగిన కళలలో నైపుణ్యం పొందుతారని ఆమె అన్నారు. ముందుగా అనువైన భవనంను ఏర్పాటు చేయాలని భీమవరం మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం పై పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. జిల్లా సమాచార శాఖ అధికారి ఈ కమిటీ కు కన్వీనర్ గా వ్యవహరిస్తారని, వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా తొలుత భీమవరం మున్సిపాలిటీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అనంతరం జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఏర్పాటు చేయనున్న కళా వేదికకు "భీమవరం సాంస్కృతిక కళావేదిక" గా నామకరణం చేయడానికి నిర్ణయించడం అయినది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సేవ సంస్థలు కళాకారులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## వాసవి మాతకు పూలంగి సేవ నేడు వెండి రథోత్సవం

తాడేపల్లిగూడెం,అక్టోబర్25,ప్రభాతవార్త : స్థానిక ఏలూరు రోడ్డులో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో బుధవారం వాసవి మాతకు అభిషేకాలు, పూలంగి సేవ నిర్వహించారు. ఉదయం 109 మంది సుహాసినిలచే 108 రజత కలశములతో సమస్త పుణ్య నదుల ఉథకములతో గోక్షీర పంచామృత ఫలరస సుగంధ ద్రవ్యములతో వేగఘోషల నడుమ శోభాయాత్రగా ఆలయ ప్రదక్షణ చేసి అమ్మ వారికి శాంతిగా జనావళి క్షేమం కోసం ఉదకశాంతి మంత్రాలతో మహా సంప్రోక్షణ స్నపన అష్టోత్తర కలశాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూల మంత్రాలతో అష్టోత్తర శతకమల రుద్ర నవగ్రహ నక్షత్ర ఆయుష్య హొమాలు, జపాదులు, మహా పూర్ణాహుతి అవబృందం, దీక్షా కంకణ విమోచన కళాసోద్వాసన, దశ శాంతి పారాయణ, అమ్మ వారి నిజరూప సందర్శనం, అన్న ప్రసాద వినియోగం, యజ్ఞ యాగ హొమ బస్మాదరణ కార్యక్రమాలు నిర్వహించారు. గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. సాయంత్రం 7 గంటలకు వేద పండితులచే ఇష్టాగోష్ఠి, వందన సమర్పణ, పండిత వేదాశీర్వచనాలు, పండిత సత్కారం నిర్వహించారు.

**నేడు వెండి రథోత్సవం**

వాసవి మాత వెండి రథోత్సవం ఈ నెల 26వ తేదీ గురువారం జరగనుంది. వెండి రథంపై వాసవి మాతను పట్టణంలో ఊరేగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల 45 నిముషాలకు వాసవి మాత వెండి రథోత్సవం ప్రారంభమవుతుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఈ వెండి రథోత్సవాన్ని ప్రారంభిస్తారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్ : ఆరిమిల్లి .



అత్తిలి – అక్టోబర్ 25( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తణుకు పట్టణంలో కోర్టు ఎదుట తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఈరోజు ఆయన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా చంద్రన్నకు తోడుగా నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కేవలం కక్షపూరిత రాజకీయాలతో చంద్రబాబును అరెస్టు చేసిహో జైల్లో పెట్టి నిర్బంధించిహో తెలుగు ప్రజల అందరి గుండెల్లో కూడా గునపం దింపినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.హొ అనంతరం దీక్ష విరమణ కార్యక్రమం లో పాల్గొన్న పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా కేసుల్లో బలం లేకుండా ఎటువంటి అవినీతి జరగకుండా ఆయనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం పట్ల ప్రజలందరూ కూడా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. అనంతరం రాధాకృష్ణ చేత దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మటి వెంకట సుధాకర్, కలగర వెంకటకృష్ణ, అనాల ఆదినారాయణ, పీతని మోహన్, ఒమ్మి రాంబాబు, వేంద్ర నాగరాజు, బొంతు శ్రీనివాస్, కుప్పలా ఇందిరదేవి, తామరపు రమణమ్మ, దూలం చిట్టిపాప, గుమ్మళ్ళ హనుమంతరావు, బసవా రామకృష్ణ, నందూరి అంజు, దాసంబాబ్జి, పోలిశెట్టి చంటి, విశ్వనాధం కృష్ణ వేణి,తాత పూడి మారుతీరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రభవిష్యత్తును కాపాడుకోవాలి: ఎమ్మెల్యే మంతెన రామరాజు



కాళ్ల అక్టోబర్ 25, (ప్రభాతవార్త) : రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఆనందపురం, మేకలదిబ్బ, కాలువగట్టులో ఇంటింటికి రాంబాబు, భవిష్యత్తు గ్యారెంటీ, బాబుతోనేను కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ రాజకీయ కక్ష తో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించారన్నారు. చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి ఇంతవరకు బెయిల్ మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిననాటినుండి ప్రజలంతా ఆందోళనతో ఉన్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాసరావు, ముదునూరి సాయిరాజు, ఉద్దరాజు శ్రీనివాసరాజు, బర్రె సీతారామస్వామి, అల్లూరి దొరయ్య చౌదరి, మంతెన రామరాజు, పుప్పాల బుజ్జి , దాసరి రాజు, కొరశిక నాగేశ్వరరావు, గుడాల శివన్నారాయణ, సుబ్బరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొమ్మల వీధిలో అన్నసమారాధన

అత్తిలి – అక్టోబర్ 25( ప్రభాత వార్త ):తణుకు బొమ్మల వీది నందు కొండాలమ్మ దీక్ష పీఠం నందు శరన్నవరాత్రి సందర్భంగా అమ్మ వారి ని భవానీ లు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వావిలాల వెంకట రమేష్ సరళా దేవి దంపతుల ఆర్థిక సహాయం తో మహిళలతో కోలాటం నిర్వహించారు .భవానీ లు భక్తుల విరాళాలతో అన్నసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సత్తిరెడ్డి దంపతులు , కొమ్మని శ్రీ నివాస్, మాళ్ళవంశీ ,వెంపరాల దిలీప్, దానయ్య, చింటూ,కొమ్మిన రమాదేవి,గణివర సాయి సుధాకర్ తదితర భవానీ ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా జరిపారు.

## మాజీ ఎమ్మెల్యే నిరసన దీక్ష




అత్తిలి – అక్టోబర్ 25( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నారు. చంద్ర బాబు కి మద్దతుగా తణుకు పట్టణంలో కోర్ట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. టీడీపీ నాయకులు దొమ్మేటి సుధాకర్ బసవా రామకృష్ణ , ఆనాల ఆదినారాయణ కలగర వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి - శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప అప్పారావు.



ఆగిరిపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త. మండలంలో ఆగిరిపల్లి కనిసానపల్లిలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నూజివీడు శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప అప్పారావు ప్రారంభించారు. స్థానిక కుంబిని వాగు సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ప్రారంభించారు. మండల పరిధిలోని కనసనపల్లి లో కోపరేటివ్ బ్యాంకు భవన నిర్మాణానికి శంకుస్థాపన, జగనన్న కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను, జగనన్న కాలనీలో నిర్మాణం పూర్తయిన గృహాలను సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉదయభాస్కర్ ఎండిఓ శంకర్రావు ఎంపీపీ గొల్ల అనూష ఇషాక్ జడ్పిటిసి వీరబాబు, మండల వైసీపీ అధ్యక్షులు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరురా బెల్ట్ షాపులు పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

చాట్రాయి, అక్టోబర్ 25 , ప్రభాతవార్త : మద్యనిషేధం చేస్తానని అధికారులకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు ఊరూరా బెల్ట్ షాపులు దర్శనం అవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో బెల్ట్ షాప్ పెట్టాలంటే భయపడిపోయేవారు. కానీ నేడు ప్రతి గ్రామంలో రెండు నుండి నాలుగు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. చాట్రాయి మండలానికి అధికారికంగా చాట్రాయి చనుబండ రెండు షాపులు ఉండగా అనధికారికంగా 40 పైగా బెల్ట్ షాపులు గ్రామాల్లో ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. దశలవారీగా మద్యనిషేధం చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి దశలవారీగా బెల్ట్ షాపులు పెంచుకుంటూ పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపులు కొనసాగుతున్న సంగతి ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికీ అమ్యామ్యాలు తీసుకుని పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని మామూలు తీసుకోవడం వల్లే గ్రామాల్లోకి రావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులను నిరోధింపజేయాలని పలువురు కోరుతున్నారు.

# రక్షిత మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించండి



చాట్రాయి, అక్టోబర్ 25, ప్రభాత వార్త : గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు సంబంధించిన ట్యాంకులు కనీసం మూడు మాసాలకు ఒక్కసారైనా శుభ్రం చేయించాల్సి ఉండగా గ్రామాల్లో ఆ పరిస్థితి లేకుండా పోయింది. రక్షిత మంచినీటి పథకాలు ట్యాంకుల ద్వారా ప్రజలకు మంచినీటిని అందించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ట్యాంకులు ఉన్నప్పటికీ శుభ్రం చేసే కార్యక్రమం మాత్రం జరగటం లేదని చెప్పాలి. ప్రతి మూడు మాసాలకు ఒకసారి క్లోరినేషన్ చేసి ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉండగా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో సరైన తాగునీరు అందించకపోవడం వల్ల ప్రజలు రోగాలు బారిన పడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులకు పైకి ఎక్కేందుకు కూడా నిచ్చెనలు లేవని పలువురు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో జ్వరాలు విపరీతంగా ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# నూజివీడు త్రివిధ విద్యార్థులకు భారత ప్రధాని నుంచి ప్రశంసా పత్రాలు

నూజివీడు, అక్టోబరు25 ప్రభాతవార్త: నూజివీడు కు చెందిన విద్యార్థులకు ప్రధానమంత్రి మోదీ నుంచి ప్రశంసా పత్రాలు అందాయి. పట్టణంలోని త్రివిధ పాఠశాల విద్యార్థులకు ఈ ఘనత దక్కింది. గత సంవత్సరం " పరీక్ష మీద చర్చ " అనే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో ఆన్లైన్ ద్వారా పాల్గొని వారి అమూల్యమైన సలహాలు ఇచ్చి ప్రతిభ కనపరిచినందుకు భారత ప్రధానమంత్రి నుండి ప్రశంసా పత్రాలు విజేతలైన విద్యార్థులకు అందాయి. త్రివిధ పాఠశాల ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం పదవ తరగతి విద్యార్థులు నేరెళ్ల నాద ప్రియ ,అక్కినేని లాస్యశ్రీ ,అవల రెడ్డి పవన్ కుమార్ , లకు ఈ ప్రశంస పత్రాలు అందినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు గొల్లపల్లి జడ్పీహెచ్ విద్యార్థులు



నూజివీడు, అక్టోబర్25 ప్రభాతవార్త: నూజివీడు మండలం గొల్లపల్లి లోని శ్రీ అన్నే రామకృష్ణయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు జూడో గేమ్ అండర్ 14 సంవత్సరాల విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. రాధికారాణి బుధవారం తెలిపారు. ఇటీవల విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన జూడో సెలక్షన్స్ 24 కేజీల విభాగంలో బచ్చు. శ్రావణి, 32 కేజీల విభాగంలో ఏ. రాజరాజేశ్వరి ఎంపికైనట్లు తెలిపారు . ఈ నెల 28, 29, 30 తేదీలలో అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో గేమ్ పోటీల్లో వీరు పాల్గొంటారు. స్టాండ్ బై గా మణికంఠ, దివ్యరాణి, కలపాల పవిత్ర ,పల్లవి ఎంపికైనారని వివరించారు. ఉపాధ్యాయులు లక్ష్మి, మల్లేశ్వరి, కృష్ణ వేణి, రంగారావు, సాకా రవి, మోహన్ రావు, విఠల్ బాబు, పుల్లారావు, తదితరులు. పాల్గొన్నారు. శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర ను క్రీడాకారులను వారు అభినందించారు.

# నేడు నూజివీడు నియోజవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశం




నూజివీడు, అక్టోబరు25 ప్రభాతవార్త: గురువారం మధ్యాహ్నం 3గంటల కు నూజివీడు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. స్థానిక జంక్షన్ రోడ్ లో గల వి కన్వెన్షన్ మందిరం లో నిర్వహిస్తున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై, నూజివీడు నియోజకవర్గం లోని వివిధ ప్రజా సమస్యలు పై టిడ్కో గృహాలు, చింతలపూడి ఎత్తిపోతల పథకం, రహదారుల అభివృద్ధి, గ్రామ పంచాయితీలకు నిధులు మళ్లింపు, విద్యుత్ చార్జీల పెంపు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కక్షపూరిత చర్యలు నేపథ్యంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, తమ నాయకురాలు నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం లో తీసుకోవల్సిన చర్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు, దీనికి కార్యకర్తలు, నాయకులు,తెలుగు మహిళలు తరలిరావాలని ఆయన కోరారు.

## పాముల పర్రు లో పునరావాసం కల్పించకుండా గృహాలను తొలగించడం సరికాదు.

## ఎమ్మెల్యే రామరాజు డిమాండ్..



ఉండి. అక్టోబర్24. ప్రభాతవార్త : మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో రహదారి పక్కన 40 సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్న గృహాలను ఎటువంటి పునరావాసం కల్పించకుండా తొలగించడం సరికాదని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు సిపిఐ నాయకులు కలిసేట్టి వెంకట్రావు అన్నారు. బుధవారం రెవెన్యూ, డ్రైనేజీ, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు పునరావసం కల్పించకుండా అధికారులు తమ ఇష్టారించిన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అవసరం ఉన్నచోట సైడ్ వాల్స్ కట్టకుండా అవసరం లేని చోట సైడ్ వాల్స్ కట్టారని పేర్కొన్నారు. ఇస్తా రీతిన కొలతలు కొలిచి మార్కు ఇచ్చి బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గ్రామంలో 18 అడుగులు సిసి రోడ్డు ఉంటే గ్రామం వెలుపల ఏడు మీటర్ల నర తీసుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎవరైనా డ్రైనేజీ వైపు సైడ్ వాల్స్ కడతారు గాని ఎక్కడా లేని విధంగా ఇల్లు తొలగించి ఇళ్ళ వైపు కట్టే కట్టే పరిస్థితిని ఇక్కడే చూస్తున్నానని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఏకపక్ష ద్వార నీతో ఇల్లు తొలగించాలని లక్ష్యంతో ఉన్నారని విమర్శించారు. అధికారులు ఏకపక్ష ధోరణితో వ్యవహరించటం తగదని హితవు పలికారు . మార్కింగ్ ఇవ్వడంలో కూడా అధికారుల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని విమర్శించారు. డ్రైనేజీ వైపు స్థలం ఉన్న తీసుకోకుండా ఇళ్ల తొలగించడం సరికాదని హితవు పలికారు. దౌర్జన్యంగా అధికారులు ఇల్లు తొలగిస్తే బాధిత కుటుంబాలకు తెలుగుదేశం, జనసేన, సిపిఐ, అండగా నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వం అధికారులు ఏకపక్ష ధరణితో ముందుకు సాగటం సిగ్గుచేటు అన్నారు. బాధిత కుటుంబాలతో రామరాజు, నాగరాజు, వెంకట్రావు ముచ్చటించి భరోసా ఇచ్చారు. మీకు మేమంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన ,సిపిఐ, నాయకులు తో పాటుగా తాసిల్దార్ ఏడిద శ్రీనివాస్, డ్రైనేజీ జై ఈ జయ ప్రకాష్, ఆర్ అండ్ బి జె ఈ, బాధిత కుటుంబాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన దశమి వేడుకలు



పెనుమంట్ర, అక్టోబర్-25, ప్రభాతవార్త: విజయదశమి పర్వదినంలో జయహో దుర్గా భవాని అంటూ అమ్మవారి నామస్మరణతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. దశమి పండుగ నేపథ్యంలో ఊరూవాడా సంబురాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయాలకు భక్తులు క్యూ కట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. చల్లని చూపుల తల్లి కరుణ కోసం పూజలు చేస్తూ అమ్మవారి పట్ల భక్తిని చాటుకున్నారు. ఇక భవాని దీక్షాదారులు దుర్గ నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉంటే మండలం లోని నత్తారామేశ్వరం గ్రామానికి చెందిన భవానీలు విజయ దశమి మహోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కొందరు భవానీ దీక్షా పరులు నోటికి శూలాలు గుచ్చుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకునే పలువురిని ఆకర్షించారు. మహిళలు విజయదశమి రోజున విజయాలు చేకూర్చాలని భక్తితో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్రి వెంకట నారాయరెడ్డి (వాసు) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను నడిపిన పోరాటయోధుడు వంక



అత్తిలి – అక్టోబర్ 25( ప్రభాత వార్త ):ప్రజా ఉద్యమాల కోసం కృషి చేస్తూ నిరంతరం పోరాటాల యోధుడు కామ్రేడ్ వంక సత్యనారాయణ అని ఆయన ఆశయాలను అనుసరించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. స్థానిక కామ్రేడ్ వంక సత్యనారాయణ సురాజ్య భవన్ నందు బుధవారం వంక సత్యనారాయణ ఐదవ వర్ధంతి సీపీఐ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షతన జరిగింది. ప్రజా సమస్యలను అసెంబ్లీలో తన కంఠంతో వినిపించిన మహనీయుడు వంక సత్యనారాయణ అని అన్నారు. నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కొరకు ముందు చూపుతో ఈ తరానికి కూడా బాటలు వేసిన మహనీయుడు వంక సత్యనారాయణ అని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి, వామపక్ష ఉద్యమ కార్యకర్తల తరుపున వ్యక్తిగతంగాను వంక సత్యనారాయణ సతీమణి నాగమణి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వంక సత్యనారాయణ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తణుకు పట్టణ పురపాలక సంఘ మాజీ చైర్మన్ వంక రాజకుమారి,సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోరల్ కమిటీ చైర్మన్ బండి వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు ,సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. బలరామ్, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు రైతు సంఘ నాయకులు వాకలపూడి వీర రాఘవులు,మునిబాబు, బూసి వినీత, డా,, వంక వసుందర, డా,, రమేష్,సంకు మనోరమ డా. వంక రామదాసు, అఖిల బారత విద్యార్ధి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి టి. అప్పలస్వామి,సీపీఐ పార్టీనాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు, బొద్దాని మురళీకృష్ణ, వంక కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ లో హీల్ కు బంగారు పతకం.

ఆగిరిపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త.:జాతీయ వాలీబాల్ పోటీలలో సీబీస్ ఇ క్లస్టర్ సెవెన్ అండర్ 19 సంవత్సరాల విభాగంలో ఇటీవల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హైదరాబాదు నందు నిర్వహించబడిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో మండలంలోని హీల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం పొందారు. వచ్చే నవంబర్ నెలలో మూడో వారంలో ఉత్తరప్రదేశ్లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు 12 మంది హీల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్య ప్రసాద్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బి సాయిబాబు పీఈటి ప్రభుదాసు విద్యార్థులు అభినందించారు.

## భార్యపై భర్త దాడి ఘటనలో దర్యాప్తు వేగవంతం. ఎస్సై ఎన్. చంటిబాబు.



ఆగిరిపల్లి అక్టోబర్ 25 ప్రభాత వార్త. మండల పరిధిలోని ఈదరలో రాజప్రోలు సుధారాణి గృహిణిపై ఆమె భర్త విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్ చంటిబాబు కేసు నమోదు చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ పని చేస్తుందని, విచక్షణ కోల్పోయి ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మహిళల దిశ యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో సమాచారం అందిస్తే తక్షణ రక్షణ కవచంగా పోలీస్ వ్యవస్థ నిలుచుంటుందని వివరించారు.

## చిన్న వెంకన్న ఆలయానికి చంద్రగ్రహణం ఎఫెక్ట్

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 1:00 నుండి శ్రీ స్వామివారి ఆలయం తాత్కాలికంగా మూసి వేయబడనని ఆలయ ఈవో వేంద్ర తినాధరావు ప్రకటనలో తెలిపారు. మరుసటి రోజు 29వ తేదీన యధావిధిగా ఉదయం 4గంటల ఆలయం తెరిచి సంప్రోక్షణ అనంతరం దర్శనమునకు అనుమతించబడుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. కావున భక్తులు గమనించగలరు.


## ద్వారకా శ్రీ కృష్ణుని అలంకరణలో చిన్న వెంకన్న

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ద్వారకా కృష్ణ అలంకారంలో చిన్న వెంకన్న బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకారం భక్తుజనులకు నేత్రపర్వం అయింది. శ్రీవారి ఆశ్వీజ బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు ఆలయ ముఖ మండపంలో శ్రీస్వామివారు ఈ విశేష అలంకరణలో భక్తులను కటాక్షించారు. ఈ క్రమంలో ద్వారకా కృష్ణునిగా ఉన్న చిన్న వెంకన్నను అధిక సంఖ్యలో భక్తులు దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## నిత్య అన్నదాని కి విరాళం







దక్షిణ రాజగోపురము

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్యన్నదానానికి భీమడోలు గ్రామానికి చెందిన వి ఎస్ మార్టు యజమాన్యం వారు రూ 1 లక్ష 11వేల 111 లు విరాళ చెక్కును ఆలయ ఆఫీస్ వద్ద సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ ఏఈఓ రాయపాటి లక్ష్మణస్వామి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# మద్దిలో కార్తీక మాస పనులు ప్రారంభం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దర్శనార్థం విజయవాడ కనకదుర్గమ్మ వారి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో అధిక సంఖ్యలో వచ్చి న భవానీలు, భక్తులు విచ్చేఇ స్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, వాహన పూజలు నిర్వహించారు. సుమారు రెండు వేల మంది భక్తులకు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. నవంబరు 14 నుంచి డిసెంబరు 12వ తేది వరకు కార్తీక మాసం సందర్భంగా పందిరి రాట పాతి ఏర్పాట్లను ప్రారంభించారు. భవానీలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# ప్రజలకు నీతివంతమైన పాలనందిస్తున్నాం

## రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం అక్టోబర్ 25 ప్రభాతవార్త :రాష్ట్రంలో ప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా రూ 19 లక్షల 40 వేల నిధులతో 18 వ వార్డులోని శ్రీ కామాక్షమ్మ వారి గుడి రోడ్డు శ్రీనివాస సెంటర్ నుండి మున్సిపల్ కాంప్లెక్స్ వరకు నూతనంగా నిర్మాణం చేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 21 వ వార్డులో రూ 21 లక్షల నిధులతో నిర్మించే కోస్టల్ బ్యాంకు నుండి గవర్నమెంట్ హాస్పిటల్ ఫుట్ బ్రిడ్జ్ వరకు సిసి డ్రైన్, ఆర్సీసీ కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం 20 లక్షల 50 వేల తో నూతనంగా నిర్మాణం చేసిన త్యాగరాజు భవనం సిసి రోడ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడంతో పాటుగా నాన్ డీబిటి కింద కూడా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మరో ప్రక్క అభివృద్ధి విషయంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రభుత్వ పాలన పారదర్శకంగా జరుగుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. గత నాలుగున్నర ఏళ్ళ కాలంలో భీమవరం పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వ నినాదమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, కోడే యుగంధర్ విజయలక్ష్మి, తోట భోగయ్య, ఏఎస్ రాజు, కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్ కుమార్, నందమూరి ఆంజనేయులు, పాలపర్తి జోనా, మానేపల్లి నాగన్న బాబు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, జంగం మాణిక్యాలరావు, గుంటి ప్రభు, గూడూరి రాధాకృష్ణ, మాదాసు రంగబాబు, కుప్పిలి వరం, షేక్ అన్సారీ, చెల్ల బోయిన సూర్య ప్రకాష్, ఎండి కరిముల్లా భాషా, కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, మున్సిపల్ డి ఈ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వనవులమ్మ, కనకదుర్గమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే చెరుకువాడ



పెనుమంట్ర, అక్టోబర్-25, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి శ్రీశ్రీశ్రీ వనవులమ్మ కనకదుర్గమ్మ అమ్మవారి ని మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులచే ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కర రెడ్డి, సత్య శ్రీ రామిరెడ్డి, విష్ణుకుమార్ రెడ్డి, బాలాజీ రెడ్డి, ఉప సర్పంచ్ అల్లం బాలసాయిరెడ్డి, పాల సత్తి రామిరెడ్డి, సత్తి విష్ణుకుమార్ రెడ్డి, వెలగల బాలాజీ రెడ్డి కీర్తి కనకయ్య కంబాల కుమార్, సత్తి పరమేశ్వర్ రెడ్డి, గుడి ఆసాదు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మాల ధారణ చేసిన స్వాములకు బిక్ష ప్రారంభం



కామవరపు కోట, అక్టోబర్ 25, ప్రభాతవార్త.: శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో కామవరపుకోట శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో స్వాముల భిక్షా కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వాములకు బిక్ష ఏర్పాటు చేయాలని తలంపుతో ప్రారంభించిన మా అన్నదాన కమిటీకి దాతలు గురుస్వాములు సహకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. ఏడవ సంవత్సరం ఈ భిక్షా కార్యక్రమాన్ని నేటి నుండి డిసెంబర్ 5వ తారీఖు వరకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం కామవరపుకోట పరిసర ప్రాంతాలలోని 300 మంది మాలాధారణ చేసిన స్వాములు బిక్షను స్వీకరించారు ఈ కార్యక్రమంలో కడిపి పాపారావు, బొల్లు సత్యనారాయణ, మారం రమేష్, వీరమల్ల మధు, కానూరు బద్రి, వాసు, కానూరు సతీష్, కొండూరు శ్రీధర్, కాకి చంటి, ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణీకులను దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మహిళా ప్రయాణీకులను దూషించి, దాడి చేసిన వ్యక్తిపై బుధవారం జంగారెడ్డిగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నర్సాపురం వెళ్ళడానికి తల్లీ, కుమార్తెలు ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఇదే క్రమంలో వారి వెనకాల ఉన్న వ్యక్తి మద్యం మత్తులో వారిని దూషించడం మొదలుపెట్టాడు. అడ్డు వచ్చిన కండక్టర్పై కూడా దాడి చేశాడని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బస్సును స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి, సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీమంత్రి పితాని



**పెనుమంట్ర, అక్టోబర్-25, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు నిరసిస్తూ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ 43వ రోజు ఆచంటలో జరిగిన నిరాహార దీక్షలో బుధవారం పాల్గొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో పితానితో పాటు టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు కడలి ఏడుకొండలు, పోలమూరు రాజేష్, గూదూరి మురళి, మజ్జి అచ్యుతరావు, దొంగ శ్రీనివాస్, కె బాలాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

## వై ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ గా కనకారావు





ప్రభాతవార్త నరసాపురం :స్థానిక వై ఎన్ కళాశాల కు నూతన ప్రిన్సిపాల్ గా డా.చింతపల్లి కనకారావు ను నియమిస్తూ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పా%శీ%డెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు ఉత్తర్వులు జారీ చేయగా, ఈ రోజు ఉదయం పదిగంటలకు పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ గానూ, స్టూడెంట్ కో ఆర్డినేటర్ గా, స్టూడెంట్ మేనేజర్ హాస్టల్ వార్డెన్ గా పదవులు చేసి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కనకరావు మాట్లాడుతూ, కళాశాలలో అందరి సహకారం నాకు అందివ్వాలని, విద్యార్థిని, విద్యార్థులను క్రమశిక్షణలో నిలిపి, చదువులందు ముందుండేలా, చదువు పూర్తయిన తరువాత వారికి హెచ్ ఆర్ డి కేంద్రం ద్వారా ఉద్యోగ అవకాశాలు కలిగేలా చర్యలు చేపడతానని అన్నారు. ఈయనను కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు, శ్రీ వై ఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కాలేజి సెక్రెటరీ డా. అందే రామ సతీష్, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణ మూర్తి, పి.జి డైరెక్టర్ డా. నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## వాలీబాల్ లో హీల్ కు బంగారు పతకం

ఆగిరిపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త.: జాతీయ వాలీబాల్ పోటీలలో సీబీస్ ఇ క్లస్టర్ సెవెన్ అండర్ 19 సంవత్సరాల విభాగంలో ఇటీవల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హైదరాబాదు నందు నిర్వహించబడిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో మండలంలోని హీల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం పొందారు. వచ్చే నవంబర్ నెలలో మూడో వారంలో ఉత్తరప్రదేశ్లో నిర్వహిం చే జాతీయస్థాయి పోటీలకు 12 మంది హీల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్య ప్రసాద్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బి సాయిబాబు పీఈటి ప్రభుదాసు విద్యార్థులు అభినందించారు.

# సృజనాత్మకంగా...



చిన్నారుల్లో బాల్యం నుంచి సృజనాత్మకత పెంచడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. ఇదే వారిని వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచుకునేలా చేస్తుందని చెబుతున్నారు.

పిల్లల గది గోడలకు అంతరిక్షం, రకరకాల జంతువుల బొమ్మల పోస్టర్లు వంటివి ఉండేలా ఏర్పాటు చేయాలి. ఇవి వారిలో అన్వేషణ తరహా ఆలోచన మొదలయ్యేలా చేస్తాయి. తెలియని విషయాలను తెలుసుకోవాలనే ఆత్రుత పెరుగుతుంది. కొత్త విషయాలపట్ల ఆసక్తిని పెరిగేలా చేస్తాయి. క్రమేపీ సృజనాత్మకంగా ఆలోచించడం మొదలు పెడతారు. పిల్లల సందేహాలను తీర్చడానికి పెద్దవాళ్లు కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలి. అప్పుడే చిన్నారుల మెదడుకు కావాల్సిన మేతను అందించగలుగుతారు.

**విశ్లేషణ....** హోంవర్క్ చేసే బల్లపై భూగోళం బొమ్మను అమర్చాలి. గది గోడకు అట్లాస్ ఉండాలి. దీంతో భౌగోళికపరంగా వారిలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వస్తుంది. మనం నివసించే భూమి గురించి అది తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరగడం వింతగా అనిపిస్తుంది. అట్లాస్‌లో ప్రపంచదేశాలు, ఆయా భాషలు, ప్రాంతాల విశేషాలు వంటివన్నీ రోజుకొకటి చెప్పాలి. అవన్నీ వారికి భూగోళం గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచుతాయి. ప్రతి చిన్న విషయంపై విశ్లేషణ ఇవ్వగలిగితే చాలు. వారి మెదడు చురుకుగా, సృజనాత్మకంగా మారుతుంది.

**కానుకలు...** ప్రత్యేక సందర్భాల్లో చిన్నారులకిచ్చే కానుకలు వారిని ఆలోచింపచేసేలా ఉండాలి. తోటిపిల్లలకు ఇచ్చే కానుకలను పిల్లలతోనే తయారు చేయించాలి. అలా వారి మెదడులో కొత్త డిజైన్ల ఆలోచనలొస్తాయి. దుకాణంలో కొన్న బొమ్మలకన్నా తమ చేత్తో తయారు చేసే వాటిపై పిల్లలకు ఎక్కువ ఆసక్తి పెరుగుతుంది. కాగితం అట్ట, క్లే వంటి వాటితో రకరకాల బొమ్మల ఆలోచనలు అందిస్తే చాలు. ఉత్సాహంగా నేర్చుకుంటారు. అలాగే క్విజ్ పూర్తి చేయడం నేర్పాలి చెస్, క్యారమ్స్ వంటివి వారి మెదడును మరింత చురుకుగా పని చేసేలా సృజనాత్మకతను పెంచుతాయి. ❑

# కెమెరాతో పల్లె నుంచి అంతర్జాతీయ స్థాయికి ..

**నటి అవ్వాలని కోరిక ! దానికోసం ప్రభుత్వోద్యోగాన్నీ కాదనుకుని ముంబయి రైలెక్కేసింది. అక్కడకు వెళ్లాక కానీ ఒక్క అవకాశం కోసం ఎన్ని పాట్లు పడాలో అర్థం కాలేదామెకు. కలలన్నీ కళ్లముందే కుప్పకూలి పోతోంటే.. భరించలేక తీవ్ర కంగుబాటుకు లోనైంది. అలాంటి రిమాదాస్.. ఆస్కార్ సహా అంతర్జాతీయ వేదికలెన్నింటిపైనో ఎలా మెరిసింది?**



ఆరేళ్ల వయసులో సరదాగా వేదికనెక్కింది రిమా. ఆమెతోపాటే నటనపై ప్రేమా పెరుగుతూ వచ్చింది. సోషియాలజీలో పిజి అయ్యాక ప్రభుత్వ సంస్థల్లో కొలువుకు ఎంపికైంది. కానీ ఆమె మనసు సినిమా లవైపే మళ్లింది. అసోంలోని చిన్న పల్లెటూరి అమ్మాయి. భవిష్యతును వెతుక్కుంటూ ముంబయి వెళతానంటే ఇంట్లో వాళ్లు భయపడ్డారు. ఆమేమో వినలేదు. స్కూలు కాలేజీల్లో సరదాగా నటించిన అనుభవమే! శిక్షణా తీసుకోలేదు. అయినా ఓ థియేటర్‌లో చేరి, కొన్ని నాటకాల్లోనూ నటించింది. ఎప్పుడో తప్ప రాని అవకాశాలు. ఇక తనను తాను నిరూపించుకునేదెలా? సినిమా అవకాశాలు పొందేదెలా? ఇలా ఆలోచిస్తున్న రిమాని ఒత్తిడి, కంగుబాటు కమ్మేశాయి. జీవితమే వ్యర్థమన్న ఆలోచనలొచ్చాయి. వాటి నుంచి బయటపడటానికి మళ్లీ సినిమాలపైనే ఆధారపడింది రిమా. ఈ సారి నటన కాదు. ఒక కథను ఎలా చెప్పొచ్చన్న ఆలోచన మెదిలింది. దానికి అక్షరరూపమిచ్చి చిన్న హ్యాండ్ కెమెరాతో 'పార్థా' తీసింది. బాగుందన్న ప్రశంసలొచ్చాయి. ఆ ప్రోత్సాహంతో ఫీచర్ ఫిల్మ్ 'అంతర్దృష్టి మ్యాన్ విత్ ద బైనాక్యులర్స్' తీసింది.



2013లో తన గ్రామంలోనే చిత్రించిన ఈ సినిమా ముంబయి సహా పలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమయింది. తన కజిన్ చిత్రించిన విలేజ్ రాక్‌స్టార్స్‌తో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలెన్నో అందుకుంది. అకాడమీ అవార్డులకు స్థానం సంపాదించిన తొలి భారతీయ చిత్రం కూడా, ఆస్కార్ నామినేషన్స్‌లోనూ స్థానం సంపాదించింది. తన బుల్‌బుల్ కెన్ సింగ్, ఫర్ ఈచ్ అదర్ వంటివి టొరంటో, ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమయ్యాయి. లాక్‌డౌన్‌లో మధ్యతరగతి కుటుంబ పరిస్థితులపై రిమా తీసిన 'తోరాస్ హజ్బెండ్ కూడా టొరంటో, బూసాన్ వంటి అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమైంది. తాజాగా ఇదే చిత్రానికి ఆసియా పసిఫిక్ స్క్రీన్ అవార్డుల్లో బెస్ట్ డైరెక్టర్ కేటగిరీలో ఎంపికైంది. చూస్తున్నంతసేపూ సినిమా అన్న సంగతే మర్చిపోతాం. ప్రకృతిలో మమేకమైపోతాం. జీవితాలను తొంగిచూసిన అనుభూతిని పొందుతాం' అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ వేదికపై రిమా అందుకున్న ప్రశంస ఇది. తన చిత్రాలకు కథ దగ్గర్నుంచి ఎడిటింగ్ వరకూ అన్నీ తనే చూసుకుంటుంది. ఎక్కడా నేర్చుకున్నదీ లేదు. తన గ్రామమే ప్రధాన లొకేషన్ తనకు తెలిసిన వారే నటులు. తోరాస్‌లో నటించిందీ తన అన్నావదినలే !శిక్షణ తీసుకోలేదు కనుకే కథను నాకు నచ్చిన కోణంలో చెప్పగలుగుతున్నా. బయటకు చెప్పలేని నా భావాలెన్నింటినో ఇక్కడ చూపిస్తా. అదే నన్ను ప్రత్యేకంగా నిలబెడుతోందనే రిమా 2018లో 50 మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ యంగ్ ఇండియన్స్ జాబితాలో స్థానాన్నీ సంపాదించింది.

# కళ్లకీ యోగా !

ఇప్పుడు ప్రతిదీ ఒక్క క్లిక్ దూరంలోనే. దీంతో బయటికి వెళ్లడం కంటే ఫోన్‌పై ఆధారపడేవాళ్ల ఎక్కువ మరి కళ్ల అలసి పోకుండా ఉంటాయా? ఫలిమే పొడిబారడం, నొప్పి , ఇతరత్రా సమస్యలు దీనికితోడు మనం ఆలస్యంగా పడుకొని నిద్రలేస్తుంటాం. ఇదీ కళ్లపై ప్రభావం చూపుతుంది. ఉపశమనం కలగాలంటే 'ఐ యోగా ' ప్రయత్నించమటున్నాడు నిపుణులు.



- రెండు అరచేతుల్నీ వేడెక్కే వరకూ రుద్ది మూసిన రెప్పల మీద ఉంచండి. రాత్రి నిద్రపోయే ముందు, ఉదయం లేచిన తర్వాత ఇలా మూడుసార్లు తప్పక చేయండి. కళ్లు అలసిపోయినా ఇలా చేయొచ్చు.
- ఎక్కువసేపు ఫోన్ చూసినా, కంప్యూటర్ మాద పనిచేసినా రెప్ప వాల్చడం మర్చిపోతుంటాం. ఫలితమే పొడిబారడం, నొప్పి వగైరా. అందుకే గుర్తొచ్చినప్పుడు కనురెప్పల్ని 10 నుంచి 15 సార్లు వెంటవెంటనేకొట్టండి కాస్త విరామం తీసుకొని మళ్లీ చేయండి. ఇలా నాలుగుసార్లు చేయాలి.
- కళ్లను సవ్య అపసవ్య దిశల్లో వీలైనన్నిసార్లు తిప్పాలి. కొద్దిసేపు విరామం తీసుకొని ఈసారి పైకి, కిందకి కొన్నిసార్లు చేయాలి. కాస్త విరామమిచ్చి మళ్లీ మదట్నుంచీ చేయాలి. ఇలా నాలుగు తడవలు చేయాలి.
- ఒక వేలిని కళ్లకు కొద్ది దూరంలో ఉంచి, కొద్దిసేపు దాన్నే ఊడండి. తర్వాత వేలిని కుడి, ఎడమ దిశల్లో తిప్పాలి. అప్పుడూ చూపు మాత్రం వేలిమీదే ఉండాలి. కొద్దిసేపు పక్కకు చూసి మళ్లీ కొనసాగించాలి. వీటిని రోజుకు రెండు సార్లు చేస్తే కళ్ల సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. ❑

# ఆరోగ్యానికి వాటర్ థెరపీ



అందం.. నిండైన ఆరోగ్యం మన సొంతంకావాలంటే పోషకాహారంతోపాటు రోజుకి ఆరేడుగ్లాసుల నీటిని తాగాలని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఆ నీటికి పలు రకాల పోషకాలను కలిపి తాగితే అందానికి సంబంధించి మరిన్ని ప్రయోజనాలు మన సొంతమవుతాయట

**జీలకర్ర..** ఆరు గ్లాసు నీటికి రెండు చెంచాల జీలకర్ర వేసి పదినిమిషాలు మరిగించి చల్లార్చి తాగితే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి, అధికబరువుకు దూరంగా ఉంచరుతుంది. చర్మాని ఆరోగ్యంగా మెరిసేలా మారుస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో కావాల్సిన ఐరన్‌ను అందిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను దూరం చేస్తుంది.

**పుదీనా...** లీటరు నీటిలో 15-20 పుదీనా ఆకులను వేసి రాత్రంతా నానినిచ్చి మరుసటి రోజు తాగితే చాలు ముఖంపై పిగ్మంటేషన్, నల్లని మచ్చలు కంటి చుట్టూ ఏర్పడే నల్లని వలయాలను దూరం చేస్తుంది. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధిక బరువు సమస్యను దరిచేరనివ్వదు. చర్మం పనొడారంకుండా పరిరక్షిస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. ఆందోళన, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచొచ్చు. జీర్ణశక్తిని పెంచుతుంది.

**అల్లం..** అయిదారు గ్లాసుల నీటిలో 10 గ్రాముల అల్లాన్ని మెత్తగా చేసి వేసి పావుగంట మరిగించి చల్లార్చి రోజంతా తాగాలి. దీనివల్ల జలుబు, దగ్గు, తలనొప్పి, నెలసరినొప్పి వంటివి దరిచేరవు. అధికబరువు సమస్యను రానివ్వదు. రక్తపోటును సమన్వయం చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా చూస్తుంది.

**తేనె....** గోరువెచ్చని గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆర్గానిక్ తేనె కలిపి తాగితే గొంతుకు సంబంధించిన అనారోగ్యాలు దరిచేరవు. పొత్తికడుపుతో కొవ్వును తగ్గిస్తుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనెలోని ఫ్రీరాడికల్స్ వృద్ధాప్యఛాయలను త్వరగా దరిచేరనివ్వవు.

**సొంపు..** రెండు చెంచాల సోంపును కప్పు వేడినీటిలో పది నిమిషాలు నాననిచ్చ చల్లార్చి తాగాలి. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం అందుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరిచి, రక్తాన్ని శుభ్రపరుస్తుంది. నేత్ర సమస్యలను దరిచేరనివ్వదు. ❑

# మోనోక్రోమ్ మేకప్..

వేడుకలొచ్చాయంటే హంగామా అంతా మనదే! మరి ప్రత్యేకంగా కనిపించాలనుకోవం సహజమే కదా. చాలామందికి కొట్టొచిన్నచనట్టుగా కనిపించే మేకప్ నచ్చదు. అలాంటి వాళ్ల కోసమే వచ్చిందీ మోనోక్రోమ్ మేకప్. తారలూ అనుసరిస్తున్న దీని గురించి మీరూ తెలుసుకోండి. .



సాధారణంగా దుస్తులు, మేకప్‌ఆధారంగా ఐ,లిప్ మేకప్ ఆధారపడి ఉంటుంది కదా! మోనోక్రోమ్ విధానంలో ముఖం, కళ్లు, పెదాలకు ఒకే రంగు ఉపయెగిస్తారు. ఒకరకంగా చేసినా సహజ లుక్ ఇవ్వడం దీని ప్రత్యేకత దీనిలోనూ రకాలున్నాయి.

**పింక్..** ఫౌండేషన్, కన్సీలర్ రాశాక లేత గులాబీ రంగు లిప్‌స్టిక్ వేసేయండి. బుగ్గలకు లేత గులాబీ బ్లష్ అద్ది, అదే రంగులో ఐ మేకప్‌నీ వేస్తే సరి. క్యూట్ లుక్ వచ్చేస్తుంది.

**న్యూడ్:** మేడుక, సీజన్‌లతో సంబంధం లేకుండా అన్ని సందర్భాలకూ, వేళలకీ సరిపోతుంది. ఏ దుస్తులకైనా నప్పుతాయి. బేసిక్ ఐషాడోకి బ్రౌన్ షిమ్మర్ కలపండి. దీన్ని కనురెప్పలపై అద్ది, ఐలైనర్, మస్కారా వేస్తే సరి. ముఖానికి క్రీమీ ఫౌండేషన్‌ను మాయిషశ్చరైజర్‌తో కలిపి రాయొచ్చు బిబి క్రీమ్ రాసినా సరిపోతుంది. న్యూడ్ కలర్ లిప్‌స్టిక్. దాన్నే బుగ్గలపై బ్లష్‌లా రాస్తే చాలు పూర్తవుతుంది.

**కోరల్...** కాస్త ప్రత్యేకంగా కనపించాలనుకున్నప్పుడు దీన్ని ఎంచుకోవచ్చు. ఫౌండేషన్, కన్సీలర్ రాశాక కోరల్ రంగు ఐషాడోని కళ్లకు రాయాలి. లేదనిపిస్తే ఆ రంగు బ్లష్‌నైనా పూయొచ్చు. పైన కాస్త లిప్‌గ్లాస్‌ను అద్దితే కళ్లకు ప్రత్యేక మెరుపు వస్తుంది. పెదాలకు నారింజ రంగు క్రీమీ మ్యాటే లిప్‌స్టిక్ రాస్తే లుక్ పూర్తయినట్లే. ❑

## చెలిచిట్కా



నేలపై కోడిగుడ్డు పడి పగిలిపోయిందా! వెంటనే అక్కడ గుప్పెడు ఉప్పు చల్లండి. ఐదునిమిషాలయ్యాక పొడి వస్త్రంతో తుడిచేయండి. నేల పరిశుభ్రంగా ఉంటుంది. దుర్వాసన సమస్యా ఉండదు.

# చీజ్ పరోటా



**కాలసినవి :** గోధుమపిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్ల పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# నాస్తికునికి వైద్యం ..



ఈ విషయాన్ని వింటే **మనకు** చాలా ఆశ్చర్యం కల్గుతుంది. ఆపదలో నున్న ఎవరినైనా ఆదుకోవటమే మానవత్వం కదా అలాంటిది మహర్షుల నుంచి వచ్చిన ఆయుర్వేదం నాస్తికులకు వైద్యం చేయరాదంటుందా? వారేమి మహర్షులబ్బా అని అంటాం. చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు వివరిస్తారు. ఇలా 'ఆయుర్వేదంలో ఒక మాటస్పష్టంగా ఉంది. అది నాస్తికునకు వైద్యం చేయవద్దనే ఘాటైన మాట వింటే ఇది చాలా క్రూరంగా అనిపిస్తుంది. దయ అణుమాత్రం వారిలో లేదా అని ప్రశ్నిస్తారు కానీ నిజమాలోచిస్తే ఇది దయతో కూడిన మాటయే. నాస్తికుడు రోగం వల్ల బాధపడుతున్నాడు. బాధ నుండి విముక్తికై ఆరాటపడుతున్నాడు. అసలు భగవంతుడనే వాడు ఉంటే, వేద శాస్త్రాలు నిజమైతే అతడు నన్ను రక్షించాలి. అపుడు శాస్త్ర ప్రకారం నడుస్తానని అనుకొంటాడు కదా. అట్టి వానికి వైద్యుడు మందీయకపోతే నాస్తికుడు భగవంతుని వైపు మళ్లుతాడు. విశ్వాసం బాగా కుదిరినప్పుడు అట్టి నాస్తికుణ్ణి భగవానుడే రక్షించవచ్చు. అప్పర్ వంటివారి జీవిత చరిత్ర చదివితే ఈ విషయం తెలుస్తుంది. వారు ముందు నాస్తికులుగా ఉండడం, ఈశ్వర సంకల్పానుగుణంగా వారికి రోగాలు రావడం, తర్వాత ఆస్తికులుగా మారడం, ఈశ్వర శక్తివల్ల రోగ విముక్తులు కావడం జరిగింది. ఇట్టివి పూర్వకాలంలోనేకాదు, ఈ నాటికి కొందరు నాస్తికులు వెంకటాచలపతినో, గురువయ్యూరప్పనో లేదా ఒక మహాత్ముని అనుగ్రహం వల్లనో బాధలనుండి విముకులై పరమ ఆస్తికులైన సంఘటనలెన్నో ఉన్నాయి. ఒక నాసికునికి వైద్యం చేయవద్దని ఆయుర్వేదం చెప్పింది వారి జీవితాన్ని పొడిగించిన కొద్దీ ఇంకా నాస్తిక భావాలను వ్యాప్తి చేస్తాడనేకదా. దీర్ఘ జీవనం వల్ల వాడికి లాభం లేదు. ఇతరులకూ లాభం లేదు.


- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# వజ్రాల నగలు.. జర భద్రం

**సాధారణంగా ఆభరణాలంటే ఎంతో మనసుపడి కొనుక్కుంటాం. మరి వజ్రాభరణాలైతే మరీ అపురూపం కదా! అందుకే వీటి పరిరక్షణ, శుభ్రతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.**

అతి ఘాటైన రసాయనాలతో చేసిన పరిమళద్రవ్యాలు, సన్‌స్క్రీన్ లోషన్, హెయిర్‌స్ప్రే వంటివి వినియోగించినప్పుడు వీటి ప్రభావం వజ్రాల నగలపై పడి అవి కాంతిని కోల్పోయే ప్రమాదం ఉంది. బయటికి వెళ్లేటప్పుడు డ్రెస్సింగ్, మేకప్, పెర్ఫ్యూమ్, హెయిర్‌స్ప్రే వంటివి పూర్తయిన తర్వాత మాత్రమే వజ్రాల నగలను ధరించాలి. దాంతో రసాయనాల ప్రభావం వీటిపై తక్కువగా ఉంటుంది. ఈ నగలను ధరించాలను కున్నప్పుడు గాఢత తక్కువగా ఉండే క్రీంలు, పరిమళద్రవ్యాలు వినియోగిస్తే మరీ మంచిది. నగల మెరుపు తగ్గదు. వజ్రాల నగలను వేసుకొనేటప్పుడు వేరే బంగారం, రాళ్లు పొదిగిన ఆభరణాలను కలపకుండా ఉండాలి. లేదంటే వాటి రాపిడి వజ్రాలపై పడుతుంది. వీలైనంతగా ఈ హారాన్ని సింగిల్‌గా ధరిస్తేనే ఆ వజ్రాల మెరుపు మరింత కాంతులీనుతుంది.



**శుభ్రం చేస్తే.....** వజ్రపుటుంగరాన్ని వేలి నుంచి మృదువుగా తీయాలి. అప్పుడే వజ్రం ఉన్న వైపు ఒత్తిడి తగ్గుతుంది. బయటకు వెళ్లి వచ్చిన వెంటనే హారాన్ని తీసి విడిగా ఓ పొడివస్త్రపై ఉంచి గాలికి అరనివ్వాలి. ఆ తర్వాతే భద్రపరచాలి. ఈ ఆభరణాలు కాంతికి తగ్గినట్లు అనిపించినప్పుడు గోరువెచ్చని సబ్బు నీటిలో ముంచిన టూత్‌బ్రష్‌తో మృదువుగా రుద్దాలి. ఆ తర్వాత సాధారణ నీటిలో ముంచి మృదువైన వస్త్రంతో ఒత్తితే చాలు. మురికి దూరమై మెరుపులీనుతాయి. అంతేకాదు. ఆరు నెలలకొకసారి నగను కొనుగోలు చేసిన దుకాణదారుడి వద్ద క్లీనింగ్‌కు ఇవ్వడం మంచిది. నగలో పొదిగిన వజ్రాలు బిగుతుగా ఉన్నాయా లేదా అన్నదీ పరిశీలించుకోవాలి.

**భద్రపరిచి....** వజ్రాల నగలను వేరే రాళ్లు పొదిగిన లేదా మెటల్‌తో తయారైన నగలతో కలిపి భద్రపరచకూడదు. ఎటువంటి నగలతోనూ కలపకుండా, ప్రత్యేక బాక్సులో ఉంచాలి. అలాగే మృదువైన వస్త్రంతో తయారుచేసిన పౌచ్‌లోనూ ఈ ఆభరణాలనుభద్రపరచొచ్చు. వీటిని ఉంచిన బాక్సు లేదా పౌచ్‌ను పొడిగా, చల్లగా ఉండే ప్రాంతంలో ఉంచడం మంచిది. ❑

# 90 పరుగులకే కుప్పకూలిన నెదర్లాండ్స్




## 309 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం

## ప్రపంచకప్ చరిత్రలో ఆసిస్ అతిపెద్ద విజయం నమోదు

**ఢిల్లీ:** ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా భారీ విజయం సాధించింది. నెదర్లాండ్స్‌ను కంగారూల జట్టు 309 పరుగుల తేడాతో ఓడించి ఘనవిజయం సొంతం చేసుకుంది. బుధవారం డిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ప్రపంచకప్ చరిత్రలో పరుగుల పరంగా అతిపెద్దవిజయం నమోదు చేసింది. అసీస్ నిర్దేశించిన 400 పరులు లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన డచ్ జట్టు..అసీస్ బౌలర్ల దాటికి 21ఓవర్లలో 90పరుగులకే కుప్పకూలి ఘోర ఓటమిని చవిచూసింది. ఓపెనర్ విక్రంజిత్ సింగ్ (25బంతుల్లో 25) టాప్ స్కోరర్ కాగా..మాక్స్ ఔడౌడ్ (6), అకెర్మాన (10), బాస్‌డీ లీడే (4), తేజ నిడమనూరు (14), వాన్‌బీక్ (0), వాన్‌డెర్ మెర్వే (0), అర్యన్ దత్ (1), వాన్ మీకెరెన్ (0) వరుసగా పెవిలియన్ క్యూ కట్టారు. వికెట్ కీపర్ ఎడ్వర్డ్ (12) నాటౌట్‌గా నిలిచాడు. అసీస్‌బౌలర్లలో అడమ్ జంపా 4, మిచెల్ మార్ష్ 2, స్టార్క్, హెజిల్‌వుడ్ ,కమిన్స్ ఒక్కో వికెట్ తీశారు.

లక్ష్య ఛేధనలో దిగిన నెదర్లాండ్స్ మొదట నాలుగు ఓవర్లలో నిలకడగానే ఆడింది. విక్రమ్‌జిత్ సింగ్ నిలకడగా బౌండరీలు బాదడంతో నాలుగు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ వేసిన ఐదో ఓవర్‌లో ఐదోబంతిని మాక్స్ ఔడౌడ్ వికెట్ల మీదికి ఆడుకున్నాడు. హేజిల్‌వుడ్ వేసిన తర్వాతి ఓవర్‌లో విక్రమ్‌జిత్ రనౌటయ్యాడు. కొద్దిసేపటికే వరుస ఓవర్లలో అకెర్మాన్, హేజిల్వుడ్, డీలీడేను కమిన్స్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపించాడు. సిబ్రాండ్, మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. డిప్ మిడ్‌వికెట్‌లో సిక్సర్ వెళ్లే బంతిని డేవిడ్ వార్నర్ గాల్లోకి ఎగిరి అద్భుతంగా ఒడిసిపట్టాడు. తేజ నిడమనూరు కూడా మార్ష్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. జంపా వేసిన 19వ ఓవర్లో వాన్‌బీక్, వాన్‌డెర్ మార్వె వరుస బంతుల్లో అవుటయ్యారు. వాన్‌బిక్ ఇంగ్లిస్‌కు చిక్కగా..మెర్వే వికెట్ల ముందు దొరికిపోయాడు. జంపా తన తర్వాత ఓవర్‌లో అర్యన్‌దత్‌ను ఎల్బీడబ్ల్యూలగా ,వాన్ మీకెరెన్‌ను స్టంపౌట్‌గా వెనక్కి పంపడంతో నెదర్లాండ్స్ కథ ముగిసింది.

**డేవిడ్ వార్నర్, మ్యాక్స్‌వెల్ సూపర్ ఇన్నింగ్..**

తొలుత టాస్‌గెలిచిన అసీస్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 300పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (104: 93బంతుల్లో 11ఫోర్లు, 3సిక్సులు )లతో వరుసగా రెండో సెంచరీ చేశాడు. స్టీవ్ స్మిత్ (71), మార్నస్ లబూషేన్ (62), ఆఫ్‌సెంచరీలతో అలరించారు. చివర్లో మ్యాక్స్‌వెల్ (106: 44బంతుల్లో 9ఫోర్లు, 8సిక్సులు )మైదానాన్ని హోరెత్తించాడు. 40బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడంటే అతడి విధ్వంసం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచకప్ చరిత్రలో ఇదే వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. నెదర్లాండ్ బౌలర్లలో వాన్‌బీక్ 4, బాస్‌ఢీలీడే 2, అర్యన్‌దత్ ఒక వికెట్ పడగొట్టారు.

# గోవాలో నేటి నుంచి జాతీయ క్రీడలు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**గోవా:** జాతీయ క్రీడల సంబరం నేటి నుంచి మొదలుకానుంది. గురువారం గోవా రాజధాని పనాజీలో క్రీడలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈజాతీయ క్రీడలు నవంబర్ 9న ముగియనున్నాయి. గోవాలోని మొత్తం 10ప్రాంతాల్లో జరుగుతున్న ఈపోటీల్లో 10వేలమంది క్రీడాకారులు వివిధ క్రీడావిభాగాల్లో పాల్గొననున్నారు. దీంతో గోవాలోని మపుసా, మార్గవ్, పంజిమ్, పోండా, వాస్కో నగరాలు ఈజాతీయ క్రీడల కోసం క్రీడా గ్రామాలుగా మారిపోయాయి. గోవా సిఎం ప్రమోద్ సావంత్ బుధవారం ఈక్రీడా గ్రామాల్లో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా గోవా రాష్ట్రం జాతీయ క్రీడలకు అతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి.

# డిజిటల్ చెల్లింపులపై ఇసి నజర్

## బ్యాంకుల నుండి రోజువారీ లావాదేవీల సేకరణ

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో డబ్బు పంపిణీకి బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అక్రమ డబ్బును కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని రకాల మార్గాలపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా బ్యాంకు డిజిటల్ పేమెంట్లపై దృష్టిసారించింది. నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమేంట్‌పై పక్కాగా నిఘా పెట్టింది. అలాగే వ్యక్తిగత ఖాతాలతో అన్ని రాజకీయ పార్టీల ఖాతాలపై నజర్ పెట్టింది. బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల సంఘం అనుమానిత ఖాతాలపై కన్నేసి పెట్టింది. అనుమానిత ఖాతాలతో పాటు, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌ను వాడుతూ డబ్బుల పంపిణీకి బ్రేక్ వేస్తోంది. ఒక వైపు రెగ్యులర్ చెకప్‌లతో వందల కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకుంటూనే మరో వైపు డిజిటల్ లావాదేవీలను మానిటరింగ్ చేస్తోంది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ సహకారాన్ని తీసుకుంటోంది. ఇదే సమయంలో ఆయా బ్యాంకులతో ఎన్నికల స:గం వరుస భేటీలు నిర్వహిస్తోంది. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల జాబితాను సేకరిస్తోంది. ఈ జాబితాలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారితో పాటు, ఎన్నికల సంఘానికి ఇప్పటికే బ్యాంకులను ఆదేశించింది. మరోపక్క ఒకే ఖాతా నుండి అత్యధిక లావాదేవీలపై ఎన్నికలక సంఘం ఓ కన్నేసి పెట్టింది. గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటితో ఓటర్లకు డబ్బులు పంపుతున్న విషయమై సీరియస్‌గా దృష్టి సారించింది. ఫోకస్ చేసిన ప్రతీ బ్యాంకులో రోజువారీ విత్ డ్రాల ద్వారా జరిగిన లవాదేవీలు, ఆన్‌లైన్ లావాదేవీలు, నెట్ బ్యాంకింగ్ లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ఒక వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా మెయిన్ బ్రాంచ్ నుండి బ్యాంకులకు రోజూ వెళుతున్న డబ్బు వివరాలను కూడా పర్యవేక్షిస్తోంది. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థల లావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం లాంటి డిజిటల్ చెల్లింపులపై నేషనల పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిఘా పెట్టింది.

# రిజిస్ట్రేషన్ల ద్వారా ఖజానాకు రూ.7,104 కోట్ల రాబడి

## ఆర్థిక శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల అమ్మకం ద్వారా ఇప్పటి వరకూ 7,103.80 కోట్ల రూపాయల మేర ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18,500 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఇందులో ఇంత వరకూ 10.66 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగి తద్వారా 38 % మేర 7,103.80 కోట్ల రూపాయలు సమకూరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. నెలల వారీగా చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెల ఏప్రిల్‌లో వ్యవసాయ రిజిస్ట్రేషన్ల ద్వారా 149 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 851 కోట్ల రూపాయలు, మేలో 160.44 కోట్ల రూపాయలు, 963.13 కోట్ల రూపాయలు, జూన్‌లో 162 కోట్ల రూపాయలు, 942.15 కోట్ల రూపాయలు, జూలైలో 145.13 కోట్ల రూపాయలు, 851.58 కోట్లరూపాయలు, అగస్టులో వ్యవసాయాతేర రిజిస్ట్రేషన్ల ద్వారా 966.07 కోట్ల రూపాయలు, సెప్టెంబరులో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా 158 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 958.31కోట్ల రూపాయలు రాబడి వచ్చింది. అలాగే ఈ నెలలో 20వరకూ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లపై 1,009.36 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేష్ల ద్వారా 6,123.73 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం లభించినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

# హెచ్‌సిఎ అంతా ఒకే కుటుంబం



బుధవారం హైదరాబాద్‌లో హెసిఎ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జగన్మోహన్‌రావు

## ఒక్కతాటిపై కలిసి పనిచేస్తాం

## కొత్త అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

## బాధ్యతలు స్వీకరించిన అపెక్స్ కౌన్సిల్ సభ్యులు


**హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో హోరాహోరిగా తలపడిన తాము ఇక నుంచి ఒకేకుటుంబంలా పనిచేస్తామని ఆసంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అన్నారు. బుధవారం అధ్యక్షుడితో సహా అపెక్స్ కౌన్సిల్ సభ్యులైన ఉపాధ్యక్షులు దల్జీత్ సింగ్, కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయకార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సురేస్ అగర్వాల్‌లు ఉప్పల్ స్టేడియంలోని వారి ఛాంబర్లలో పదవి బాధ్యతలు స్వీరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన శివలాల్, అర్షద్, జాన్ మనోజ్‌వంటి సీనియర్ల అభిప్రాయాలు తతీసుకుని, ప్రతి ఒక్కక్లబ్ సెక్రటరీ ఆలోచనలను తెలుసుకుని సమిష్టిగా క్రికెట్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. యువ క్రికెటర్ల అభ్యున్నతి కోసం 226మంది క్లబ్ సెక్రటరీలు, జిల్లా అనుబంధ సంఘాంతా కలిసి ఒకే కుటుంబంలా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హెచ్‌సిఏలో ఇకవర్గాలు పార్టీలు లేవని, అసోసియేషన్‌ను పూర్వవైభవం తీసుకురావాలనే ఏకైక ఎజెండాతో పనిచేయనున్నామని చెప్పారు. లీజు పద్దతిలో ఉన్న ఉప్పల్ స్టేడియంను హెచ్‌సిఏ సొంతం చేసుకునేందుకు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్నారు.

అనంతరం కార్యదర్శి దేవరాజ్ మాట్లాడుతూ తమ అధ్యక్షుడు చెప్పినట్లు అంతా ఒకేతాటిపై కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గెలిచిన సభ్యులందరికీ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వాహణలో విశేష అనుభవం ఉందని, కచ్చితంగా ఒక మార్పు తీసుకువస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు హెచ్‌సిఏ కన్లబ్ సెక్రటరీలు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే అమ్మకాల ఒత్తిడితో ఊగిసలాటలో చలించాయి. మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను చేరుకున్నాయి. అక్కడి నుంచి ఏమాత్రం తేరుకోలేకపోయాయి. ఇజ్రాయెల్-హామాస్ ఉద్రిక్తతల వల్ల పశ్చిమాసియాలో నెల కొన్న అనిశ్చితుల కారణంగానే సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 522.82 పాయింట్లు క్షీణించి 64,049.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 159.60 పాయింట్లు క్షీణించి 19,122.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18 వద్ద నిలిచింది. టాటా స్టీల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి, నెస్లే ఇండియా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఇటీవల వెలువడ్డ ఐటిసి లిమిటెడ్ త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశ పర్చాయి. దీంతో గత మూడు సెషన్లలో కంపెనీ షేరు ఐదు శాతానికిపైగా క్షీణించి యేడాది కనిష్టానికి చేరింది. బుధవారం కంపెనీ షేరు 0.83 శాతం నష్టపోయి రూ.432 వద్ద నిలిచింది. చెన్నై ప్రాజెక్ట్‌కు తమిళనాడు ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వండర్‌లా హాలిడేస్ షేరు విలువ 5.91 శాతం పెరిగి రూ.855 వద్ద నిలిచింది. వెల్‌స్పన్ ఇండియా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఆదాయ 18.71 శాతం పెరిగి రూ.2,509 కోట్లకు చేరింది. ఎబిటా 178.55 శాతం పెరిగి రూ.358 కోట్లుగా నమోదైంది. ఇంట్రాడేలో 6శాతం మేర నష్టపోయిన షేరు ఫలితాల ప్రకటన తర్వాత కొంత పుంజుకున్నాయి. చివరికి 9.82 శాతం పెరిగి 140.40 రూపాయల వద్ద నిలిచింది.



## మార్కెట్లోకి బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** రూ.840 కోట్ల సమీకరణ లక్ష్యంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. ఆసక్తిగల ఇన్వెస్టర్లు అక్టోబరు 27 వరకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఈ కంపెనీ ఔషధ తయారీ సంస్థలు ఉపయోగించే వివిధ రకాల పదార్థలను ఉత్పత్తి చేస్తుంటుంది. ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.329-346గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపిఒలో కంపెనీ ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.42 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. యాంకర్ ఇన్వెస్టర్లకు అక్టోబరు 23 నుంచే షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ప్రారంభమైంది. వారి నుంచి ఇప్పటికే రూ.252 కోట్లు సమీకరించింది. ఐపిఒ పూర్తిగా ఒఎఫ్‌ఎస్ అయిన నేపథ్యంలో వచ్చే నిధులు కంపెనీకి చెందబోవు. ఇన్వెస్టర్లు కనీసం 43 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద ఒక్కో ఇన్వెస్టర్ రూ.14,878 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ గత ఐదు దశాబ్దాల్ల 100కుపైగా ఉత్పత్తులను రూపొందించింది. వీటిలో 40 ఉత్పత్తులను కమర్షలైజ్ చేసింది. 2023 జూన్ 30 నాటికి మహారాష్ట్రలో కంపెనీకి మూడు తయారీ కేంద్రాలున్నాయి. మరో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ ఫెసిలిటీని లీజ్ కింద నడుపుతోంది. 2021-22లో కంపెనీ ఆదాయంలో 76 శాతం ఐరోపా నుంచి 17.14శాతం భారత్, 4.18 శాతం అమెరికా నుంచి వచ్చింది. కోటక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెపి మోర్గాన్ ఇండియా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేర్లు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ సూచీల్లో లిస్ట్ కానున్నాయి.




## చైనాకు ఎఐ చిప్‌లు ఇవ్వొద్దు: యుఎస్ ఆదేశం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** తమ ముందస్తు అనుమతి లేకుండా చైనాకు అడ్వాన్స్‌డ్ కృత్రిమ మేధ ఎలక్ట్రానిక్ చిప్‌లను సరఫరా చేయడం వెంటనే నిలిపివేయాలని ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియాను అమెరికా ప్రభుత్వం ఆదేశించింది. గతంలో దీనికి కొంత గడువు ఇచ్చినప్పటికీ, దాన్ని వెంటనే అమలు చేయాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. చైనాతో పాటు రష్యా, ఇరాన్ సహా మొత్తం 40 దేశాలకు ఎఐ చిప్‌లను ఎగుమతి చేయొద్దని అమెరికా అక్టోబరు 17న ఎన్విడియాను ఆదేశించింది. ఈ ప్రభుత్వం ఆంక్షల వల్ల తమ కంపెనీ ఆదాయంపై స్వల్పకాలంలో పెద్ద ప్రభావమేమీ ఉండబోదని ఎన్విడియా వెల్లడించింది. 2022 అక్టోబర్‌లోనే ఏఐ చిప్‌ల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో చైనాకు మాత్రమే ప్రత్యేకమైన ఏ800, హెచ్800ను తయారు చేసి విక్రయిస్తోంది. తాజాగా వీటిని కూడా ఎగుమతి చేయడం నిలిపివేయనుంది. వీటితో పాటు జనరేటివ్ ఎఐలో ఉపయోగించే ఎల్4ఓఎస్ సెమీకండక్టర్ల సరఫరాకు కూడా ఆపేయాల్సి ఉంటుంది. మరికొన్ని ప్రముఖ చిప్ తయారీ సంస్థలు ఎఎండి, ఇంటెల్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈకంపెనీలకు కూడా ప్రభుత్వం నుంచి ఆదేశాలుఅందాయా, లేదా అనేది ఇంకా తెలియరాలేదు.



## ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలకు జిఎస్‌టి నోటీసులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** పన్ను ఎగవేతలకు పాల్పడిన ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు జిఎస్‌టి అధికారులు రూ.లక్షకోట్ల విలువైన షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఓసీనియర్ అధికారిధ్రువీకరించారు. ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి చట్టం ప్రకారం, అక్టోబరు 1 నుంచి విదేశీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు భారతదేశంలో నమోదు చేసుకోవడం తప్పనిసరి. అయితే అప్పటి నుంచి ఎలాంటి సంస్థలు రిజిస్టర్ అవ్వలేదని సమాచారం. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా పెట్టే బెట్టింగ్‌ల పూర్తి విలువపై 28శాతం జిఎస్‌టి చెల్లించాలని ఆగస్టులోసవరించారు. కానీ ఇప్పటివరకు పన్ను చెల్లించని గేమింగ్ సంస్థలపై ప్రభుత్వంచర్యలు తీసుకుంటుంది. పన్ను చెల్లించని కంపెనీలపై ఇప్పటి వరకు సుమారు రూ.లక్ష కోట్ల విలువైన నోటీసులు పంపింది. ఆన్‌లైన్ గేమ్‌లు, గుర్రపు పందేలు, క్యాసినోలు ఆడేందుకు డిపాజిట్‌చేసిన మొత్తంనిధులపై 28శాతం జిఎస్‌టి విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి దేశంలోని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మొబైల్ ప్రీమియర్ లీగ్ వంటి కొన్ని సంస్థలు ఉద్యోగులను కూడా వదులుకోవడానికి దారితీసింది. జిఎస్‌టి స్లాబ్‌ను తగ్గించాలని, ఇది విదేశీఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని కోల్పోతుందని గేమింగ్‌సంస్థలు ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించడానికి ప్రభుత్వం అధిక పన్నులతో ముందుకు సాగుతోంది.

## ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్లకు అలర్ట్..

**ముంబై, అక్టోబరు 25:** దేశీయ ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ గత వారం తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ క్రమంలో ఈక్విటీ పెట్టుబడిదారులకు డివిడెండ్ గురించి ప్రకటన చేసింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న రెండవ అతిపెద్ద ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ ఒకే షేరుపై రూ.18 మధ్యంతర డివిడెండ్ ప్రకటించిన విషయం విదితమే. అయితే దీనిని పొందాలనుకునే వారు ముందుగా తెలుసుకోవాల్సింది ఎక్స్ డివిడెండ్ తేదీ గురించే. అక్టోబరు 25, 2023 ఇన్ఫోసిస్ షేర్లకు ఎక్స్ డివిడెండ్ తేదీగా కంపెనీ ప్రకటించింది. అంటే కంపెనీ బుక్ ప్రకారం బుధవారం షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులకు మాత్రమే డివిడెండ్ చెల్లించబడుతుందని గమనించాలి. అంటే కంపెనీ పుస్తకాల్లో బుధవారం షేర్లను కలిగి ఉంటేనే నవంబరు 11న కంపెనీ చెల్లించే డివిడెండ్ పొందడానికి అర్హత ఉంటుంది. దీనికి ముందు ఏప్రిల్ మాసంలో షేర్ హోల్డర్లకు కంపెనీ రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందించింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తంగా ఒక్కో షేరుపై రూ.34 డివిడెండ్ రూపంలో చెల్లించింది. దీని కోసం కంపెనీ రూ.6,844.20 కోట్లను చెల్లించింది. బుధవారం ఇన్ఫోసిస్ షేరు ఎన్‌ఎస్‌ఇలో 2.76 శాతం పడిపోయిన రూ.1,369.80 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఐటి పరిశ్రమ తమ వ్యాపారంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీంతో కంపెనీ ఈ నెల ప్రారంభంలో 2024 కోసం తన ఆదాయ మార్గదర్శకత్వాన్ని తగ్గించుకుంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అత్యధికంగా 7.7 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ ఆదాయాల మార్జిన్లు మెరుగుపడుతున్నట్లు కూడా ప్రకటించింది.


## భారత్‌లోకి 2వేల కిలోల బంగారం స్మగ్లింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించిన దాదాపు 2వేలకిలోల బంగారాన్ని పట్టుకున్నట్లు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి)' వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన ఇది 423 శాతం పెరిగినట్లు పేర్కొంది. క్రితం ఆర్థిక సంవత్సరం మొత్తంలో 3,800 కిలోల అక్రమ బంగారం పట్టుబడ్డట్లు సిబిఐసి ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. అత్యధికంగా మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి భారత్‌లోకి బంగారాన్ని దుండగులు స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. బంగారం స్మగ్లింగ్ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని సంజయ్ కుమార్ తెలిపారు. కేవలంకస్టమ్స్ సుంకం అధికంగా ఉండడం వల్లే కాదని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లోని ధరలను బట్టి కూడా స్మగ్లింగ్ పెరుగుతుంటుందని తెలిపారు. విమానయానం, సరిహద్దులు ఇలా ఏ మార్గం నుంచి అక్రమబంగారం వచ్చినా అడ్డు కునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 'డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్' 2021-22నివేదిక ప్రకారం భారత్‌లో భారీ గిరాకీతో పాటు అధిక దిగుమతి సుంకం బంగారం స్మగ్లింగ్‌కు దారి తీసింది. బంగారంపై 12.5శాతం కస్టమ్స్ డ్యూటీతో పాటు 2.5శాతం ఎఐడిసి, మూడు శాతం ఐజిఎస్‌టి వర్తిస్తోంది. మొత్తం 18.45 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. భారత్ బంగారం అవసరాల్లో అత్యధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూరుతోంది.



## అరవింద్ అండ్ కంపెనీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, అక్టోబరు 25:** ఈ వారం మార్కెట్లోకి వచ్చిన ఐపిఒ మార్కెట్లు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ఊహించని పనితీరుతో లాభాలను తెచ్చి పెట్టింది. మొదటి రోజే ఇన్వెస్టర్లను సంతోషంలో ముంచేసింది. అరవింద్ అండ్ కంపెనీ షిప్పింగ్ ఏజెన్సీస్ లిమిటెడ్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ షేర్లు స్టాక్ ఎక్ఛేంజీలో దాదాపు 78 శాతం ప్రీమియం రేటు అయిన రూ.80 వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ వాస్తవానికి ఐపిఒలో షేర్లను ఒక్కోటి రూ.45 రేటుకు విక్రయించింది. ఈ ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు తొలిరోజే షేరుకూ రూ.35 చొప్పున లాభాన్ని పొందారు. ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇ కేటగిరీలో స్టాక్ జాబితా చేయబడింది. ఈ ఐపిఒ మార్కెట్లో ప్రారంభమైనప్పటి నుంచి పెట్టుబడిదారుల నుంచి మంచిస్పందనను పొందింది. ఈ క్రమంలో ఐపిఒ 385సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ రిటైల్ కోటా 321.97 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఇతర కేటగిరీల్లో సబ్‌స్క్రిప్షన్ 436.05 రెట్లుగా నమోదైంది. ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73శాతానికి తగ్గింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.14.74 కోట్లను సమీకరించింది. దీని కోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఈ మొత్తాన్ని మూలధన వ్యయాల కోసం, కార్పొరేట్ ప్రయోజనాలను వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ఎస్‌ఎంఇ ఐపిఒలో పాల్గొనాలంటే రిటైల్ పెట్టుబడిదారులు ఒక్క లాట్‌లో 3వేల షేర్లను కొనేలా పరిమాణాన్ని కంపెనీ నిర్ణయించింది. అంటే దీని కోసం కనీసం 1,35,000 రూపాయలు పెట్టుబడి అవసరం అయ్యింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.